CHANDU RK NEWS

Yuvatharam Telugu Daily
RNI APTEL/2023/88231

# యువతరం

ఎడిటర్ : ఆర్. చంద్రశేఖర్ రావు
The Voice of youth
Postal Regd.No. KNL/3-77(D)/2025-2027
తెలుగు దినపత్రిక

విలేఖరులు కావలెను

రెండు తెలుగు రాష్ట్రాలలో
నూతనంగా ప్రారంభించిన
యువతరం తెలుగు దినపత్రిక లో
పనిచేయడానికి జిల్లా ప్రతినిధులు,
నియోజకవర్గ ప్రతినిధులు,
మండల స్థాయి విలేఖరులు కావలెను.
సంప్రదించవలసిన నెంబర్
9989924749
7013007309

సంపుటి : 02 సంచిక : 257 , పేజిలు : 08, వెల రూ. 4 రూ/ శుక్రవారం 04 - 04 - 2025

## తిరుమలలో తరచూ సంఘ వ్యతిరేక కార్యక్రమాలు



- తిరుమలలో తరచూ సంఘ వ్యతిరేక కార్యక్రమాలు జరుగుతూనే ఉన్నాయన్నారు వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి భూమన కరుణాకర రెడ్డి.
- తిరుమల కొండపై నాలుగు సార్లు ఎర్ర చందనం పట్టుకున్నారు.

తిరుపతి: తిరుమలలో తరచూ సంఘ వ్యతిరేక కార్యక్రమాలు జరుగుతూనే ఉన్నాయన్నారు వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి మిగతా 2లో

చంద్రబాబుతో సమావేశమైన టీటీడీ పెద్దలు బీఆర్ నాయుడు, శ్యామలరావు, వెంకన్న చౌదరి

టీటీడీకి పలు సూచనలు చేయనున్న చంద్రబాబు

వివిధ అంశాలను చంద్రబాబు దృష్టికి తీసుకెళతామన్న బీఆర్ నాయుడు

సమావేశానికి టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు,ఈఓ శ్యామలరావు, జేఈవో వెంకన్న చౌదరి తదితర అధికారులు హాజరయ్యారు.

వేసవి దృష్ట్యా తిరుమలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చంద్రబాబు పలు సూచనలు చేయనున్నారు.

తిరుమలలో పెండింగ్ అంశాలపై చర్చించనున్నారు.

రాష్ట్రంలో రోజురోజుకు పెరుగుతున్న ఎండ తీవ్రత కారణంగా తిరుమలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సీఎం చంద్రబాబు టీటీడీ అధికారులకు పలు సూచనలు చేశారు.

భక్తుల రద్దీ పెరుగుతున్న దృష్ట్యా భవిష్యత్‌లో చేపట్టాల్సిన చర్యలపై సీఎం దిశానిర్దేశం చేశారు.

## టీటీడీ పై సీఎం
# చంద్రబాబు సమీక్ష

**తిరుమలలో పెండింగ్ అంశాలపై చర్చలు జరిపారు.**



సచివాలయంలో సీఎం చంద్రబాబు గారి అధ్యక్షతన టీటీడీ సమావేశం ప్రారంభమైంది. ఈ సమావేశానికి టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు,ఈఓ శ్యామలరావు, జేఈవో వెంకన్న చౌదరి మిగతా 2లో

## ఆంధ్రకు జగన్ ఒక పర్యాటక అతిథి



- 'ఎన్డీఏ కూటమి ప్రభుత్వం 10 నెలల పాలనలో అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెడుతోంది.
- అలాంటి ఆంధ్రప్రదేశ్‌కు మాజీ ముఖ్యమంత్రి జగన్ ఒక పర్యాటక అతిథిలా వచ్చి వెళుతున్నారు' అని మంత్రి సవిత అన్నారు. మిగతా 2లో

## ఏనుగు-డ్రాగన్ 'ట్యాంగో' చేయాలి

భారత్-చైనా కలిసికట్టుగా పనిచేయాలి

చైనా అధినేత జిన్‌పింగ్ పిలుపు

భారత్-చైనా ద్వైపాక్షిక సంబంధాలకు 75 ఏళ్లు



బీజింగ్: భారత్, చైనా దేశాలు కలిసికట్టుగా పని చేయాలని చైనా అధినేత జిన్‌పింగ్ పిలుపునిచ్చారు. ఉమ్మడి లక్ష్యాల సాధనకు మనమంతా మిగతా 2లో


## ఐస్‌లాండ్‌లో మళ్లీ బద్దలైన అగ్ని పర్వతం

అట్లాంటిక్ సముద్ర ద్వీప దేశం ఐస్‌లాండ్‌లో మరోసారి అగ్ని పర్వతం బద్దలైంది.



లండన్: అట్లాంటిక్ సముద్ర ద్వీప దేశం ఐస్‌లాండ్‌లో మరోసారి అగ్ని పర్వతం బద్దలైంది. రెక్జానెక్ ద్వీపకల్పంలోని గ్రిండావిక్ పట్టణ సమీపంలోని మిగతా 2లో

## రామ భక్తులను ఏ శక్తి ఆపలేదు



- ఈ నెల 6న నిర్వహించే శ్రీరామ నవమి శోభ యాత్ర ను అడ్డంకులు లేకుండా నిర్వహించాలని కోరుతూ తెలంగాణ బీజేపీ ఎమ్మెల్యే టి రాజా సింగ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి లేఖ రాశారు.
- తన లేఖలో రాజా సింగ్ ఇలా రాసుకొచ్చారు.
- "శ్రీరామ నవమి శోభాయాత్ర 2025 ఏప్రిల్ 6న నా గోషామహల్ నియోజకవర్గంలోని ధూల్‌పేట్‌లోని ఆకాశపురి హనుమాన్ మందిర్ నుండి ప్రారంభమై సుల్తాన్ బజార్‌లోని పబ్లిక్ స్కూల్‌లో ముగుస్తుంది

ఈ నెల 6న నిర్వహించే శ్రీరామ నవమి శోభ యాత్ర ను అడ్డంకులు లేకుండా నిర్వహించాలని కోరుతూ మిగతా 2లో

## కాంగ్రెస్ ఉంటే పార్లమెంట్‌ని కూడా
# "వక్ఫ్" స్వాధీనం చేసుకునేది

**ఈ బిల్లు లేకపోతే.. పార్లమెంట్ భూమినీ వక్ఫ్ ఆస్తి అంటారు**

చారిత్రాత్మక వక్ఫ్ బిల్లును కేంద్రం లోక్‌సభలో ప్రవేశపెట్టింది.

పార్లమెంటరీ, మైనారిటీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు బిల్లును సభ ముందుంచారు.



చారిత్రాత్మక వక్ఫ్ బిల్లును కేంద్రం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. పార్లమెంటరీ, మైనారిటీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు బిల్లును సభ ముందుంచారు. రిజిజు ప్రసంగం ప్రారంభించిన వెంటనే మిగతా 2లో

## నేను ఏది నమ్ముతానో
# అదే పాటిస్తాను

**తాడేపల్లిలో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో జగన్ సమావేశం**

విలువలు, విశ్వసనీయతను నమ్మే వ్యక్తిని నేను అంటూ జగన్ ప్రసంగం

పార్టీ కూడా అలాగే ఉండాలని ప్రతిక్షణం ఆశిస్తున్నానని వెల్లడి



వైసీపీ అధినేత జగన్ ఇవాళ తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో స్థానిక సంస్థల మిగతా 2లో

## బీఆర్ఎస్ సర్కారు ఉన్నా.. ఆ భూమిని స్వాధీనం చేసుకునేది



- అప్పటి నుంచి ఇప్పటికీ అది ప్రభుత్వ భూమే:మహేశ్‌గౌడ్
- అంగుళం భూమిని కూడా సర్కారు తీసుకోలేదు
- హెచ్‌సీయూ భూములపై రాజకీయ కుట్ర

హైదరాబాద్ : కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమి ఆనాటి నుంచీ ప్రభుత్వానిదేనని, ఇప్పుడు బీఆర్ఎస్ సర్కారులో ఉన్నా.. ఆ భూమిని స్వాధీనం మిగతా 2లో

బీజేపీ ఆలోచనా విధానం.. బీసీలకు వ్యతిరేకమన్న ఆయన.. ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే బీసీ రిజర్వేషన్ల బిల్లు ఆమోదించాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు.

బుధవారం జంతర్ మంతర్‌లో జరిగిన బీసీ సంఘాల పోరు గర్జనలో పాల్గొని ఆయన ప్రసంగించారు.

బీసీల లెక్క తేలకుండా రిజర్వేషన్లు ఇవ్వలేమని కోర్టులు చెబుతున్నాయి.

జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వాలన్నది కాంగ్రెస్ పార్టీ విధానం.

బీసీల రిజర్వేషన్లు పెంచాలనే కోరిక అసంబద్ధమైంది కాదు.

అందుకు పలు పార్టీలు కూడా మద్దతు ఈ వేదికపై ప్రకటించాయి.

మాకు అనుమతి ఇవ్వకపోతే దేశమంతా కార్చిలా ఉద్యమిస్తాం.

రాష్ట్రంలో కులగణన చేపట్టొద్దంటూ తనపై తీవ్ర స్థాయిలో ఒత్తిడి ఉన్నా.. ఆ పని చేశామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

మేం సయోధ్యకు వచ్చాం. గల్లీలో వినిపించుకోవడం లేదని.. ఢిల్లీలో గళం వినిపించేందుకు వచ్చాం.

యుద్ధభేరి మోగించే ముందు

ఫిబ్రవరి 4వ తేదీన సోషల్ జస్టిస్ డే జరుపుకుంటున్నాం.

ఢిల్లీకి రావాలని వచ్చాం.

న్యూఢిల్లీ : తెలంగాణలో బీసీ రిజర్వేషన్లు ఆమోదిస్తే.. గుజరాత్‌కు వచ్చిన నష్టమేంటని

## బీసీ రిజర్వేషన్లపై
# కేంద్రం దిగిరావాలి

**ఇక మేం ఢిల్లీకి రాబోం.. మోదీనే మా గల్లీకి రావాలె**

**లెక్కలు పక్కగా తీస్తేనే బడుగులకు న్యాయం జరుగుతుంది.**

**ఫిబ్రవరి 4వ తేదీన సోషల్ జస్టిస్ డే జరుపుకుంటున్నాం.**



ప్రధాని మోదీని తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. మిగతా 2లో

బీసీల రిజర్వేషన్లు పెంచాలనే కోరిక అసంబద్ధమైంది కాదు. అందుకు పలు పార్టీలు కూడా మద్దతు ఈ వేదికపై ప్రకటించాయి. ఎవరేం అనుకున్నా బీసీలకు మేం అడగా నిలబడతాం. మా రాష్ట్రంలో మేం పెంచుకుంటే.. మీకేంటి నష్టం. మేమంతా మద్దతు ఇస్తున్నా మీకు వచ్చిన నష్టమేంటి?. మీ కుర్చీ.. ఎర్రకోటపై జెండా ఎగరేస్తాం అని మేం అనడం లేదు. మాకు మీ ప్రాణాలొద్దు.. 42 శాతం రిజర్వేషన్లు కావాలి.

## రేవంత్.. మై హోమ్ విహంగ
# కూల్చే దమ్ముందా?

అదే జరిగితే అక్కడికి రేవంత్ బుల్డోజర్లను పంపించాలి..'

మై హోమ్ విహంగ' భూములపై కవిత సంచలన వ్యాఖ్యలు

రేవంత్ రెడ్డి ఏమీ పట్టనట్టు వ్యవహరిస్తుండటం దేనికి సంకేతం?: కవిత

మహిళలపై నేరాలు, దాడులు ఆందోళన కలిగిస్తున్నాయన్న కవిత

రేవంత్ పాలనలో మహిళలకు రక్షణ లేదని విమర్శ

కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్ర వీడాలన్న కవిత



హైదరాబాద్: హెచ్‌సీయూ భూముల వివాదంపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ హయాంలో 'మై హోమ్ విహంగ' నిర్మాణానికి భూములు కేటాయించారనడంలో వాస్తవం లేదన్నారు. మిగతా 2లో

యువతరం The Voice of youth

శుక్రవారం 04-04-2025

# ఏనుగు-డ్రాగన్ 'ట్యాంగో' చేయాలి

చేతులు కలపాలని సూచించారు. ప్రాథమిక ప్రయోజనాల పరిరక్షణ కోసం ఏనుగు%-%డ్రాగన్ కలిసి 'ట్యాంగో'డ్యాన్స్ చేయాలని ఆకాంక్షించారు. భారత్-చైనా మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మొదలై 75 ఏళ్లవుతున్న సందర్భంగా భారత్‌కు ఆయన మంగళవారం శుభాకాంక్షలు తెలియజేశారు. రెండు దేశాల నడుమ ద్వైపాక్షిక భాగస్వామ్యం మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఉందని ఉద్ఘాటించారు.భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు జిన్‌పింగ్ ఒక సందేశం పంపించారు. భారత్, చైనాలు ప్రాచీన నాగరికతలు కలిగిన దేశాలని గుర్తుచేశారు. ప్రపంచంలో అభివృద్ధి చెందుతున్న అతిపెద్ద దేశాలుగా, గ్లోబల్ సౌత్‌లో ముఖ్యమైన సభ్యదేశాలుగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఆధునీకరణ ప్రయత్నాల్లో ఇరుదేశాలూ ఇప్పుడు కీలకమైన దశలో ఉన్నాయని తెలిపారు. ఈ మేరకు జిన్‌పింగ్ 'ఎక్స్'లో పోస్టుచేశారు. వ్యూహాత్మక పరస్పర విశ్వాసాన్ని మరింత పెంపొందించుకోవడానికి, భారత్%-%చైనా సరిహద్దుల్లో శాంతిని నెలకొల్పడానికి భారత్‌లో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు.కీలక రంగాల్లో పరస్పర సహకారం మరింత వృద్ధి చెందాల్సిన అవసరం ఉందన్నారు. జిన్‌పింగ్ సందేశంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రతిస్పందించారు. స్థిరమైన సేన్హ సంబంధాలు, ద్వైపాక్షిక భాగస్వామ్యం మన రెండు దేశాలతోపాటు మొత్తం ప్రపంచానికి మేలు చేస్తాయని వివరించారు. భారత్%-%చైనా సంబంధాలను మరింత ఉన్నత స్థానానికి చేర్చడానికి ఈ సందర్భాన్ని ఒక అవకాశంగా ఉపయోగించాలని పేర్కొన్నారు. మరోవైపు చైనా ప్రధాని లీ ఖెకియాంగ్, భారత ప్రధాని నరేంద్ర మోదీ సైత పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

# ఐస్‌లాండ్‌లో మళ్లీ బద్దలైన అగ్ని పర్వతం

అగ్ని పర్వతం నుంచి భారీగా లావా, పొగలు చిమ్ముతుండటంతో అధికారులు అక్కడున్న 40 నివాసాలను ఖాళీ చేయించారు. ఐస్‌లాండ్‌లో అతిపెద్ద పర్యాటక ఆకర్షణగా ఉన్న బ్లూ లగూన్ జియోథర్మల్ స్పాను మూసివేశారు. దాదాపు 800 ఏళ్ల పాటు నిద్రాణంగా ఉన్న ఈ అగ్నిపర్వతం నుంచి ఒక్కసారిగా లావా పెల్లుబకడంతో గతేడాదే ఇక్కడున్న వారందరినీ వేరే చోటుకు తరలించారు. ఉదయం 6.30 గంటలకు లావా ప్రవాహం మొదలై గ్రిండావిక్‌కు ఉత్తరంగా ఏర్పాటు చేసిన రక్షణ బారియర్‌ను దాటుకుని 500 మీటర్ల పొడవున ప్రవహిస్తోందని వాతావరణ విభాగం తెలిపింది. ఉత్తర అట్లాంటిక్‌లోని అగ్ని పర్వతాలకు కేంద్రమైన ప్రాంతంలో ఐస్‌లాండ్ ఉంది. 2010లో ఇక్కడి అగ్ని పర్వతం విస్ఫోటంతో భారీగా వాతావరణంలోకి వెదజల్లిన బూడిద మేఘాలు కొన్ని నెలలపాటు అట్లాంటిక్ మీదుగా విమాన ప్రయాణాలకు అంతరాయం కలిగించాయి

# రామ భక్తులను ఏ శక్తి ఆపలేదు

తెలంగాణ బీజేపీ ఎమ్మెల్యే టి రాజా సింగ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి లేఖ రాశారు.తన లేఖలో రాజా సింగ్ ఇలా రాసుకొచ్చారు. "శ్రీరామ నవమి శోభాయాత్ర 2025 ఏప్రిల్ 6న నా గోషామహల్ నియోజకవర్గంలోని ధూల్‌పేట్‌లోని ఆకాశపురి హనుమాన్ మందిర్ నుండి ప్రారంభమై సుల్తాన్ బజార్‌లోని పబ్లిక్ స్కూల్‌లో ముగుస్తుంది. నేను 2010 నుండి ఈ శోభ యాత్రకు నాయకత్వం వహిస్తున్నాను. ఈ 15 సంవత్సరాలలో, ఒక్క సంఘటన కూడా హైదరాబాద్ శాంతికి భంగం కలిగించలేదు. ప్రతి సంవత్సరం, లక్షలాది మంది రామ భక్తులు భక్తి, క్రమశిక్షణతో యాత్రలో పాల్గొంటారు. అయితే ఈ సంవత్సరం హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సి.వి. ఆనంద్ , ద్వారా నాపై ఒత్తిడి తెస్తున్నారు. యాత్ర సమయంలో సౌండ్ సిస్టమ్‌ల వాడకాన్ని పరిమితం చేయడానికి సౌండ్ కాలుష్యంపై సుప్రీం కోర్టు తీర్పులను ఉదహరించారు.ఈ నియమాలు ఏకరీతిలో అమలు చేయబడుతున్నాయా అని నేను ప్రశ్నించాలనుకుంటున్నాను. అలా అయితే.. నగరంలో శబ్ద కాలుష్యం రోజుకు ఐదుసార్లు, సంవత్సరంలో 12 నెలలు ఎటువంటి పరిమితులు లేకుండా ఎందుకు వినిపిస్తుంది? ఇటీవల సమావేశం లౌడ్ సౌండ్ సిస్టమ్‌లు, మ్యూజిక్‌తో నిర్వహించబడింది. అయినప్పటికీ అధికారులు ఎటువంటి అభ్యంతరాలు వ్యక్తం చేయలేదు. ప్రతి సంవత్సరం.. ఈ శోభా యాత్రను నిర్వహించినందుకు పోలీసులు నాపై కేసులు నమోదు చేస్తారు. కానీ అది నన్ను దానిని చేపట్టకుండా ఎప్పుడూ ఆపలేదు. ఈసారి కూడా.. యాత్ర గతంలో కంటే గొప్పగా ఉంటుంది. లక్షలాది మంది రామ భక్తుల భక్తిని ఏ శక్తి ఆపలేదు. అనవసరమైన అడ్డంకులు సృష్టించడం ఆపమని, యాత్ర ఎప్పటిలాగే కొనసాగడానికి అనుమతించమని హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌కు సూచించాలని నేను మిమ్మల్ని కోరుతున్నాను. ఈ సంవత్సరం శ్రీరామ నవమి శోభా యాత్రలో పాల్గొనమని, ప్రజల అచంచలమైన భక్తిని చూడమని కూడా నేను మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాను అని సీఎం రేవంత్ రెడ్డి కి రాజా సింగ్ ఆహ్వానం పలికారు.

## బీఆర్ఎస్ సర్కారు ఉన్నా..ఆ భూమిని స్వాధీనం చేసుకునేది

చేసుకునేదని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. ఆ భూమి హెచ్‌సీయూది కాదని ఆయన స్పష్టం చేశారు. ఆ భూమికి ప్రత్యామ్నాయంగా గతంలోనే హెచ్‌సీయూకి 397 ఎకరాలను అప్పటి ప్రభుత్వం ఇచ్చినట్లు చెప్పారు. మంగళవారం ఆయన గాంధీభవన్‌లో విలేకరులతో మాట్లాడారు. పదేళ్లుగా కొనసాగిన బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల దోస్తీ.. హెచ్‌సీయూ భూముల విషయంలో మరోమారు బయటపడిందన్నారు. విద్యార్థులకు కూడా ఆ 400 ఎకరాలు ప్రభుత్వ భూమి అని తెలుసునని, అయితే.. వారిని రెచ్చగొట్టి రాజకీయంగా లబ్ధి పొందేందుకు కేటీఆర్ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. "ఈ భూమి ఉన్న సర్వే నంబర్ 25లోనే కేటీఆర్ ఓ 50 ఎకరాల భూపంచాయితీని సెటిల్ చేశారు. ఆయన బినామీ అయిన మైహోం రామేశ్వర్‌రావుకు ఆ భూమిని బదిలీ చేయించారు. మైహోం సంస్థ అక్కడ విహంగ పేరుతో బహుళ అంతస్తుల భవనాలను నిర్మించింది.

## తిరుమలలో తరచూ సంఘ వ్యతిరేక కార్యక్రమాలు

భూమన కరుణాకర రెడ్డి. తిరుమల కొండపై నాలుగు సార్లు ఎర్ర చందనం పట్టుకున్నారు. తిరుమలలో మద్యం, గంజాయి విచ్చలవిడిగా దొరికాయి. మంత్రి నారా లోకేష్ పీఏ పది నుంచి 12 లెటర్లు పంపిస్తున్నారు అంటే అసలేం జరుగుతోంది?. వైకుంఠ ఏకాదశి తొక్కిసలాట ఘటన చోటు చేసుకుంది అని చెప్పుకొచ్చారు.తాజాగా వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి భూమన కరుణాకర రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. మంత్రి లోకేష్ పీఏ సాంబశివరావు తిరుమల దర్శనాల సిఫార్సు లేఖలతో దందా చేస్తున్నారు. గతంలో నాలుగు వేల లోపు వీఐపీ దర్శనాలు చేయిస్తే నేడు కూటమి ప్రభుత్వ పాలనలో దాదాపు ఎనిమిది వేలకు పైగా వీఐపీ దర్శనాలు చేయిస్తున్నారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలు జరుగుతున్నాయి. ముఖ్యమంత్రిగా చంద్రబాబు హిందూ వ్యతిరేకంగా లడ్డుపై వాఖ్యలు చేశారు. ఇదేనా ప్రక్షాళన అంటే.. చంద్రబాబు?. ఎలాంటి ప్రక్షాళన ఇప్పటి వరకు చేశారు చెప్పండి చంద్రబాబుఅటవీ శాఖ పరిధిలో పాపవినాశనం చుట్టూ చట్ట వ్యతిరేక కార్యక్రమాలు జరుగుతున్నాయి. దీనిపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎందుకు మాట్లాడరు?. టీటీడీ అధికారిగా కాకుండా అడిషనల్ ఈవో వెంకయ్య చౌదరి మీ అనుంగు శిష్యుడిగా వ్యవహరిస్తున్నారు. తిరుమలలో వైఎస్సార్‌సీపీ సానుభూతిపరులపై కక్ష్య సాధింపు చర్యలకు దిగుతున్నారు. వైకుంఠ ఏకాదశి తొక్కిసలాట ఘటన చోటు చేసుకుంది మీ పాలనలోనే. కూటమి పాలన పాపాన్నిపెంచడానికే ఇవన్నీ జరుగుతున్నాయి అని మీరు గుర్తించండి.

# ఆంధ్రకు జగన్ ఒక పర్యాటక అతిథి

పెనుకొండ : 'ఎన్డీఏ కూటమి ప్రభుత్వం 10 నెలల పాలనలో అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెడుతోంది. అలాంటి ఆంధ్రప్రదేశ్‌కు మాజీ ముఖ్యమంత్రి జగన్ ఒక పర్యాటక అతిథిలా వచ్చి వెళుతున్నారు' అని మంత్రి సవిత అన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండలో మంగళవారం ఆమె ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడారు. 'కూటమి ప్రభుత్వం కక్ష సాధింపులకు పాల్పడదు. ఐదేళ్ల వైసీపీ పాలనలో తప్పు చేసిన వారికి భయం పట్టుకుంది. ఆ భయంతో కొందరు బాత్‌రూంలలో జారి పడుతున్నారు. మరికొందరు ఆస్పత్రులకు, ముంబయికి పారిపోతున్నారు. అవినీతికి పాల్పడినవారి విషయంలో చట్టం తన పని తాను చేసుకుపోతుంది. అవినీతికి పాల్పడినవారు ఎక్కడున్నా బయటకు తీస్తాం. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని వైసీపీ మాజీ మంత్రుల అవినీతి చిట్టా బయటకు వస్తుంది. దోచుకున్న సొమ్మును రికవరీ చేసి, ప్రజలకు అంకితం చేస్తాం. జగన్ పార్టీ పని అయిపోయింది. కాంగ్రెస్ పిలుస్తుందా..! లేక మనమే జంప్ అవుదామా? అని జగన్ ఆలోచిస్తున్నారు' అని మంత్రి సవిత విమర్శించారు.

# నేను ఏది నమ్ముతానో అదే పాటిస్తాను

ప్రజాప్రతినిధులతో సమావేశమయ్యారు. కూటమి ప్రభుత్వ ఆగడాలను ధైర్యంగా ఎదుర్కొన్నారంటూ వారిని ఆయన అభినందించారు. "మిమ్మల్ని చూస్తుంటే చాలా గర్వంగా ఉంది. రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయత ఉండాలని నమ్మే వ్యక్తిని. నేను అలాగే ఉంటాను, పార్టీకూడా అలాగే ఉండాలని ప్రతిక్షణం ఆశిస్తున్నాను. నేను ఏది నమ్ముతానో అదే పాటిస్తాను" అని స్పష్టం చేశారు. "ఉప ఎన్నికల్లో మీరు చూపిన తెగువకు, ధైర్యానికి హాట్సాఫ్. మొత్తం 50 చోట్ల ఎన్నికలు జరిగితే, 39 స్థానాలు వైఎస్సార్‌సీపీ గెలిచింది. కార్యకర్తలు తెగింపు చూపారు. తెలుగుదేశం పార్టీకి ఈ స్థానాల్లో ఎక్కడా గెలిచే నంబర్లు లేవు. వారికి సంఖ్యా బలం లేనే లేదు. కానీ... భయాందోళనల మధ్య ఈ ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించాలనుకుంది. పోలీసులతో భయపెట్టి, బెదిరించారు. ఇన్ని సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్నానని చెప్పుకుంటున్న చంద్రబాబుకి బుద్ధిలేదు. వాస్తవంగా ఈ ఎన్నికలను టీడీపీ వదిలేయాలి. కానీ అధికార అహంకారంతో ఈ ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని చూశారు. నిజంగా ఇది ధర్మమేనా? న్యాయమేనా?" అని ప్రశ్నించారు.తిరుపతి మున్సిపల్ ఉప ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని, విశాఖపట్నంలో అవిశ్వాస తీర్మానం ద్వారా అక్రమాలకు పాల్పడుతున్నారని జగన్ ఆరోపించారు. రామగిరిలో 10కి తొమ్మిది ఎంపీటీసీ స్థానాలు వైసీపీ గెలుచుకున్నా ఎన్నికలు జరగకుండా అడ్డుకుంటున్నారని, పోలీసులే ఎంపీటీసీలను కిడ్నాప్ చేస్తున్నారని ఆయన అన్నారు. బీసీ నాయకుడు లింగమయ్యను చంపేశారని ఆరోపించారు. ప్రతి నియోజకవర్గంలో చంద్రబాబు ఇలాంటి దారుణాలకు పాల్పడుతున్నారని జగన్ విమర్శించారు.కుప్పంలో 16 ఎంపీటీసీ స్థానాలకు గాను 16 స్థానాలు వైసీపీ గెలుచుకుందని, అయితే ఆరుగురిని ప్రలోభాలకు గురిచేసి తీసుకెళ్లారని, మిగిలిన 9 మందిని ఎన్నికల కేంద్రానికి వెళ్లనీయకుండా అడ్డుకున్నారని జగన్ ఆరోపించారు. కోరం లేకున్నా గెలిచినట్లు ప్రకటించుకున్నారని ఆయన విమర్శించారు.రాబోయే రోజుల్లో వైసీపీ అఖండ మెజార్టీతో గెలుస్తుందని, కార్యకర్తల కోసం కచ్చితంగా పార్టీ నిలబడుతుందని జగన్ అన్నారు. కోవిడ్ కారణంగా కార్యకర్తలకు తాను చేయాల్సింది చేయలేకపోయానని, జగన్ 2.%హా%లో కార్యకర్తల కోసం గట్టిగా నిలబడతానని హామీ ఇచ్చారు.

# బీసీ రిజర్వేషన్లపై కేంద్రం దిగిరావాలి

బీజేపీ ఆలోచనా విధానం.. బీసీలకు వ్యతిరేకమన్న ఆయన.. ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే బీసీ రిజర్వేషన్ల బిల్లు ఆమోదించాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. బుధవారం జంతర్ మంతర్‌లో జరిగిన బీసీ సంఘాల పోరు గర్జనలో పాల్గొని ఆయన ప్రసంగించారు. బీసీల లెక్క తేలకుండా రిజర్వేషన్లు ఇవ్వలేమని కోర్టులు చెబుతున్నాయి. లెక్కలు పక్కగా తీస్తేనే బడుగులకు న్యాయం జరుగుతుంది. దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీ పాదయాత్ర చేశారు. అందరి కష్టసుఖాలు తెలుసుకున్నారు. అందుకే అధికారంలోకి వస్తే కులగణన చేయిస్తామని రాహుల్ గాంధీ మాట ఇచ్చారు. జనగణనతోనే కులగణన చేయాలని రాహుల్? డిమాండ్ చేశారు. జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వాలన్నది కాంగ్రెస్ పార్టీ విధానం. అందుకే కేంద్రం కుట్రపూరితంగా జనగణన కూడా చేయడం లేదు. బీజేపీ అధికారంలో ఉన్న ఏ రాష్ట్రంలో కులగణన చేయడం లేదు. మండల్ కమిషను కు వ్యతిరేకంగా.. కమండల్ తెచ్చిన చరిత్ర బీజేపీది. దేశ రాజకీయాలకు తెలంగాణ ఓ వెలుగు. రాహుల్ ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం. తెలంగాణలో 56.36 శాతం అని పక్కాగా తేల్చాం. ఫిబ్రవరి 4వ తేదీన సోషల్ జస్టిస్ డే జరుపుకుంటున్నాం. బీసీల రిజర్వేషన్లు 42 శాతానికి పెంచాలని అసెంబ్లీలో తీర్మానం చేశాం. రిజర్వేషన్ల పెంపు కేంద్ర పరిధిలోని అంశం. అందుకే కేంద్రానికి పంపాం. మేం తెలంగాణలో రిజర్వేషన్లు కావాలని అడుగుతున్నాం. గుజరాత్‌లో ఇవ్వాలని కాదు. తెలంగాణలో రిజర్వేషన్లు ఆమోదిస్తే గుజరాత్‌కు వచ్చిన నష్టమేంటి?. విద్యా, ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్లు అమలైతేనే బీసీలకు న్యాయం జరుగుతుంది.

బీసీలు ధర్మయుద్ధం ప్రకటించాలి

బీసీల రిజర్వేషన్లు పెంచాలనే కోరిక అసంబద్ధమైంది కాదు. అందుకు పలు పార్టీలు కూడా మద్దతు ఈ వేదికపై ప్రకటించాయి. ఎవరేం అనుకున్నా బీసీలకు మేం అడగా నిలబడతాం. మా రాష్ట్రంలో మేం పెంచుకుంటే.. మీకేంటి నష్టం. మేమంతా మద్దతు ఇస్తున్నా మీకు వచ్చిన నష్టమేంటి?. మీ కుర్చీ.. ఎర్రకోటపై జెండా ఎగరేస్తాం అని మేం అనడం లేదు. మాకు మీ ప్రాణాలొద్దు.. 42 శాతం రిజర్వేషన్లు కావాలి. ప్రధాని మోదీ మా గుండె చప్పుడు వినాలి. రిజర్వేషన్లకు అనుమతిస్తే పది లక్షల మందితో మోదీకి సన్మానం చేస్తాం. మాకు అనుమతి ఇవ్వకపోతే దేశమంతా కార్చిలా ఉద్యమిస్తాం. అధికారం, చట్టం మీ చేతుల్లో ఉందని మాపై ఆధిపత్యం చెలాయించాలని చూడకండి. బలం లేకపోయినా వక్ఫ్ బిల్లు తెచ్చారు...మరి బీసీ బిల్లుకు అభ్యంతరం ఏమిటి?. మేం సయోధ్యకు వచ్చాం. గల్లీలో వినిపించుకోవడం లేదని.. ఢిల్లీలో గళం వినిపించేందుకు వచ్చాం. యుద్ధభేరి మోగించే ముందు ఢిల్లీకి రావాలని వచ్చాం. రిజర్వేషన్ల పెంపునకు ఆమోదం తెలపాలి. ఆమోదించకపోతే ఎర్రకోటపై జెండా ఎగరేస్తాం. చెప్పిన మాట వినకపోతే మా సత్తా చూపిస్తాం. తెలంగాణలో ఉద్యోగాలు ఇవ్వని తండ్రీకొడుకుల ఉద్యోగాలు ఊడగొట్టాం. రిజర్వేషన్లపై దిగి రావాలి.. లేదంటే దిగిపోవాలి. ఎన్నికలు వచ్చినప్పుడు బీసీలు వీళ్ల సంగతి తేల్చాలి అని రేవంత్ పిలుపు ఇచ్చారు. బీసీ రిజర్వేషన్లు బిల్లును పార్లమెంట్‌లో ఆమోదించాలనే డిమాండ్‌తో హస్తినలో బీసీ గర్జన జరగ్గా.. దేశవ్యాప్తంగా పలు పార్టీల అధినేతలు, ప్రతినిధులు హాజరై మద్దతు ప్రకటించారు.రాష్ట్రంలో కులగణన చేపట్టొద్దంటూ తనపై తీవ్ర స్థాయిలో ఒత్తిడి ఉన్నా.. ఆ పని చేశామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.ఇవాళ ఢిల్లీ లోని జంతర్‌మంతర్ వద్ద బీసీ రిజర్వేషన్ల సాధనకు చేపట్టిన బీసీ సంఘాలు ధర్నాకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. స్థానిక సంస్థలు, చట్ట సభల్లో రిజర్వేషన్లు కావాలంటే జనాభా లెక్క తేలాలన్నారు. అదేవిధంగా రిజర్వేషన్ల అంశాన్ని రాహుల్ గాంధీ దృష్టి తీసుకొచ్చామని అన్నారు. జనాభా తెలియకపోతే రిజర్వేషన్లు ఇచ్చేందుకు లేదని కోర్టులే చెప్పాయని తెలిపారు. దీంతో జనగణనతో పాటు కులగణన చేయాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించిందని అన్నారు.దామాషా ప్రకారం నిధులు, నియామకాలు, చేపట్టాలని నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. బలహీనవర్గాల లెక్క తేల్చాలని మొరార్జీ దేశయ్ మండలి కమిషన్ ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. 52 శాతం బలహీనవర్గాలకు 27 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని మండలి కమిషన్ ఆనాడే చెప్పిందన్నారు. అయితే, బీజేపీ కుట్ర చేసి మండలి కమిషన్‌కు వ్యతిరేకంగా కమండల్ యాత్ర చేపట్టిందని గుర్తు చేశారు. బీసీల గొంత వినిపించేందుకే ఢిల్లీ లో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామని అన్నారు. అసైన్డ్ చట్ట ద్వారా భూస్వాముల స్థలాలను ఎస్సీ, ఎస్టీ, బీసీలకు కాంగ్రెస్ ఇచ్చిందన్నారు. బీసీలను బలపరిచే ఆలోచనకు బీజేపీ పూర్తి వ్యతిరేకమని అన్నారు.బీసీల లెక్కలు తేల్చాల్సి వస్తుందని 2021లో జనాభా లెక్కలను వాయిదా వేశారని ఆరోపించారు. దేశంలోనే తొలిసారి తెలంగాణలో బలహీనవర్గాల లెక్క 56.36 శాతంగా తేల్చామని అన్నారు. బీజేపీ అధికారంలో ఉన్న ఏ రాష్ట్రంలో కులగణన చేయలేదని సెటైర్లు వేశారు. రిజర్వేషన్లు పెంచడం కేంద్ర పరిధిలోని అంశమని.. ఆ విషయంపై బీజేపీ నేతలు స్పందించడం లేదని అన్నారు. అందుకే తాము ఢిల్లీలో ధర్నా చేపట్టాల్సి వచ్చిందన్నారు. తమకు రిజర్వేషన్లు పెంచుకునేందుకు అనుతిస్తే.. 10 లక్షల మందితో సభ పెట్టి మోడీని సన్మానిస్తామని కామెంట్ చేశారు. దేశంలో రిజర్వేషన్లు పెంచుతారో లేదో ప్రధాని ఇష్టమని.. కానీ, తెలంగాణ రిజర్వేషన్లు పెంచుకునేందుకు అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. బీసీ రిజర్వేషన్ల కోసమే ఢిల్లీ కి వచ్చామని.. అయితే, ఈ విషయంపై ఇక ఢిల్లీకి రాబోమని అన్నారు. గల్లీలోనే పోరాటం చేస్తామని అన్నారు. 10 లక్షల మందితో పరేడ్ గ్రౌండ్‌లో ధర్మయుద్ధం చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

# రేవంత్.. మై హోమ్ విహంగ కూల్చే దమ్ముందా?

ప్రభుత్వ భూముల్లో 'మై హోమ్' నిర్మించినట్లయితే సీఎం రేవంత్‌రెడ్డి బుల్డోజర్ల ను పంపించాలని డిమాండ్ చేశారు. కానీ మై హోమ్ రామేశ్వరరావు బీజేపీ మనిషి కాబట్టి రేవంత్‌రెడ్డి ఆ ధైర్యం చేయలేరని ఎద్దేవా చేశారు. రేవంత్‌రెడ్డి పేదలు, మూగజీవులపైనే బుల్డోజర్లను ప్రయోగిస్తారు.. పెద్ద వాళ్లను మాత్రం ముట్టుకోరని విమర్శించారు. ఇవాళ హైదరాబాద్‌లో ఆమె ఓ న్యూస్ ఏజెన్సీతో మాట్లాడారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లకుండా 400 ఎకరాల భూమిని కాపాడింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని చెప్పారు. ఆ భూముల పరిరక్షణ కోసం కేసీఆర్ నిర్దేశం మేరకు న్యాయవాదులు కోర్టులో గట్టిగా వాదనలు వినిపించారని గుర్తు చేశారు. ఇది యూనివర్సిటీ భూమి అని ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లవద్దన్న ఉద్దేశంతో బీఆర్ఎస్ ప్రభుత్వం న్యాయ పోరాటం చేసిందన్నారు.ప్రభుత్వాన్ని నడపలేని స్థితిలో సీఎం రేవంత్‌రెడ్డి ఉన్నారని కవిత ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి చర్యల వల్ల హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ పడిపోయింది కాబట్టి 400 ఎకరాల భూమిని విక్రయించాలని నిర్ణయించారని ఆరోపించారు. యూనివర్సిటీ నుంచి తీసుకున్న భూమిని యూనివర్సిటీకే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే కాంక్రీట్ జంగిల్‌గా మారిన గచ్చిబౌలి ప్రాంతంలో ఈ 400 ఎకరాల్లో కూడా పెద్ద ఎత్తున కంపెనీలు ఏర్పాటు చేస్తే వాతావరణంపై ఎంత ఒత్తిడి పెరుగుతుందో ఆలోచించాలని ప్రభుత్వానికి సూచించారు.తెలంగాణలో మహిళలపై జరుగుతున్న వరుస దాడులు, నేరాలు తీవ్ర ఆందోళనకు గురి చేస్తున్నాయని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లాలో దేవాలయం వద్ద ఓ మహిళపై, హైదరాబాద్ లో జర్మనీ యువతిపై జరిగిన సామూహిక అత్యాచారాలు షాక్ కు గురి చేశాయని చెప్పారు. రేవంత్ రెడ్డి పాలనలో మహిళలకు రక్షణ లేదనే విషయం అర్థమవుతోందని విమర్శించారు. రాష్ట్రంలో మహిళలపై నేరాలు 22 శాతం పెరిగాయని లెక్కలు చెపుతున్నప్పటికీ ఏమీ పట్టనట్టు రేవంత్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి నిర్లక్ష్య వైఖరి దేనికి సంకేతమని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్ర వీడాలని... మహిళల రక్షణపై దృష్టి సారించాలని డిమాండ్ చేస్తున్నానని చెప్పారు. ఈ మేరకు ఆమె ఎక్స్ వేదికగా ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని నడపలేని స్థితిలో ఉన్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత. ముఖ్యమంత్రి రేవంత్ చర్యల వల్ల హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ పడిపోయింది. అందుకే హెచ్‌సీయూ వద్ద 400 ఎకరాల భూమిని విక్రయించాలని చూస్తున్నారు అని ఘాటు విమర్శలు చేశారు.హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. తాజాగా కవిత మీడియాతో మాట్లాడుతూ..'సెంట్రల్ యూనివర్సిటీ భూములు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లకుండా 400 ఎకరాల భూమిని బీఆర్ఎస్ ప్రభుత్వం కాపాడింది. ఆ భూముల పరిరక్షణ కోసం కేసీఆర్ నిర్దేశం మేరకు న్యాయవాదులు కోర్టులో గట్టిగా వాదనలు వినిపించారు. ఇది యూనివర్సిటీ భూమి అని ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లవద్దన్న ఉద్దేశంతో బీఆర్ఎస్ ప్రభుత్వం న్యాయ పోరాటం చేసింది.సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని నడపలేని స్థితిలో ఉన్నారు. రేవంత్ రెడ్డి దుశ్చర్య వల్ల హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ పడిపోయింది కాబట్టి 400 ఎకరాల భూమిని విక్రయించాలని నిర్ణయించారు. యూనివర్సిటీ నుంచి తీసుకున్న భూమిని యూనివర్సిటీకే ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. 397 ఎకరాలను ఇతర చోట యూనివర్సిటీకి ఇచ్చామని ప్రభుత్వం వితండవాదం చేస్తుంది. పరిశ్రమల ఏర్పాటు, భూముల విక్రయం ఆ 397 ఎకరాల్లో చేసుకోవచ్చు కదా?. ప్రభుత్వం పర్యావరణం, ప్రకృతి కోణంలో కూడా ఆలోచించాలి.ఇప్పటికే కాంక్రీట్ జంగిల్ లాగా మారిన గచ్చిబౌలి ప్రాంతంలో ఈ 400 ఎకరాల్లో కూడా పెద్ద ఎత్తున కంపెనీలు ఏర్పాటు అయితే వాతావరణంపై ఎంత ఒత్తిడి పెరుగుతుందో ఆలోచించాలి. బీఆర్ఎస్ హయాంలో మై హోమ్ విహంగ నిర్మాణానికి భూములు కేటాయించాం అనడంలో వాస్తవం లేదు. మై హోమ్ విహంగా ప్రభుత్వ భూముల్లో నిర్మించినట్లయితే సీఎం రేవంత్ రెడ్డి బుల్డోజర్లను పంపించాలి. కానీ, మై హోమ్ రామేశ్వరరావు బీజేపీ మనిషి కాబట్టి సీఎం రేవంత్ రెడ్డి ఆ ధైర్యం చేయలేరు. పేదలు, మూగజీవులు ఉంటేనే బుల్డోజర్లను ప్రయోగిస్తారు..పెద్దవాళ్లనేమో ముట్టుకోరు అంటూ విమర్శలు చేశారు.

# టీటీడీ పై సీఎం చంద్రబాబు సమీక్ష

తదితర అధికారులు హాజరయ్యారు. వేసవి దృష్ట్యా తిరుమలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చంద్రబాబు పలు సూచనలు చేయనున్నారు. తిరుమలలో పెండింగ్ అంశాలపై చర్చించనున్నారు. సీఎం చంద్రబాబు టీటీడీ పూర్తిస్థాయి ప్రక్షాళన, అభివృద్ధి తో పాటు.... తిరుమల పవిత్రత పెంపుదలపై సమీక్ష నిర్వహించనున్నారు. ఈ మేరకు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. ఏఐ టెక్నాలజీ తో శ్రీవారి దర్శనం, వసతి తదితర సదుపాయాల కల్పన, అన్యమత ఉద్యోగులను ప్రభుత్వశాఖలకు బదిలీ చేయడం... దేశ, విదేశాల్లో శ్రీవారి ఆలయాలు నిర్మాణం... గత ప్రభుత్వ హయాంలో ఇష్టానుసారం జరిగిన నిధులు కేటాయింపులు... ఏళ్ల తరబడి పాతుకుపోయిన అధికారులు బదిలీలు తదితర కీలక ంశాలను తాము ఈ సమావేశంలో సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళతామని బీఆర్ నాయుడు వివరించారు.ఏపీ సచివాలయంలో బుధవారం సీఎం చంద్రబాబు టీటీడీ పై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో రోజురోజుకు పెరుగుతున్న ఎండ తీవ్రత కారణంగా తిరుమలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సీఎం చంద్రబాబు టీటీడీ అధికారులకు పలు సూచనలు చేశారు.తిరుమలలో పెండింగ్ అంశాలపై చర్చలు జరిపారు. ఈ నేపథ్యంలో తిరుమలలో భక్తుల రద్దీ దృష్ట్యా భవిష్యత్తులో చేపట్టాల్సిన చర్యలపై సీఎం చంద్రబాబు టీటీడీ అధికారులకు దిశానిర్దేశం చేశారు.శ్రీవారి దర్శనాలు, వసతితో పాటు వివిధ సేవల పై భక్తుల నుంచి సేకరించిన అభిప్రాయాలను టీటీడీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. తిరుమలలో బ్రహ్మోత్సవాలు, రథసప్తమి, వైకుంఠ ఏకదాశి వంటి ప్రత్యేక కార్యక్రమాలతో పాటు సాధారణ రోజుల్లో భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాల పై సీఎం మాట్లాడారు. శ్రీవారి లడ్డు, అన్న ప్రసాదంలో తీసుకొచ్చిన మార్పులపై టీటీడీ అధికారులు సీఎం చంద్రబాబుకు నివేదిక అందించారు. గ్యాలరీల్లో సౌకర్యాల్లో పెంపు, మరింత మంది భక్తులకు కల్పించేలా.. మాడవీధుల్లో ఏర్పాట్లను అధికారులు వివరించారు.అలిపిరిలో ఉన్న భక్తుల కోసం బేస్ క్యాంప్ నిర్మాణం, పద్మావతి అమ్మవారి దేవాలయం అభివృద్ధికి ప్రణాళిక అమరావతిలో శ్రీవారి ఆలయ అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై మాట్లాడారు. ఈ క్రమంలో వీటికి సంబంధించిన నమూనాలను పరిశీలించారు. ఈ సమావేశానికి దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, ఈఓ శ్యామలరావు జేఈవో వెంకన్న చౌదరి తదితర అధికారులు హాజరయ్యారు.తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే)పై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. అమరావతిలోని సచివాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశానికి దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో శ్యామలరావు, ఉన్నతాధికారులు హాజరయ్యారు.భక్తుల సౌకర్యాలు మెరుగుపరిచేందుకు గత 9 నెలల్లో తీసుకున్న చర్యలపై తితిదే అధికారులు సీఎం ఎదుట ప్రజంటేషన్ ఇచ్చారు.భక్తుల రద్దీ పెరుగుతున్న దృష్ట్యా భవిష్యత్‌లో చేపట్టాల్సిన చర్యలపై సీఎం దిశానిర్దేశం చేశారు. దర్శనాలు, వసతితో పాటు వివిధ సేవలపై భక్తుల నుంచి సేకరించిన అభిప్రాయాలపైనా చర్చించారు. బ్రహ్మోత్సవాలు, రథసప్తమి, వైకుంఠ ఏకాదశి వంటి ప్రత్యేక సమయాలతో పాటు సాధారణ రోజుల్లో భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలపై సీఎం సమీక్షించారు. శ్రీవారి లడ్డు, అన్నప్రసాదంలో తీసుకొచ్చిన మార్పులపై అధికారులు నివేదిక అందించారు.గ్యాలరీల్లో సౌకర్యాల పెంపు, మరింత మంది భక్తులకు కనిపించేలా మాడవీధుల్లో ఏర్పాట్లను అధికారులు వివరించారు. అలిపిరిలో ఉన్న భక్తుల కోసం బేస్ క్యాంప్ నిర్మాణం, పద్మావతి అమ్మవారి దేవాలయం అభివృద్ధికి ప్రణాళిక, అమరావతిలో శ్రీవారి ఆలయం అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై సీఎం చర్చించారు. వీటికి సంబంధించిన నమూనాలను ఆయన పరిశీలించారు. రాష్ట్రం వెలుపల నిర్మాణంలో ఉన్న శ్రీవారి ఆలయాల పురోగతిపై అధికారులు నివేదిక అందించారు. తిరుమల ప్రతిష్ఠ పెంచడంతో పాటు భక్తులకు మరింత దగ్గర చేయడం, సులభమైన, సౌకర్యవంతమైన సేవలకు సంబంధించిన వివరాలను సీఎం చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు.ప్రోత్సహించడానికి ప్రభుత్వానికి "ఫ్యూచర్ సిటీ"లో 14,000 ఎకరాల భూమి అందుబాటులో ఉన్నప్పుడు.. భవిష్యత్ తరాలకు ఎంతో విలువైన పర్యావరణాన్ని లక్ష్యంగా చేసుకుని, ప్రస్తుత నగరాన్ని ఎందుకు నాశనం చేస్తున్నారని కేటీఆర్ నిలదీశారు.

# కాంగ్రెస్ ఉంటే పార్లమెంట్‌ని కూడా "వక్ఫ్" స్వాధీనం చేసుకునేది



ప్రతిపక్షాలు అడ్డుకోవడానికి ప్రయత్నించాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్‌పై కేంద్రమంత్రి నిప్పులు చెరిగారు. 2014లో బీజేపీ అధికారంలోకి రాకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం పార్లమెంట్, విమానాశ్రయ భూములను వక్ఫ్ ఇచ్చేదని అన్నారు. ప్రధాని నరేంద్రమోడీ పార్లమెంట్‌ని వక్ఫ్ స్వాధీనం చేసుకోవడాన్ని ఆపేశారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ చట్టానికి చేసిన మార్పులు ఇతర చట్టాల కన్నా అధిక ప్రభావం చూపించినందున వక్ఫ్ బిల్లుకు కొత్త సవరణలు అవసరమని రిజిజు అన్నారు.ఈ బిల్లు వల్ల ముస్లింలకు వచ్చే నష్టమేమీ లేదని, ఈ బిల్లును వ్యతిరేకిస్తున్న వారు తెలుసుకోవాలని కేంద్రమంత్రి సూచించారు. కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ అధికారంలో ఉంటే ఢిల్లీలోని కీలక స్థలాలు వక్ఫ్ సొంతమయ్యేవని అన్నారు. 123 ఆస్తుల్ని కాంగ్రెస్ వక్ఫ్ బోర్డుకు కట్టబెట్టిందని చెప్పారు. వక్ఫ్ చట్టంలోని లోపాలు అనేక ఉల్లంఘనలకు కారణమైందని అన్నారు. ఈ బిల్లు పేద ముస్లింలు, పిల్లలు, మహిళలకు ప్రయోజనాలు చేకూరుస్తుందని, వక్ఫ్ బోర్డు కింద ఆస్తుల నిర్వహణలో జవాబుదారీతనం, పారదర్శకతను నిర్ధారిస్తుందని కిరణ్ రిజిజు వెల్లడించారు.1970 నుండి ఢిల్లీలో పార్లమెంట్ భవనంతో సహా అనేక ఆస్తులకు సంబంధించిన కేసులు నడుస్తున్నాయని, ఢిల్లీ వక్ఫ్ బోర్డు వీటిని క్లెయిమ్ చేసింది, ఈ కేసు కోర్టులో ఉంది, అప్పటి యూపీఏ ప్రభుత్వం 123 ఆస్తుల్ని డీనోటిఫై చేసి వక్ఫ్ బోర్డుకు ఇచ్చిందని కిరణ్ రిజిజు అన్నారు. ఈ రోజు ఈ బిల్లు ప్రవేశపెట్టకపోతే, మనం కూర్చున్న పార్లమెంట్ కూడా వక్ఫ్ ఆస్తిగా క్లెయిమ్ చేస్తారని అన్నారు. ప్రధాని మోడీ అధికారంలోకి రాకుంటే మిగతా ఆస్తుల్ని కూడా వక్ఫ్ బోర్డుకు అప్పగించేవారని ఆయన చెప్పారు.కేంద్ర ప్రభుత్వం బుధవారం లోక్‌సభ ముందుకు వక్ఫ్ సవరణ బిల్లును తీసుకువచ్చింది. కేంద్ర మైనార్టీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు బిల్లు ప్రవేశపెట్టిన అనంతరం సభలో ప్రసంగించారు.ఈ బిల్లుపై అన్ని వర్గాల అభిప్రాయాలు తీసుకున్నామని ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ బిల్లును తీసుకురాకపోతే.. పార్లమెంట్ భూమిని కూడా వక్ఫ్ ఆస్తిగా చెబుతారని అన్నారు. %"బిల్లు గురించి విపక్షాలు అసత్య ప్రచారం చేశాయి. అందులోని అంశాలను లేవనెత్తి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయి. 1954లో తొలిసారి వక్ఫ్ చట్టం అమల్లోకి వచ్చింది. అది అప్రజాస్వామికం అని ఆనాడు ఎవరూ చెప్పలేదు. పార్లమెంట్ ఉభయ సభ్యులతో కూడిన జేపీసీకి అభినందనలు. మొత్తం 284 ప్రతినిధులు, 25 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల వక్ఫ్ బోర్డులు జేపీసీలో తమ వాదనలు వినిపించాయి. మేం బిల్లులో కొన్ని సానుకూల మార్పులు చేస్తే.. మమ్మల్ని ఎందుకు ప్రశ్నిస్తున్నారు. ఈ బిల్లు తీసుకురాకపోతే.. కొందరు పార్లమెంట్ భవనాన్ని కూడా వక్ఫ్ ఆస్తిగా పేర్కొంటారు" అని సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే ఈ స్పందనకు గతంలో ఏఐయూడీఎఫ్ చీఫ్ బద్రుద్దీన్ అజ్మల్ చేసిన వ్యాఖ్యలు కారణం. దేశ రాజధానిలోని పార్లమెంట్ భవనం, దాని పరిసర ప్రాంతాలు వక్ఫ్ ఆస్తికి సంబంధించినవని అజ్మల్ అప్పట్లో వాదించారు."వక్ఫ్ బిల్లు ముస్లిం సమాజానికి చెందిన మత విశ్వాసాలకు ఎలాంటి ఆటంకం కలిగించదు. ఇది కేవలం ఆస్తుల నిర్వహణకు సంబంధించిన విషయం మాత్రమే. ఈ బిల్లుకు మద్దతు ఇచ్చేవారు, వ్యతిరేకించేవారు ఎప్పటికీ గుర్తుండిపోతారు. పేద ముస్లింలకు వక్ఫ్ ఆస్తులను ఉపయోగించాలి. వారిని అలా వదిలేయకూడదు. వారి ఉన్నతి కోసం మోదీ ప్రభుత్వం ఏవైనా చర్యలు తీసుకుంటే ఎందుకు వ్యతిరేకిస్తున్నారు..? ముస్లిం ప్రతినిధులు ఆ బిల్లును ఆహ్వానించారు. వీలైనంత త్వరగా దీనికి ఆమోదం లభించాలని ఆ వర్గంలోని పేదలు కోరుకుంటున్నారు. అలాగే రిజిస్టర్ చేసిన ఆస్తి విషయంలో ఎవరూ జోక్యం చేసుకోరు. ప్రభుత్వం తీసుకువచ్చిన సంస్కరణలతో ముస్లిం మహిళలు, పిల్లలకు వారి హక్కులు దక్కుతాయి. ప్రభుత్వ భూమి విషయంలో వివాదం తలెత్తితే కలెక్టర్ కంటే పైస్థాయి వ్యక్తి తీర్పు ఇవ్వాలంటూ జేపీసీ చేసిన ప్రతిపాదనను మేం అంగీకరించాం" అని రిజిజు స్పష్టత ఇచ్చారు. మరోవైపు విపక్షాలు దీనిని వ్యతిరేకిస్తున్నాయి. ఈ బిల్లుకు వ్యతిరేకంగా కోల్‌కతాలో మార్చ్ జరిగింది.

## మొబైల్ ఐసిటిసి శిబిరంలో ఆరోగ్య అవగాహన





జిలుగుమిల్లీ ఏప్రిల్ 03 యువతరం న్యూస్: జీలుగుమిల్లి, అంబేద్కర్ ఏరియా, రమన్నపాలెం హాట్‌స్పాట్ ప్రాంతాల్లో మొబైల్ ఐసిటిసి శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్షయ, ఎయిడ్స్, కుష్టు వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ శిబిరంలో వైద్యులు, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొని, ప్రజలకు వ్యాధుల నివారణ, ముందస్తు జాగ్రత్తలు, చికిత్సా విధానాల గురించి వివరించారు. శిబిరంలో డాక్టర్ ఎం. నాగేశ్వరరావు పాల్గొని హెచ్ఐవి/ఎయిడ్స్ పై అవగాహన కల్పించారు. ఉమ్మడి ఆరోగ్య కార్యకర్తల సహకారంతో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై చర్చించారు. ఆర్ ఎల్ డి ఐ ఎస్ ప్రాజెక్ట్ మేనేజర్ ఎం. స్వాతి, మొబైల్ ఐసిటిసి కౌన్సిలర్ కె.ఆర్. సురేష్ బాబు, ల్యాబ్ టెక్నీషియన్ బి. హనుమంతు తదితరులు పాల్గొని, వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రజలకు ఆరోగ్యంపై చైతన్యం కల్పించడంతో పాటు అవసరమైన చికిత్సా సూచనలు అందించారు. ఎలూరు జిల్లాలో హాట్‌స్పాట్ ప్రాంతాల్లో ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు ఈ కార్యక్రమం కీలకంగా మారిందని నిర్వాహకులు తెలిపారు.

## వివాహనికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన టిడిపి మండల కన్వీనర్ గొర్తి రుద్రమనాయుడు



యాడికి ఏప్రిల్ 03 యువతరం న్యూస్: మాతాకుల చంద్రశేఖర్ ఆహ్వానం మేరకు కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేసిన తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు మరియు ఐటీడీపీ అధ్యక్షులు దామినేని నరసింహ చౌదరి, తెలుగుయువత నాయకులు తాంద్ర విక్రమ్, కోడూరు నీలకంఠారెడ్డి పాల్గొన్నారు.

## అగాపే ఆశ్రమంలో అన్నదానం



యాడికి ఏప్రిల్ 03 యువతరం న్యూస్: యాడికి మండలం, కమలపాడు రోడ్డు, రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో సాయివరపు కృష్ణన్న 1వ వర్ధంతి సందర్భంగా భార్య లక్ష్మీదేవి, కుమారుడు సాయివరపు నాగరాజు, కోడలు నాగలక్ష్మి, మనవడు శశిధర్ వీరి కుటుంబము భోజనాలు సిద్ధపరచి అగాపే ఆశ్రమంలో అన్నదానం చేశారు. ఇందు నిమిత్తమై ఆశ్రమ పౌండర్ బత్తల ప్రసాద్, ఆశ్రమంలోని వారంతా వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.

## అప్పన్న కళ్యాణం, చందనోత్సవాలకు ఆహ్వాన పత్రిక



ఉత్తరాంధ్ర ప్రతినిధి ఏప్రిల్ 3 యువతరం న్యూస్: సింహాచలం శ్రీ వరహా నృసింహ స్వామి వారి వార్షిక కళ్యాణోత్సవం, చందనోత్సవం ఆహ్వాన పత్రికలను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కు దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె.సుబ్బారావు గురువారం ఎం.వి.పి. కాలనీ లోని నివాసంలో అందజేశారు. ప్రభుత్వ ప్రతిష్ట పెంచేలా ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూచించారు. గత ఏడాది లోటుపాట్లు పునరావృతం కాకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా నిర్దిష్ట ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలన్నారు. ప్రసాద్ స్కీం కింద జరుగుతున్న నిర్మాణాల పురోగతిని, స్వామివారి కళ్యాణం, చందనోత్సవాల ఏర్పాట్లను ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సుబ్బారావు ఎమ్మెల్యేకు వివరించారు. దేవస్థానం పండితులు శాస్త్రోక్తంగా మంత్రార్చన చేసి ఆశీర్వదించారు. స్వామివారి లడ్డూ ప్రసాదం అందజేశారు. ఆలయ ఏఈఓ ఎన్. ఆనంద్ కుమార్ పాల్గొన్నారు.

## బాధితురాలిని పరామర్శించిన గంటా



ఉత్తరాంధ్ర ప్రతినిధి ఏప్రిల్ 3 యువతరం న్యూస్: మధురవాడ స్వయంకృషి నగర్ లో ప్రేమోన్మాది నవీన్ దాడి సంఘటనలో నిన్న తీవ్రంగా గాయపడి విశాఖ మెడి కవర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నక్కా దీపిక ను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఈరోజు బీజేపీ ఫ్లోర్ లీడర్ విష్ణుకుమార్ రాజు తో కలిసి పరామర్శించారు. బాధితురాలికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని ధైర్యం చెప్పి, ఆమెకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను గంటా కోరారు.

## మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ పుస్తక ఆవిష్కరణ




ఉత్తరాంధ్ర ప్రతినిధి ఏప్రిల్ 3 యువతరం న్యూస్: ఆంధ్ర విశ్వవిద్యాలయంలోని రాజకీయ శాస్త్రం, ప్రజా పరిపాలన విభాగంలో గురువారం డాక్టర్ విజయ్ చంద్ర రాసిన "రాజీవ్ గాంధీ జీవితం, దర్శనికుడు అనే " పుస్తక ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ప్రొఫెసర్ జార్జ్ విక్టర్ హాజరుయారు. సెంచూరియన్ విశ్వవిద్యాలయ ఛాన్సలర్ ప్రొఫెసర్ జివిఎస్ఎన్ రాజు, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం మాజీ వైస్ ఛాన్సలర్, ఎయు రాజకీయ శాస్త్రం విభాగాధిపతి ప్రొఫెసర్ ప్రేమానందం, కాంగ్రెస్ పార్టీ తూర్పు నియోజకవర్గ ఇంచార్జ్ ప్రియాంక దండి ప్రత్యేక అతిధులుగా పాల్గొన్నారు. మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జీవితం, దర్శనికతను గురించి తెలియజేసారు . కాంగ్రెస్ పార్టీ గాంధీ కుటుంబం చేసిన అసంఖ్యాక త్యాగాలకు దేశం ఎప్పటికి రుణపడి ఉంటుందన్నారు, కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక దండి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఈ దేశం అనేక రంగాలలో అభివృద్ధి చెందిందని, ఐఐటి, ఐఐఎం, ఏఐఎంఎస్ రంగాలను దేశంలో నెలకొల్పిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదని. ఇరిగేషన్,ఇన్ఫ్రాస్ట్రక్చర్, హరిత విప్లవం, భూ సంస్కరణలు,ఉపాధి హామి, పేదలకు ఇళ్లు, రైతులకు రుణమాఫీ, ఇలా అభివృద్ధి, సంక్షేమాన్ని ఒక తాటిపై నడిపించిన చరిత్ర కాంగ్రెస్ కి ఉందని, దేశం కోసం త్యాగాలు చేసిన చరిత్ర గాంధీ కుటుంబానిది, కాంగ్రెస్ ది అని ప్రియాంక అన్నారు.

### ఏప్రిల్ 4వ తారీకు కర్నూల్ లో జరిగే (ఎఐకెఎస్)

# రైతు జాతీయ సదస్సును జయప్రదం చేయండి

కర్నూలు జిల్లా ఏపీ రైతు సంఘం

సహాయ కార్యదర్శి దంభోళం శ్రీనివాసరావు



కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 3 యువతరం న్యూస్: ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జాతీయ మహాసభలు ఏప్రిల్ 15 ,16, 17 తేదీలలో తమిళనాడు రాష్ట్రం లోని నాగపట్నం నగరంలో జరిగే ఆల్ ఇండియా జాతీయ రైతు మహాసభ లను జయప్రదం కోరుతూ రేపు నెల 4వ తారీఖు న కర్నూలు నగరంలో లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మండపం (పెద్ద మార్కెట్ దగ్గర) లో జాతీయ రైతు సదస్సును జయప్రదం చేయాలని కల్లూరు కర్నూలు మండల గ్రామాలలో చిన్నటేకూరు పెద్దటేకూరు పెద్ద కొట్టాల మార్కాపురం సల్కాపురం బొల్లవరం లక్ష్మీపురం లో ఆటో మైక్ ప్రచారం కార్యక్రమం జరిగింది.కార్యక్రమా లో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దంభోళంశ్రీనివాసరావు ఈ ప్రచార జాత కల్లూరు మండల లోని గ్రామాలు తిరుగుతూ వారు మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టే రైతన్న పాలకుల విధానాల వల్ల బిక్షగాడిగా మారే పరిస్థితి దాపురించిందని మనల్ని పరిపాలిస్తున్న పాలకులు రైతు సమస్యల పట్ల సీత కన్ను పెట్టడం ద్వారా దేశంలో నేడు రైతుల ఆత్మహత్యలు రోజు రోజుకు దేశంలో పెరుగుతున్నాయని అన్నదాత సుఖీభవ పథకానికి కావాల్సింది 10.717 కోట్లు పైనే కానీ బడ్జెట్లో కేటాయించింది కేవలం 6.300 ఒట్లు మాత్రమే రాష్ట్రంలో ఉన్న కౌలు రైతులకు కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ ఇవ్వడం లేదు కాబట్టి రాష్ట్ర ప్రభుత్వమే రూ. 20వేల చొప్పున కౌలు రైతులకు మరియు అటవీ శాఖ హక్కుల చట్టం ద్వారా భూములు సాగు చేసే గిరిజనులు రైతులకు పెట్టుబడి సాయం చెల్లించాలని మరి ఒక వైపు మిర్చి పొగాకు కందులు శనగలు వేరుసెనగ పెసలు ఉల్లిపాయలు టమోటా తదితర పంటలకు మద్దతు ధరలు లేకపోవడంతో అతి తక్కువ ధరకు మార్కెట్లో అమ్ముకొని రైతాంగం నష్టపోతుందిఅని పండించిన రైతాంగాన్ని ఆదుకోవడానికి కనీసం ప్రయత్నాలు కూడా చేయకపోగా డబ్బులు లేవని చేతులెత్తేస్తున్నారు దీని అలుసుగా చేసుకొని వ్యాపారస్తులు సిండికేట్ గా మారి రైతుల కష్టార్జితాన్ని కాజేస్తున్నారని అలాగే రైతులు పెట్టిన పెట్టుబడులు చేతికి రాక పండించిన పంటకు మార్కెట్లో గిట్టుబాటు ధర లేక రైతులు అనేక ఇబ్బందులు పడుతున్న రని రైతుల పండించిన పంటకు ఎంఎస్పి, మినిమం సపోర్ట్ ప్రైస్ విధానం పాలకులు అమలు చేయాలని స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలని రైతులు బిక్షగాలుగా మారకముందే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగానికి బ్యాంకుల ద్వారా తీసుకున్న అన్ని రకాల అప్పులను రద్దు చేయాలని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయాలని 60 సంవత్సరాలు నిండిన ప్రతి రైతుకు నెలకు పదివేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలనీ అఖిల భారత రైతు సంఘం డిమాండ్ చేస్తున్నదనీ కావున ఏప్రిల్ 4వ తారీఖు కర్నూలు నగరంలో జరిగే రైతు జాతీయ సదస్సును జయప్రదం చేయాలని ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా కేరళ రాష్ట్రం వ్యవసాయ శాఖ మంత్రి పి. ప్రసాద్ తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ మాజీ మంత్రి వ్యవసాయ శాఖ మంత్రి ఎం. రఘువీరా రెడ్డి ఆల్ ఇండియా కిసాన్ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి రావుల వెంకయ్యభారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, (మాజీ ఎమ్మెల్యే )ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైతు సంఘం గౌరవ అధ్యక్షులు పి. రామచంద్రయ్య భారత కమ్యూనిస్టు పార్టీ కర్నూలు జిల్లా కార్యదర్శి గిడ్డయ్య హాజరవుతున్నారు కావున ఈ సదస్సును జయప్రదం చేయాలని ప్రతి రైతుకు పిలుపునివ్వడం జరిగినది అని రైతులు అధిక సంఖ్యలో ఈ సదస్సు కు హాజరు కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు %ా%. గిడ్డమ్మ పార్టీ దొడ్డిపాడు మమ్మద్ సాహెబ్ పెద్ద పేకూరు పుల్లన్న చిన్నటేకూరు మద్దిలేటి లక్ష్మీపురం రైతులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## డ్వాక్రా మహిళలకు మంజూరైన శ్రీనిధి సొమ్ములు తప్పిన లావాదేవీ



వెలుగు సిబ్బంది నిర్లక్ష్యంతో

మరొకరి ఖాతాలో డ్వాక్రా నిధులు

నాలుగు నెలలుగా నిలిచిపోతున్న శ్రీనిధి సొమ్ములు - గ్రూప్ సభ్యుల ఆవేదన

శ్రీనిధి సొమ్ముల రికవరీలో జాప్యం - కలెక్టర్‌కు ఫిర్యాదు చేసే యోచన

జీలుగుమిల్లి ఏప్రిల్ 3 యువతరం న్యూస్: డ్వాక్రా మహిళలకు ఇచ్చే శ్రీనిధి సొమ్ములు ఒక గ్రూపుకు మంజూరు అయితే వెలుగు సిబ్బంది నిర్లక్ష్యం వలన మరొక వ్యక్తి ఖాతాలో జమ అయిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గ్రూప్ సభ్యులు వెలుగు సిబ్బందిని నిలదీయాగా వాయిదాలు మీద వాయిదాలు పెట్టి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని జీలుగుమిల్లికి చెందిన ఆశాజ్యోతి గ్రూప్ సభ్యులు మానూరు శారద దేవుడు శివ నాగేశ్వరి కొండ పర్వమంగా లు ఆరోపిస్తున్నారు .వారు తెలిపిన వివరాలు ప్రకారం జనవరి 31వ తేదీన ఈ గ్రూపు కి శ్రీనిధి సొమ్ములు మంజూరయ్యాయి .అయితే మూడు రోజుల అయినా గాని తమ ఖాతాలో పడలేదు అని దర్భ గూడెం బ్యాంకుకు వెళ్లి చూడగా ఆ 3 లక్షలు జంగారెడ్డిగూడెం మండలం మంగి శెట్టి గూడెం గ్రామానికి చెందిన ఒక వ్యక్తి ఖాతాలో జమ అయ్యాయని బ్యాంకు సిబ్బంది తెలిపారు. ఇది ఏమిటని వెలుగు సిబ్బంది నిలదీయగా పొరపాటున అలా జరిగింది అతని వద్ద నుండి రికవరీ చేసి మీకు ఇస్తామని కాలయాపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆ వ్యక్తి దగ్గరకి వెలుగు సిబ్బంది అడిగి వస్తున్నారు తప్ప వసూలు అవడం లేదు .దీనితో వెలుగు సిబ్బంది ఫిబ్రవరి 12వ తేదీన స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. గ్రూప్ సభ్యులు ఎప్పుడు అడిగిన ఇస్తాము అంటున్నారు తప్ప ఇవ్వడం లేదని అంటున్నారు. శ్రీనిధి సొమ్ములు మంజూర అయి నాలుగు నెలలు అయినా కానీ మాకు అందకపోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెలుగు సిబ్బందిపై కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని వారు తెలిపారు.

## బాల్య వివాహాలువద్దు- యుక్త వయసులో వివాహాలు ముద్దు



బుక్కరాయసముద్రం ఏప్రిల్ 03 యువతరం న్యూస్: బుక్కరాయసముద్రం మండలం చెన్నంపల్లి గ్రామంలో డాక్టర్. డి. ఇందిరాప్రియదర్శిని ఎస్ఫిఈపి. డి. %ూ%. నందు బాల్య వివాహ నిషేధ చట్టం పైన, పూర్వ పిండ లింగ నిర్ధారణ నిరోధక చట్టం,గురించి చెప్పారు. %ూ%. పర్వీన్ ఆరోగ్యవిద్యాబోధకురాలు ఈ కార్యక్రమం లో లింగ వివక్షత పై, మరియు బాల్య వివాహల రద్దు పై, చట్టాలపైన, చిన్న వయసులో వివాహం జరుగుట వలన వచ్చు ఆరోగ్య సమస్యల పైన అవగాహన కల్పించటం జరిగింది. ఆడపిల్లలకు 18సంవత్సరాలు, మగపిల్లలకు 21సంవత్సరాలు సరైన వివాహ వయసు అని తెలియచేయడం జరిగింది. చిన్న వయసు లో వివాహం చేయుటవలన త్వరగా గర్భము వచ్చుట వలన గర్భస్రావం కలుగుట, కడుపులోనే బిడ్డ చనిపోవడం, నెలలు నిండకనే కాన్పు అగుట, తక్కువ బరువు కల బిడ్డ పుట్టడం సమస్యల వలన తల్లికి, బిడ్డ కి కూడా ప్రమాదం ఏర్పడుతుందని చెప్పడం జరిగింది. తల్లుల మరణాలు, పిల్లల మరణాలు తగ్గించాలంటే బాల్యవివాహాలు చేయకూడదని కూడా చెప్పడం జరిగింది.ఈ సమావేశం నందు సూపెరవైజర్ %దీ%. శ్రీదేవి, ఎం.ఎల్.హెచ్.పి రమ్యశ్రీ, హెల్త్ అసిస్టెంట్ రమేష్, ఏఎన్ఎం తస్నీమ్, మరియు ఆశాలు కూడా పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ విగ్రహ నిర్మాణానికి,భూమి పూజ







అమడగూరు ఏప్రిల్ 3 యువతరం న్యూస్: అమడగూరు స్థానిక బస్టాండ్ కూడలిలో మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహ నిర్మాణానికి గురువారం మండల నాయకులు కన్వీనర్ గోపాల్ రెడ్డి మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి భూమి పూజ కార్యక్రమం చేపట్టారు వారు మాట్లాడతూ ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మన అన్నగ,భావించే నందమూరి తారక రామారావు విగ్రహం ఇంతవరకు ఏర్పాటు చేయకపోవడం చాలా బాధాకరంగా ఉంది అందుకని ఈసారి ఎలాగైనా విగ్రహం ఏర్పాటు చేయాలని దృఢ సంకల్పంతో మనం తెలుగుదేశం కుటుంబ సభ్యులు స్వరవ తీసుకొని తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుల సహకారాలతో ఈ విగ్రహం ఏర్పాటు చేయాలని తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు నందమూరి తారక రామారావు విగ్రహ ప్రతిష్టకు నిర్మాణానికి అందరూ కలిసి విగ్రహం ఏర్పాటుకు సహాయ సహకారాలు అందించాలని మండల నాయకులు కోరారు అందరూ కలిసికట్టుగా ఉండే వర్గ విభేదాలు విడి ఈ మహోత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు అలాంటి మహనీయుల విగ్రహాన్ని మండల నాయకుల సహాయ సహకారాలతో స్థానిక సర్పంచ్ షబ్బీర్, బాధ్యత తీసుకొనిమన అమడగూరు స్థానిక బస్టాండ్ లో నిర్మించడం మన అమడ గూరు, మండల ప్రజలు చాలా అదృష్టవంతులుగా సంతోషం వ్యక్తం చేస్తున్నారని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు ఎనలేని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అందరి మనసులు పొందాడని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గోపాల్ రెడ్డి మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ షబ్బీర్, బారు ఓనర్ రామచంద్రారెడ్డి,టైలర్ రామాంజులు,ఐ లచ్చి దొడ్డం నరసింహుర్తి డీలర్లు నంజి రెడ్డి గాయత్రి తదితరులు పాల్గొన్నారు

## రుణ మంజూరులో బ్యాంకులు ప్రజలకు పూర్తి సహకారం అందించాలి





జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

ఉత్తరాంధ్ర ప్రతినిధి ఏప్రిల్ 3 యువతరం న్యూస్: స్వయం ఉపాధి పొందాలనుకునే అన్ని వర్గాల ప్రజలకు బ్యాంకులు పూర్తి సహకారం అందించాలని, ప్రత్యేక చొరవ చూపాలని, సులభతర విధానాలు పాటిస్తూ రుణాల మంజూరు ప్రక్రియను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. వివిధ సామాజిక వర్గాల ప్రజల నుంచి దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన క్లియర్ చేయాలని సూచించారు. స్వయం ఉపాధి పొందాలనుకునే వారికి తగిన విధంగా అండగా నిలవాలని చెప్పారు. ఈ మేరకు ఎల్డీఎం శ్రీనివాస్ ఆధ్వర్యంలో పలువురు బ్యాంకు ప్రతినిధులతో గురువారం కలెక్టరేట్ మీటింగ్ హాలులో ప్రత్యేకంగా సమావేశమై వివిధ అంశాలపై సమీక్షించారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి



ముద్దనూరు ఏప్రిల్ 03 యువతరం న్యూస్: ముద్దనూరు మండలము నల్లబల్లె గ్రామ సచివాలయంలో గ్రామ సర్వేయర్ గా పని చేస్తున్న సుదర్శన్ వివాహానికి హాజరైనట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన దంపతులు సుదర్శన్ మరియు పల్లవి లను ఆశీర్వదించి అభినందనలు తెలిపారు. దంపతులు ఇరువురు అన్యోన్యంగా, సంతోషంగా, కలసి మెలసి జీవించాలి అన్నారు. దాంపత్య జీవితం మూడు పువ్వులు ఆరు కాయలు గా కొనసాగాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది యమ్.గంగయ్య, యన్.రామ సుంధర్ రెడ్డి,శ్వేత,దొరస్వామి రెడ్డి దంపతులు పాల్గొన్నారు.

## ప్రైవేటు ఉపాధ్యాయులకు 12 నెలల వేతనం ఇవ్వాలి




ప్రొద్దుటూరు ఏప్రిల్ 03 యువతరం న్యూస్: : జిల్లాలో ప్రైవేటు విద్యా సంస్థలలో పని చేస్తున్న అధ్యాపకులకు 12 నెలల వేతనం చెల్లించాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్ తెలిపారు గురువారం నాడు ప్రొద్దుటూరులో స్థానిక కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ జిల్లా లో ప్రైవేటు,కార్పొరేటు విద్యా సంస్థల యాజమాన్యాలు అందులో పని చేస్తున్న అధ్యాపకులతో వెట్టిచాకిరి చేస్తించుకుంటున్నారని అన్నారు. శ్రమకు తగ్గ వేతనం లేక ప్రైవేటు ఉపాధ్యాయులు సతమతం అవుతున్నారని అన్నారు. యాజమాన్యాలు విద్యార్థుల తల్లిదండ్రుల వద్ద సంవత్సరానికి ఫీజులు వసూలు చేస్తూ ఉపాధ్యాయులకు మాత్రం 10 నెలల వేతనం ఇచ్చి సరిపెడులుతున్నారని,పాఠశాలలు,కళాశాలల విద్యార్థులకు ర్యాంకులు రావాలన్న,స్కూల్స్,కాలేజీలలో అడ్మిషన్ లు పెరగాలన్న కీలక భూమిక అందులో పని చేస్తున్న సిబ్బందిదే అన్నారు. కనీస సౌకర్యాలకు నోచుకోని జీవితాలు ప్రైవేటు విద్యాసంస్థల పనిచేస్తున్న ఉపాధ్యాయులు ది అన్నారు. కనీసం పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం అంటివి ఏవి లేకుండా ఉద్యోగ భద్రత కూడా లేకుండా సంవత్సరాల తరబడి పాఠశాల అభివృద్ధి కోసం పనిచేస్తూ ఉన్న వాళ్లకు గుర్తింపు లేదన్నారు. ప్రభుత్వాలు సైతం ప్రైవేటు ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తామని చెప్పిన వారిని ఎక్కడ పట్టించుకునే దాఖలాలు లేవన్నారు. రాష్ట్ర ప్రభుత్వమైన ప్రైవేటు ఉపాధ్యాయుల సమస్యల ఆలకించి వారికి తగిన గుర్తింపు ఇవ్వాలని కోరుతున్నామన్నారు. ఈ సమావేశంలో ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు మేరీ కుమార్,విశ్వనాథ్ లు పాల్గొన్నారు.

## కృష్ణారావుపేట గ్రామ ఆకుల.శివశంకర్ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో ప్రముఖులు





పాములపాడు ఏప్రిల్ 3 యువతరం న్యూస్: పాములపాడు మండలంలోని, కృష్ణారావు పేట గ్రామ ఆకుల.శివశంకర్ తండ్రి ఆకుల.సుంకన్న నూతన గృహప్రవేశ కార్యక్రమంలో జిల్లా సీనియర్ జన సైనికుడు జనసేన రాము, సబ్ డివిజనల్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్- ఎస్.షర్ఫుద్దీన్ అలి, మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి. అంకన్న, జనసేన నాయకుడు జి.సాయి కృష్ణ, బిజెపి నాయకుడు ఏ. రామకృష్ణ, తదితరులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆకుల.శివశంకర్ తండ్రి ఆకుల.సుంకన్న ను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, కష్టపడి సంపాదించి మంచి ఇండ్లు కట్టుకోవాలి, మరియు పెళ్లి చేసుకుని సుఖంగా ఉండాలని ఆశీర్వదించారు. ఈ లోకంలో యువత మంచి ప్రవర్తనతో పట్టుదల, కృషితో ఏదైనా సాధించి ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు ఆకుల.శివకుమార్ ఆకుల.శ్రీకాంత్, జనసేన కార్యకర్త బ్రహ్మయ్య, వైసిపి నాయకులు కేశవ గౌడ్, తదితరులు పాల్గొనడం జరిగింది.

## గొర్రెల కాపరుల సమస్యల పై కేంద్ర మంత్రి బఘేల్ కు వినతిపత్రం సమర్పించిన ఎం.పి బస్తిపాటి నాగరాజు



కర్నూలు రూరల్ ఏప్రిల్ 3 యువతరం న్యూస్: కేంద్ర మత్స్య, పశుసంవర్ధక మరియు పాడి పరిశ్రమ శాఖ సహాయ మంత్రి ఎస్.పి సింగ్ బఘేల్ ను కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు మర్యాద పూర్వకంగా కలిశారు. ఢిల్లీలోని బఘేల్ కార్యాలయంలో ఉమ్మడి కర్నూలు జిల్లా గొర్రెల పెంపకదారుల సహకార సంఘం అధ్యక్షుడు శ్రీనివాసులు మరియు సభ్యులు తో కలిసి ఆయనను కలిసిన ఎం.పి , శాలువతో సన్మానించి, భక్త కనకదాసు చిత్ర పటాన్ని అందజేశారు. అనంతరం ఉమ్మడి కర్నూలు జిల్లాలో గొర్రెల కాపరులు ఎదురుకొంటున్న సమస్యల పై చర్చించి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురువ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ మరియు జిల్లా కురువ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## కర్నూల్ ఇందిరా గాంధి నగర్ నందు గల పట్టణ నిరాశ్రయుల వసతి గృహాన్ని తనిఖీ చేసిన న్యాయమూర్తి



కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 3 యువతరం న్యూస్: జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి గురువారం ఇందిరా గాంధి నగర్ నందు గల పట్టణ నిరాశ్రయుల వసతి గృహాన్ని తనిఖీ చేశారు. కార్యాలయాలకు సంబందించిన రిజిస్టర్ లను మైంటైన్ చేయడం లేదని గుర్తించి అక్కడి నిర్వాహకురాలిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడ ఉండే ప్రతిఒక్కరిని వారికి అందించే భోజన వసతి సదుపాయాలను, వైద్య సదుపాయల గురించి అడుగగా అక్కడ ఉండే వారు జడ్జి కి అక్కడి సౌకర్యాలు బాగా లేవని తెలిపారు. వారికీ వుండే చట్ట పరమైన హక్కుల గురించి వివరించారు. అనంతరం జడ్జి సంబధిత అధికారులతో మాట్లాడి అక్కడి సౌకర్యాలను మెరుగు పరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ నిర్వాహకురాలు శకుంతల తదితరులు పాల్గొన్నారు.

## దేవనకొండ ను కరువు మండలంగా ప్రకటించి రైతులను ఆదుకోండి



### సిపిఎం జిల్లా సహాయ కార్యదర్శి వీరశేఖర్

దేవనకొండ ఏప్రిల్ 03 యువతరం న్యూస్: దేవనకొండ ను కరువు మండలంగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని సిపిఎం జిల్లా సహాయ కార్యదర్శి వీరశేఖర్ అన్నారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన కరువు మండలాల ప్రకటన అశాస్త్రీయంగా ఉందని దీనివల్ల చాలా మండలాలకు అన్యాయం జరిగిందన్నారు. గురువారం సిపిఎం ఆధ్వర్యంలో తాహసిల్దార్ కు రైతులతో కలిసి వినతిపత్రం ఇచ్చారు. వీరశేఖర్ మాట్లాడుతూ ఖరీఫ్ మరియు రభి సీజన్లో రైతాంగం తీవ్రంగా నష్టపోయిందని అకాల వర్షాలు తుఫాన్లు నేపథ్యంలో సరైన దిగుబడి రాక భారీగా మండల రైతాంగం నష్టానికి గురైందని పేర్కొన్నారు వేరుశనగ , మిరప,పప్పు సెనగ రైతులు కనీసం పెట్టుబడులు కూడా తిరిగిరాని పరిస్థితి నెలకొందని వేరుశనగ ఎకరాకు మూడు నాలుగు బస్తాలు మాత్రమే దిగుబడి వచ్చిందని పెట్టుబడి మాత్రం 40 వేలకు దాటిందని పేర్కొన్నారు మిర్చి రైతుని కదిలిస్తే కన్నీలేనని ఎంతో ఆశతో సాగుచేసిన మిరప దిగుబడిలో నష్టం అదేవిధంగా గిట్టుబాటు ధర లేక మిరప రైతు అప్పుల్లో కూరుకు పోయాడని పేర్కొన్నారు పప్పు శనగ పరిస్థితి అధ్వానంగా ఉందని నేపథ్యంలో మండలాన్ని కరువుగా ప్రకటించి ఎకరాకు 50 వేల పరిహారం ఇవ్వాలన్నారు. కరువు ప్రకటన లో ప్రభుత్వం పారదర్శకత పాటించాలని నిత్యం కరువు గురవుతున్న మండలాన్ని విస్మరించడం తగదని పక్కన ఉన్న పత్తికొండ, క్రిష్ణగిరిలో కరువు ఉండి దేవనకొండలో పరిస్థితి బాగా ఉందనడం అన్యాయమని వారన్నారు. మండలంలోని పైతట్టు గ్రామాలు వర్షాభావ పరిస్థితిలో తీవ్రంగా నష్టపోయిందని వారు పేర్కొన్నారు కావున మండలాన్ని కరువుగా ప్రకటించి రైతన్న ను ఆదుకోవాలని ,ఉపాధి కల్పించాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో నాయకులు ఈసుఫ్ భాషా, అశోక్, రైతులు బిఆర్ రంగన్న, చిన్నబండ్లి, సూరి, రామాంజనేయులు, రంగన్న,లక్ష్మన్న, ఆంజనేయులు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలందరికీ ఇండ్లు ,ఇంటి స్థలాలు ఇవ్వాలి

### ఏప్రిల్ 7, 8, 9 తేదీలలో జరిగే రిలే నిరాహార దీక్షలు జయప్రదం చేయండి

### గాలి చంద్ర సిపిఐ జిల్లా కార్యదర్శి




ఎర్రగుంట్ల ఏప్రిల్ 03 యువతరం న్యూస్: ఇళ్ళు లేని పేదలకు అర్హులైన ప్రతి ఒక్కరికి పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు , గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇండ్ల స్థలం మంజూరు చేసి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు ఇవ్వాలని,ఈనెల 7 8 9 తేదీలలో నిరాహార దీక్షలు చేపడుతున్నట్లు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర తెలిపారు. గురువారం స్థానిక సిపిఐ కార్యాలయంలో నియోజకవర్గ కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ ఇండ్లు లేని పేదలకు ఇంటి స్థలం , ఇంటి నిర్మాణం కోసం 5 లక్షల రూపాయలు కేటాయించాలన్నారు. ప్రభుత్వం టిడ్కో సంస్థ ద్వారా ఇండ్లు నిర్మాణం చేపట్టినా గత జగన్ ప్రభుత్వం వాటిని లబ్ధిదారులకు అందజేయలేదని ఇప్పటికైనా టీడ్కో ఇండ్లు లబ్ధిదారులకు అందజేసి ఇండ్లు లేని పేదలకు న్యాయం చేయాలన్నారు. ఇండ్లు ఇంటి స్థలాలు లేక చాలామంది పేదలు బాడుగ ఇండ్లలో ఉంటున్నారని అర్హులను గుర్తించి ఇండ్లు ఇంటి స్థలం మంజూరు చేయాలని ఇంటి నిర్మాణం కోసం 5 లక్షల రూపాయలు ప్రభుత్వం చెల్లించాలని వారు కోరారు. ప్రభుత్వం పట్టణ ప్రాంతాలలో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు ఇంటి స్థలాలు ఇచ్చేందుకు నిర్ణయించిందని, అయితే కొన్ని షరతులు ఉన్నాయని అర్హులైన పేదలందరికీ షరతులు లేకుండా ఇంటి స్థలం ఇల్లు మంజూరు చేయాలని వారు కోరారు. ఈ విషయంపై గత నెలలో అన్ని మండల రెవెన్యూ , జిల్లా కలెక్టర్ కు అర్జీలు సిపిఐ ఆధ్వర్యంలో అందజేశామని అర్జీలు అన్నింటినీ పరిశీలించి అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలం, ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ ఈనెల 7 8 9 తేదీలలో రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నామని అర్హులైన వారందరూ దీక్షలలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఎం వి.సుబ్బారెడ్డి,సహాయ కార్యదర్శి ఎం.ప్రసాదు , నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు మనోహర్ బాబు , నాగేంద్ర ప్రసాదు , లక్ష్మీనారాయణ, మధు తదితరులు పాల్గొన్నారు.

## పెనికలపాడు 1 రైతు సేవా కేంద్రం ను తనిఖీ చేసిన మండల వ్యవసాయ అధికారి

### ప్రతి రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య కొరకు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి

### యమ్.ఏ.ఓ మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి





ముద్దనూరు ఏప్రిల్ 03 యువతరం న్యూస్: ముద్దనూరు మండలంలోని పెనికలపాడు 1 రైతు సేవా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసినట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు రిజిస్ట్రేషన్ పక్రియ గురించి ,పురోగతి గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో మొత్తం 345 మందికి 268 మంది రైతులకు రిజిస్ట్రేషన్ పక్రియ పూర్తి అయ్యింది అని అన్నారు. ఇప్పటివరకు 77 శాతం పూర్తి అయ్యిందని,మిగిలిన రైతులకు కూడా తెలిపి వారికి కూడా రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలి అని సిబ్బందికి సూచించారు. సొంత పొలము కలిగిన ప్రతి రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య పొందడం తప్పనిసరి అన్నారు. దూర ప్రాంతాలలో ఉన్న రైతులు సిబ్బందిని చరవాణి ద్వారా సంప్రదించి ఓటిపి లు తెలిపి రిజిస్ట్రేషన్ పక్రియ పూర్తి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ విఎఏ ఐ.సుచరిత మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఎదురుపాడు గ్రామంలో ఈనెల 9 తేదీ అంతర్ రాష్ట్ర స్థాయి బండలాగుడు పోటీలు



కొత్తపల్లి ఏప్రిల్ 3 యువతరం న్యూస్: శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా కొత్తపల్లి మండల పరిధిలోని ఎదురుపాడు గ్రామంలో గ్రామ పెద్దలు,కమిటీ మెంబర్ ల ఆధ్వర్యంలో ఏప్రిల్ 9వ తేదిన బుధవారం అంతర్ రాష్ట్ర స్థాయి బండలాగుడు(6.6 పండ్లలోపు) పోటీలు నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు గురువారం ప్రకటనలో తెలిపారు. ఈ పందెంలో పాల్గొనువారు 9 వ తేది బుధవారం ఉదయం6.30 గంటలలోపు రూ.600 ప్రవేశ రుసుము చెల్లించి వారి పేర్లను నమోదు చేసుకోవాలని వివరించారు. ఈ పందెంలో గెలుపొంది వృషభాలకు మొదటి బహుమతి రూ.40వేలు, రెండవది రూ.30వేలు, మూడవది రూ.20వేలు, నాల్గవది రూ.15వేలు, ఐదవది రూ.10వేలు, ఆరవది రూ.5వేలు, ఏడవవది రూ.3వేలు, ఎనిదవది రూ.3 వేలు ఉంటాయని తెలిపారు. పూర్తి సమాచారం కోసం 9885036724,9052059489,9492403152, 8985396580 నెంబర్లను సంప్రదించగలరు.

## 36 వ రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన శాసన సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వరాజు







జి మాడుగుల ఏప్రిల్ 3 యువతరం న్యూస్: ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్య దైవం పాడేరులో వెలసిన శ్రీ మోదకొండమ్మ అమ్మవారు ఉత్సవాలు మే ,11,12,13 మూడు రోజులు పాటు జరగబోయే పండగ సందర్భంగా 36 వ రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించనున్నారు. ఈ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిలుగా శాసన సభ్యులు మరియు ఆలయ కమిటీ చైర్మన్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు మరియు అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ రిబ్బన్ కట్ చేసి జాతీయ గీతం పాడి ఇరు జట్లు క్రీడాకారులతో పరిచయం చేసుకుంటూ టాస్ వేసి ప్రారంభించారు. శాసన సభ్యులు క్రీడను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ టోర్నమెంట్ లో 72 టీమ్ లు పాల్గొనున్నాయి ప్రతి ఒక్క టీమ్ సభ్యులు షూ, ప్యాడ్స్ ,హెల్మెట్ వంటి పరికరాలు ధరించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు, అలాగే ఎటువంటి ఆటంకాలు కలగకుండా టోర్నమెంట్ నిర్వాహకులకు ప్రతి ఒక్కరూ సహకరించాలి అలాగే ఈ యొక్క టోర్నమెంట్ ఎన్నడు లేని విధంగా మొట్టమొదటి సారి మొదటి విజేతలకు బహుమతి నగదు లక్ష ఇరవై వేల రూపాయలు తో పాటు సీల్డ్ .రెండవ విజేతలకు 60 వేల రూపాయలు నగదు తో పాటు సీల్డ్.అలాగే మరెన్నో బహుమతులు ప్రధానం చెయ్యనున్నారు అని అన్నారు. ఈ టోర్నమెంట్ ప్రైజ్ మని చూసి టోర్నమెంట్ నిర్వాహకులకు జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సీధరి మంగ్లన్న దొరా,మండల పార్టీ అధ్యక్షులు సీధరి రాంబాబు, ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షులు కొట్టగుల్లి సుబ్బారావు, వైస్ ఎంపీపీ కుంతూరు కనకాలమ్మ, ఉత్సవ కమిటీ సభ్యులు ప్రశాంత్, కూడా సురేష్ కుమార్,కెజియా రాణి, లకే రత్నబాయి, సర్పంచ్ లు గబ్బడి చిట్టి బాబు, నీలకంఠం, కుర్రబోయినా సన్నిబాబు, వంతాల రాంబాబు, ఎంపీటీసీ లు నరసింహమూర్తి, గిడ్డి విజయలక్ష్మి, దూసురు సన్యాసయ్య,మాజీ పి ఎ సి ఎస్ చైర్మన్ లకే రామ సత్యవతి,మాజీ సర్పంచ్ లు సరభ సూర్యనారాయణ, మినుముల కన్న పాత్రుడు, నాయకులు నరేష్, కూడా సుబ్రమణ్యం, తడబారికి సురేష్ కుమార్,ఈశ్వర్ రావు, కిల్లు క్రిష్ణ రావు, ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## మా గ్రామానికి మంచినీరు కొరత తీర్చిన ప్రభుత్వ అధికారులకు జోహార్లు అంటున్న తాటిపాలెం గ్రామస్తులు






జి మాడుగుల ఏప్రిల్ 3 యువతరం న్యూస్: అల్లూరి సీతారామరాజు జిల్లా జి మాడుగుల మండలం వంజరి పంచాయితీ కి చెందిన తాటిపాలెం గ్రామంలో గత కొన్నేలుగా మంచినీరు సమస్య విషయమై తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం అంటు గ్రామస్తులంతా ఏకంగా మాట్లాడుకుని అధికారులకు శుక్రవారం రోజు జరిగే గ్రీవెన్స్ లో తమ గ్రామంలో మంచి నీరు సమస్యను దరఖాస్తు రూపంలో తెలియ పరచగా వెంటనే కలెక్టర్ పివో స్పందించి జల జీవనం పథకం ద్వారా ఏడు లక్షలు 50 వేలు రూపాయలు గ్రాంట్ ను మంజూరు చేసి భవిష్యత్తులో ఏమాత్రం మంచినీరు సమస్య గ్రామస్తులు ఎదురు కొనని విధంగా ముందు జాగ్రత్తతో బోర్ కొట్టి ఎలక్ట్రిషన్ మోటార్ ను పెట్టి వాటర్ ట్యాంక్ ను నిర్మించి ఊట నుండి వస్తున్న వాటర్ పైపులు మరమ్మతులు చేసి బోర్ పైపు నుంచి వచ్చే నీరును ఊట నుండి తీసుకొచ్చిన పైపు నీరును ట్యాంక్ లో కలెక్షన్ ఇచ్చిఇంటింటికి కొళాయి లను నిర్మించి ఇవ్వాలని ఏఈ, డి ఈ, లకు ఆదేశాలు జారీ చేయడంతో.మా గ్రామానికి మంచినీరు సమస్యను తీరింది అని గ్రామస్తులు గ్రామస్తులు చెప్పుకొచ్చారు. గ్రామస్తులు కోరిక మేరకు త్రాగునీరు సమస్యను తీరేలా కృషి చేసిన ఏఈ,డి ఈ, కాంట్రాక్టర్ లను తాటిపాలెం గ్రామస్తులుఎంతో అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. మా గ్రామ సమస్య గోడు వినిమా సమస్యను వెంటనే స్పందించి మా గ్రామ నీటి సమస్యను తీరేలా కృషి చేయాలని ప్రభుత్వనికి అధికారులు కు ఆదేశాలు జారీ చేసిన కలెక్టర్ దినేష్ కుమార్ పివో కు నాయకులకు ప్రభుత్వనికి మా హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నా మంటూతాటిపాలెం గ్రామ యువత స్త్రీలు పురుషులు గ్రామ పెద్దలు అన్నారు.

## ప్రైవేటు ఆసుపత్రులు వివరాలను 10 రోజుల్లో పంపాలి

### ఏప్రిల్ 10 వరకు స్వచ్ఛ సర్వేక్షన్ ఫీడ్‌బ్యాక్ గడువు పొడిగింపు

### నగరపాలక ప్రజారోగ్య అధికారి డాక్టర్ కే.విశ్వేశ్వర్ రెడ్డి వెల్లడి



కర్నూల్ మున్సిపాలిటీ ఏప్రిల్ 3 యువతరం న్యూస్: నగరంలో ప్రైవేటు ఆసుపత్రుల్లో సంభవించిన జననాలు, మరణాల వివరాలను పది రోజుల్లోగా నగరపాలక సంస్థకు పంపాలని నగరపాలక సంస్థ ప్రజారోగ్య అధికారి డాక్టర్ కే.విశ్వేశ్వర్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో కోరారు. వివరాలను పంపడంలో జాప్యం చేస్తే ఒక్కొక్క జననము, మరణము మీద రూ.2 వేల రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని, ఆ రుసుమును సంబంధిత ఆసుపత్రి యాజమాన్యమే భరించాల్సి ఉంటుందన్నారు. ఒకవేళ ఆ రుసుమును యాజమాన్యం ప్రజల నుండి వసూలు చేసినట్లు తమ దృష్టికి వస్తే, ఆ ఆసుపత్రి సీజ్ చేయాలని జిల్లా కలెక్టర్, డిఎంహెచ్ఓలకు సిఫార్సు చేయడం జరుగుతుందని ప్రజారోగ్య అధికారి హెచ్చరించారు .స్వచ్ఛ సర్వేక్షన్ ఫీడ్‌బ్యాక్ ఏప్రిల్ 10 వరకు పొడిగింపు.దేశవ్యాప్తంగా నగరాల్లో, పట్టణాల్లో స్వచ్ఛత పనులపై అభిప్రాయాలను సేకరించేందుకు చేపట్టిన స్వచ్ఛ సర్వేక్షన్ సిటిజన్ ఫీడ్ గడువును ఏప్రిల్ 10 వరకు కేంద్ర ప్రభుత్వం పొడిగించిందని ప్రజారోగ్య అధికారి తెలిపారు. ఇంకా ఫీడ్‌బ్యాక్ ఇవ్వని పౌరులు తక్షణమే ఈ లింకు ద్వారా అభిప్రాయాలను తెలిపి, నగరాన్ని జాతీయస్థాయిలో అగ్రస్థానంలో నిలబెట్టేందుకు సహకరించాలని ప్రజారోగ్య అధికారి కోరారు.

## రీ-సర్వేతో భూ సమస్యలకు పరిష్కారం

### మాచాపురం లో రీ సర్వే గ్రామసభ,అవగాహన ర్యాలీ

### రైతులు అందుబాటులో ఉండి వినియోగించుకోవాలి




దేవనకొండ ఏప్రిల్ 3 యువతరం న్యూస్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూ సర్వేతో గ్రామాలలో ఎన్నో దశాబ్దాల నుంచి ఉన్న భూ సమస్యలు పరిష్కారం అవుతాయని రైతులు దగ్గరుండి తమ భూములను సర్వే చేయించుకోవాలని పత్తికొండ అర్డీవో భరత్ నాయక్, తహసిల్దార్ ప్రసాద్ రాజ్ పేర్కొన్నారు. గురువారం దేవనకొండ మండలంలోని మాచాపురం లో భూ సర్వేపై రైతులకు అవగాహన ర్యాలీ, గ్రామసభ నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలో రైతులతో కలిసి అధికారులు పర్యటించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులకు రెవెన్యూ సమస్యలు అధికంగా ఉన్నాయని వాటి పరిష్కారానికి ఈ భూ సర్వే ఎంతో ఉపయెగపడతుందన్నారు. రైతులందరు సర్వే టీంలు కొలతలు వేసే రోజు పొలాలకు వెళ్లి తమ వద్ద ఉన్న పట్టాదారు పాసు పుస్తకాలు, డ్యాక్‌మెంట్లు, రిజిస్ట్రేషన్ పత్రాలు అధికారులకు చూపించాలన్నారు. ఎన్నో ఏళ్ల నుంచి భూ సర్వే లేక రైతుల భూములు రికార్డులో నమోదు కాక పోవడంతో రైతులు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారన్నారు. వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్వరిత గతిన సర్వే పూర్తి చేయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ అమీనా బేగం, రెవెన్యూ ఇన్స్పెక్టర్ విజయ్ భాస్కర్, వి ఆర్ వో ఆనంద్, చంద్ర మదునవతి, సర్వేయర్ అశ్వత్ వసుందర, ఏఎన్ఎం రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం కార్యక్రమాన్ని ప్రారంభించిన మండల నాయకులు



ములుగు ప్రతినిధి ఏప్రిల్ 3 యువతరం న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో మన సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మక చేపట్టినటువంటి సన్న బియ్యం పథకం వెంకటాపురం మండలో వి ఆర్ కె పురం పంచాయతీలోని చొక్కాల గ్రామంలో రేషన్ షాప్ వద్ద సన్న బియ్యం కార్యక్రమం చేపట్టడం జరిగింది, ప్రతి పేదవాడి కి సన్న బియ్యం ఇవ్వాలనేదే సర్కార్ లక్ష్యం,ప్రతి పేదవాడు ఇది ఒక చరిత్రత్మక పథకంగా అభివందిస్తున్నారు, ఆనందాలు వెదవెళుతున్నారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్, బ్లాక్ అధ్యక్షుడు చిడం సాంబశివరావు, మాజీ జెడ్పిటిసి పాయం రమణ, బాలసాని వేణు, దర్ర రవి, మురళి, ఆంజనేయులు, రమేష్, గంగయ్య, రామకృష్ణ, నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## శ్రీ శ్రీ కళావేదిక 147వ ఉగాది జాతీయ శతాధిక కవి సమ్మేళనం బ్రోచర్ ను ఆవిష్కరించిన అంతర్జాతీయ సాహిత్య సంస్థ శ్రీ శ్రీ కళావేదిక సీ.ఈ.వో డాక్టర్ కత్తి మండ ప్రతాప్




అమలాపురం ప్రతినిధి ఏప్రిల్ 3 యువతరం న్యూస్: తెలుగు భాష తెలుగు సంస్కృతి తెలుగు వైభవం తెలుగు సాహిత్యం తెలుగు కథలు కోసం నిరంతరం కృషి చేస్తున్న అంతర్జాతీయ సాహిత్య సంస్థ శ్రీ శ్రీ కళావేదిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా శాఖ కోనసీమ రచయితలసంఘం , జిల్లా రచయితల సంఘం అంతర్జాతీయ శ్రీశ్రీ కళావేదిక సీ.ఈ.వో డాక్టర్ కత్తిమండ ప్రతాప్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 13వ తేదీ ఆదివారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు అమలాపురంలో ఉగాది 147వ జాతీయ శతాధిక కవి సమ్మేళనం, కోనసీమ కవిత్వోత్సవం అమలాపురం శ్రీకళా గ్రాండ్ రెసిడెన్సి ఎసి హాల్లో ఉదయం నుండి సాయంత్రం వరకు జరుగుతున్న నేపథ్యంలో ఈ రోజున అమలాపురంలో కూచిమంచి వారి అగ్రహారంలో గల సాయి సంజీవిని ఆసుపత్రి ఆడిటోరియంలో కార్యక్రమానికి సంబంధించిన బ్రోచర్ ను అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ శ్రీ శ్రీ కళావేదిక సీ.ఈ.వో డాక్టర్ కత్తిమండ ప్రతాప్ ఆవిష్కరించారు. తెలుగు సాహిత్య, కళా, నాటక రంగాలకు అంతర్జాతీయ శ్రీశ్రీ కళావేదిక సీ.ఈ.వో డాక్టర్ కత్తిమండ ప్రతాప్ చేస్తున్న కళాసేవలను శ్రీశ్రీ కళావేదిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా శాఖ గౌరవ అధ్యక్షులు ,మున్సిపల్ వైస్ చైర్మన్ రుద్రరాజు వెంకటరాజు నాని రాజు కొనియాడారు. తెలుగు జాతి గర్వపడేలా తెలుగు సాహిత్య చరిత్రలో సాంస్కృతిక కళా రంగ వైభవానికి ఊపిరి పోస్తున్న డాక్టర్ కత్తి మండ ప్రతాప్ తెలుగు సాహిత్యానికి శిఖరం లాంటి వారని నాని రాజు అన్నారు.జిల్లా స్థాయిలో నిరంతరం సాహితీ కార్యక్రమాలు చేస్తున్న జిల్లా శ్రీ శ్రీ కళావేదిక కన్వీనర్ డాక్టర్ బి వి.వి. సత్యనారాయణ ,జిల్లా అధ్యక్షులు డాక్టర్ నల్లా నరసింహమూర్తి , జాతీయ కమిటీ కార్యదర్శి మాకే బాలార్జున సత్యనారాయణ, కదలి సత్యనారాయణ ల సేవలను ఆయన ప్రశంసించారు.ఈ సందర్భంగా జరిగిన సభకు నాని రాజు అధ్యక్షత వహించారు. కవులు, కళాకారులు, సాహితీవేత్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఉగాది సాహిత్య సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# విజిబుల్ పోలీసింగ్ తో ప్రజల భద్రతకు భరోసా




కర్నూలు క్రైమ్ ఏప్రిల్ 3 యువతరం న్యూస్: విజిబుల్ పోలీసింగ్ ను మరింత బలోపేతం చేయాలని జిల్లా పోలీసులకు కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశించారు.జిల్లా ఎస్పీ ఆదేశాలతో జిల్లాలో విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా పోలీసు అధికారులు వాహనాల తనిఖీలు నిర్వహించారు.అనుమానితులను విచారించారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు అవగాహన కల్పించారు.వాహనాల తనిఖీలు చేపట్టి రోడ్డు భద్రత పై అవగాహన కల్పించారు. ద్విచక్రవాహనం నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. కార్ల డ్రైవర్లు సీటు బెల్టు వేసుకోవాలన్నారు. సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకన్ డ్రైవింగులకు దూరంగా ఉండాలన్నారు. పరిమితికి మించి ప్రయాణీకులను ఆటోలలో తరలిస్తే చర్యలు తప్పవని సూచించారు. రహదారి భద్రత నియమాల ఉల్లంఘనలపై పోలీసులు చర్యలు చేపట్టారు.

## వినియోగదారుల విద్యుత్ బిల్లుల భారాన్ని తగ్గించండి

### విద్యుత్ సబ్ స్టేషన్ల స్థల సేకరణ ప్రతిపాదనలు సిద్ధం చేయండి

### జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా

## పీఎం సూర్య ఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోండి.




నంద్యాల కలెక్టరేట్ ఏప్రిల్ 03 యువతరం న్యూస్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం సూర్య ఘర్ పథకాన్ని ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకునేలా విస్తృత ప్రచారం కల్పించి ప్రజలలో అవగాహన తీసుకురావాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి విద్యుత్ అధికారులు, వెండర్లను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో పీఎం సూర్య ఘర్, కుసుమ్ పథక అమలుపై జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ తో కలిసి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ వినియోగదారుల విద్యుత్ బిల్లుల భారాన్ని తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం సూర్య ఘర్ పథకాన్ని ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకునేలా విస్తృత ప్రచారం నిర్వహించి ప్రజలలో అవగాహన తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఇప్పటివరకు 87,632 మంది ఎస్సీ, ఎస్టీ వినియోగదారులు సూర్య ఘర్ సోలార్ ప్యానల్ కనెక్షన్ల కోసం పేర్లు నమోదు చేయించుకున్నారన్నారు. పీఎం సూర్య ఘర్ సంబంధించి ప్రతి నియోజకవర్గంలో పదివేల ఇళ్లపై సోలార్ ఫలకలు ఏర్పాటు చేసేలా లక్ష్యాన్ని నిర్దేశించారని కేటాయించిన లక్ష్యాన్ని అధిగమించి లక్ష గృహాలకు సోలార్ ప్యానల్ ఏర్పాటు చేసేందుకు ప్రణాళికల సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఒక కిలో వాట్ యూనిట్ ఏర్పాటు చేసుకుంటే 30 వేలు, రెండు కిలో వాట్ లకు 60 వేలు, మూడు కిలోమీటర్ యూనిట్లకు 78 వేల రూపాయల వరకు సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందన్నారు. మిగిలిన మొత్తాన్ని బ్యాంకుల నుండి రుణం సదుపాయం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ప్రతి ఇంటింటికి వెళ్లి వినియోగదారులకు వివరించేలా సచివాలయ ఎనర్జీ అసిస్టెంట్లను ఆదేశించాలని విద్యుత్ ఈఈ, డిఈలను కలెక్టర్ సూచించారు. సోలార్ ప్యానల్ నుండి ఉత్పత్తి అయ్యే విద్యుత్తును పవర్ గ్రిడ్ కు పంపించి గ్రిడ్ ద్వారా విద్యుత్ సరఫరా అందించే విషయాన్ని కూడ వినియోగదారులకు స్పష్టంగా అర్థమయ్యేలా అవగాహన కల్పించాలన్నారు. మండలాలో స్థానికంగా ఉన్న వెండర్లను గుర్తించి ఆయా ప్రాంతాలను కేటాయించాలని కలెక్టర్ సూచించారు. నమోదు చేసుకున్న వినియోగదారులకు ఆలస్యం లేకుండా త్వరితగతిన ఆమోదించి సోలార్ ప్యానల్ ఏర్పాటుకు వెండర్లు చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకు సంబంధించిన ప్యానెల్ లను చెన్నై, బెంగళూరు, హైదరాబాదులో నుండి ముందుగానే తెప్పించుకోవాలని వెండర్లకు కలెక్టర్ సూచించారు.పీఎం కుసుం పథకం కింద జిల్లాలో 130 విద్యుత్ సబ్ స్టేషనులకు అవసరమైన స్థలాల సేకరణకు ప్రతిపాదనలు ఇవ్వాలని కలెక్టర్ విద్యుత్ అధికారులను ఆదేశించారు. మిడుతూరు మండలం కడుమూరు గ్రామంలో 143 ఎకరాల స్థలాలను స్వాధీనం చేసుకోవాలన్నారు. అలాగే కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్లకు గుర్తించిన మూడువేల ఎకరాలను కూడా విద్యుత్ సబ్ స్టేషన్ల ఏర్పాటుకు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు.



ఈ సమావేశంలో ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ సుధాకర్ కుమార్, ఈఈ టెక్నికల్ నాగేశ్వరరావు, నంద్యాల ఈఈ శ్రీనివాసులరెడ్డి, డోను ఈ ఈ కమలాకర్ రావు, ఎల్డిఎం రవీంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో మహిళలకు రోజు రోజుకు రక్షణ లేకుండా పోతుంది




## ఏపీ మహిళా సమాఖ్య

కర్నూలు టౌన్ ఏప్రిల్ 3 యువతరం న్యూస్: దేశంలో , రాష్ట్రంలో మహిళలకి రోజు రోజుకి రక్షణ లేకుండా పోతుందని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి శ్రావణి, నగర అధ్యక్ష కార్యదర్శులు నాగేంద్రమ్మ భారతీ లు పేర్కొన్నారు గురువారం నాడు స్థానిక సీఆర్ భవన్ నందు జరిగిన విలేకరుల సమావేశంలో శ్రావణి, నాగేంద్రమ్మ, భారతి మాట్లాడుతూ అర్ధరాత్రి మహిళలు నడిరోడ్డుపై స్వేచ్ఛగా నడిచినప్పుడే దేశానికి నిజమైన స్వాతంత్రం అని జాతిపిత మహాత్మా గాంధీ పేర్కొంటే నేడు అర్ధరాత్రి రోడ్డుపైన నడవడం ఏమిటో కానీ పట్టపగులైన ఇంట్లో ఉన్న, బడిలో ఉన్న , గుడిలో ఉన్న మహిళలకు రక్షణ లేకుండా పోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు మూడు రోజుల కిందట నాగర్ కర్నూలు జిల్లా ఉరకొండ పేటలో దైవ దర్శనానికి వెళ్లిన ఒక వివాహిత మహిళను ఆరు మంది దుండగులు మద్యం మత్తులో విచక్షణ రహితంగా సామూహిక అత్యాచారం చేయడమే కాకుండా అనేక చిత్రహింసలకు గురిచేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని వారి డిమాండ్ చేశారు. హిందూ సాంప్రదాయాలకు నిలయమైన దేవాలయాల్లోని ఇలాంటి సంఘటనలు జరుగుతా ఉంటే పోలీసులు ,నిగ వ్యవస్థ ఏం చేస్తుందని? వారు ప్రశ్నించారు ఉరవకొండ పేట నిందితులను బహిరంగంగా శిక్షించాలని ,అదేవిధంగా విశాఖపట్నంలో ప్రేమోన్మాది నవీన్ అనే దుర్మార్గడు తన ప్రేమను తిరస్కరించిందని డిగ్రీ చదివే అమ్మాయి పైన విచక్షణారహితంగా దాడి చేయగా కొన ప్రాణాలతో కొట్టుమిట్టాడుతుందని తన కూతురిపై దాడిని ఆపడానికి వచ్చిన అమ్మాయి తల్లి మృత్యువాత పడిందని ఇలాంటి దుర్మార్గులకి ఎంతమంది అమ్మాయిలు మహిళలు బలి కావాలని వారు ప్రశ్నించారు. అమ్మాయిల పై అత్యాచార సంఘటనలు జరిగినప్పుడు హడావిడి చేసే పోలీసులు ప్రభుత్వాలు నిందితులకు శిక్ష వేయడంలో సత్వర చొరవ చెప్పకపోవడంతో ఇలాంటి సంఘటనలో పున:రావతం అవుతూ మానవ మృగాల చేతిలో మహిళలు అర్ధాంతరంగా చనిపోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు సంఘటన జరిగినప్పుడు స్పందించడం కాకుండా ఇలాంటి సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలుగా నిఘా వ్యవస్థను పటిష్టం చేయడంతో పాటు మహిళలపై అత్యాచారాలు చేసిన దాడులు చేసిన మరణశిక్ష తప్పదు అనే విధంగా చట్టాలు తీసుకురావాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, విశాఖపట్నం సంఘటన పైన రాష్ట్ర హోంశాఖ మంత్రి స్పందించి విద్యార్థికి మెరుగైన వైద్యం అందించడమే కాకుండా నిందితుడికి ప్రాథమిక విచారణ పూర్తి అయిన వెంటనే కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. పక్షంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మహిళల రక్షణ కోసం ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు.

# వక్స్ బిల్లులను రాజ్యాంగ ప్రాథమిక స్వరూపం పై దాడిగా అభివర్ణిస్తున్నాం

## కాంగ్రెస్ మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్




కర్నూలు క్రీడలు ఏప్రిల్ 3 యువతరం న్యూస్: వక్స్ బిల్లులను రాజ్యాంగ ప్రాథమిక స్వరూపంపై దాడిగా అభివర్ణిస్తున్నామని మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్ అభిప్రాయపడ్డారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో కాజా హుస్సేన్ మాట్లాడుతూ రాజ్యాంగాన్ని నీరు కార్చే ప్రయత్నమని, మైనార్టీలను అప్రతిష్టపాలు చేయడం. సమాజాన్ని విభజించడం. ముస్లిం హక్కులను హరించడం. వక్స్ కు ఒక ముస్లిం ఆస్తిని విరాళం ఇవ్వాలంటే కనీసం ఐదేళ్లు ముస్లిం మతాన్ని ఆచరించినట్లు ధృవీకరించాలి అనడం అత్యంత దారుణం. మత సామరస్యాన్ని దెబ్బతీసి ఎన్నికల్లో బిజెపి లబ్ధి పొందేలా చేయడమే బిల్లు లక్షమని తెలుస్తుందనీ. ఈ బిల్లు రాజ్యాంగ విరుద్ధమని ఆర్టికల్ 1425 ని ఉల్లంఘిస్తుందని తెలుస్తుంది. బిజెపి ఎంపీ అనురాగ్ ఠాకూర్ మా కాంగ్రెస్ నాయకుల పట్ల మా జాతీయ అధ్యక్షులైన మల్లికార్జున్ కర్గేని వక్ఫ బోర్డ్ భూముల విషయంలో అసత్యమైన ఆరోపణలు చేశారు. దానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్. మన దేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత మొదటి సారిగా 1954 లో ఈ వక్ఫ చట్టాన్ని అప్పటి ప్రభుత్వం తెచ్చింది. ఆ తరువాత పలుమార్లు ప్రభుత్వం ఆ చట్టాన్ని సవరించింది. ఇందులో భాగంగా 1995లో ఈ వక్ఫ చట్టాన్ని తొలిసారిగా సవరించిన సర్కార్ మారింది మరిన్ని అధికారాలను కట్టబెట్టింది. 2013 లో కాంగ్రెస్ హయాంలో యుపిఏ 2 ప్రభుత్వం మరోసారి సవరించింది. ప్రస్తుతం దేశంలో 30 వరకు వక్ఫ సంస్థలు ఉన్నాయి. చట్టంలో ఏముంది ఇండియన్ ఆర్మీ, ఇండియన్ రైల్వే తర్వాత మన దేశంలో అతి ఎక్కువగా భూములు వక్స్ బోర్డ్ కు ఉన్నాయని కేంద్రం చెప్పింది ఇది 2009లో ఎక్కురయ్యాని (ఆస్తులు) ముసాయిద బిల్లులో కేంద్రం పేర్కొంది. వక్ఫ నుండి వచ్చే ఆదాయం సాధారణంగా విద్యాసంస్థలు స్మశాన వాటికలు ముసీదులు ఆశ్రయ గృహాలకు నిధులు సమకూరుస్తుంది. సమాజానికి సేవ చేసే దాన్ని ఉపయోగించ బడ్డాయనీ ఖాజా హుస్సేన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ ఎన్ సి బజారన్న, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, మాజీ డిసిసి ప్రధాన కార్యదర్శులు రియాజ్ అహ్మద్, సయ్యద్ నవీద్, మాజీ ఎస్సీ సెల్ చైర్మన్ ఈ లాజరస్, మాజీ డిసిసి కార్యదర్శి అబ్దుల్ హై, ఐ ఎన్ టి యు సి ఆర్ ప్రతాప్, మైనార్టీ సెల్ నాయకులు వసీం మొదలగు వారు పాల్గొన్నారు.


## శ్రీ శ్రీ కళా వేదిక ఆధ్వర్యంలో ఏలూరులో మే 10 ,11 తేదీలలో ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలు కన్వీనర్ గా డాక్టర్ టి.పార్ధసారధి



అమలాపురం ప్రతినిధి ఏప్రిల్ 3 యువతరం న్యూస్: అంతర్జాతీయ సాహిత్య ,సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ శ్రీ శ్రీ కళావేదిక సీఈవో డాక్టర్ కత్తిమండ ప్రతాప్ ఆధ్వర్యంలో ఏలూరు జిల్లాలో అత్యంత ప్రతిష్టాత్మకంగా మె నెల 10 మరియు 11 తేదీలలో రెండు రోజులపాటు నిర్వహించనున్న " ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలు "శ్రీ శ్రీ కళావేదిక సాహితీ పట్టాభిషేక మహోత్సవాలు కార్యక్రమం ప్రోగ్రాం కన్వీనర్ గా ఏలూరు జిల్లా కొయ్యలగూడెం కు చెందిన ప్రముఖ రచయిత , సాహితీవేత్త డాక్టర్ టి. పార్ధసారధి ఈ రోజున నియమితులయ్యారు. ఈ మేరకు శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ సి.ఈ.ఓ కత్తిమండ ప్రతాప్ నుండి నియామక ఉత్తర్వు లేఖను పార్ధసారథి అందుకున్నారు. తెలుగు సాహిత్యం, తెలుగు కళలు, తెలుగు భాష ,తెలుగు సంస్కృతి, పరిరక్షణలో భాగంగా సుమారు 2000 మంది కవులు, కళాకారులతో ఏలూరు జిల్లాలోని మహాలక్ష్మి గోపాలస్వామి కళ్యాణమండపం సెంట్రల్ ఏసి నందు ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పార్థసారథి అమలాపురంలో గురువారం ఉదయం చెప్పారు . ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి కవులకు కళాకారులకు నమోదు ప్రక్రియ ఆన్లైన్లో కొనసాగుతుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమం సాహిత్య,సాంస్కృతిక చరిత్రలో పలు వరల్డ్ రికార్డులను కైవసం చేసుకోనున్నదన్నారు. హాజరయ్యే కవులు కళాకారు లందరూ ముందుగా పేర్లు ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని పార్ధసారథి కోరారు . ప్రపంచ సాహితీ సంబరాలు ప్రోగ్రాం కన్వీనర్ గా నియమితులైన పార్ధసారధిని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జిల్లా శ్రీ శ్రీ కళావేదిక గౌరవ అధ్యక్షులు, మున్సిపల్ వైస్ చైర్మన్ రుద్రరాజు నాని రాజు ,జిల్లా అధ్యక్షులు డాక్టర్ నల్లా నరసింహామూర్తి ,జిల్లా కన్వీనర్ డాక్టర్ బి వి .వి.సత్యనారాయణ జాతీయ కమిటీ కార్యదర్శి మాకే బాలార్జున సత్యనారాయణ, సభ్యుడు కడలి సత్యనారాయణ , సభ్యురాలు ఆకోండి ధన్వంతరి పలువురు అభినందించారు.

## పరిశుభ్రం.. ఆరోగ్యకరం!

నేటితరం మహిళలు నవ్యతకు పెద్దపీట వేస్తున్నారు. కాలి చెప్పులు మొదలుకొని.. కళ్ల కాటుక వరకూ అన్నీ ఆధునికంగా ఉండాలని కోరుకుంటున్నారు. ఆధునిక వస్తువులతో అనేక ప్రయోజనాలు పొందుతున్నా.. కొన్ని విషయాల్లో మాత్రం పాతకాలపు పద్ధతులనే పాటిస్తున్నారు. ముఖ్యంగా, నెలసరి సమయంలో ఉపయోగించే 'మెన్స్ట్రువల్ కప్' విషయంలో.. భారతీయ మహిళలు ఇప్పటికీ అపనమ్మకంతోనే ఉన్నారట. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ (ఐఐఎం) లక్నో.. ఇటీవల నిర్వహించిన ఒక అధ్యయనం ఈ విషయాన్ని వెల్లడించింది. ఈ క్రమంలో ఆరోగ్యంతోపాటు పర్యావరణానికీ అనుకూలంగా ఉండే 'మెన్స్ట్రువల్ కప్' వాడకం పెంచేలా మహిళలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉన్నదని గైనకాలజిస్టులు చెబుతున్నారు.



పునర్వినియోగించే అవకాశమున్న ఈ సిలికాన్ కప్‌లను.. సాధారణ ప్యాడ్‌ల కన్నా ఎక్కువ సమయం ఉపయోగించొచ్చు.రోజూ ఆరు నుంచి ఎనిమిది గంటల వరకూ వాడుకోవచ్చు. రక్తస్రావం తక్కువగా ఉన్నట్టయితే.. 12 గంటల వరకూ మార్చకున్నా ఫర్వాలేదని గైనకాలజిస్టులు అంటున్నారు. దీర్ఘకాలంలో వాడే సాధారణ ప్యాడ్‌లకన్నా.. ఇది ఎంతో చవకైనది కూడా. వీటిని తరచుగా మార్చాల్సిన అవసరం ఉండదు. అంతేకాకుండా.. ప్యాడ్ వల్ల వచ్చే అలర్జీలు, ఇన్ఫెక్షన్లు రాకుండా ఉంటాయి. అయితే, ఈ 'మెన్స్ట్రువల్ కప్' మొదటిసారి ఉపయోగించేవారికి కాస్త అసౌకర్యంగా ఉంటుంది. వాటిని శుభ్రం చేయడం కూడా చిరాకుగా అనిపిస్తుంది. కానీ, ఇవి మహిళల ఆరోగ్యానికి, పరిశుభ్రతకు ఎంతో ఉపయోగపడతాయని పలు అధ్యయనాలు వెల్లడించాయి. అయితే.. 'మెన్స్ట్రువల్ కప్' ఎంచుకునే విషయంలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. మహిళలకు సరిపడే రకాలనే ఎంచుకోవాలి. వాటిని సురక్షితంగా అమర్చుకోవడం కూడా చాలా ముఖ్యమైన విషయం.

## మూత్రంలో రక్తం వస్తే కిడ్నీల్లో ఫిల్టర్లు దెబ్బతిన్నట్లేనా

కిడ్నీలు.. మన శరీరంలోని విషతుల్యమైన పదార్థాలను వడపోసి మూత్రం ద్వారా బయటికి పంపుతాయి. హార్మోన్లు, ఎంజైమ్స్ విడుదలలో కీలక పాత్ర పోషిస్తాయి. ప్రతి మనిషికీ చిక్కుడు గింజ ఆకారంలో రెండు మూత్రపిండాలు ఉంటాయి. ఒక్కో మూత్రపిండంలో 10 లక్షల నుంచి 12 లక్షల ఫిల్టర్లు ఉంటాయి. రక్తాన్ని వడపోస్తూ అందులోని వ్యర్థాలను తొలగించడమే వీటి పని. ఈ ప్రక్రియలో భాగంగా కొంత ప్రొటీన్ మూత్రం ద్వారా బయటికి వెళ్తుంది. ఈ ప్రొటీన్ ఎక్కువ మోతాదులో బయటికి వెళ్లినప్పుడు కిడ్నీలు 'గ్లోమెరులార్' వ్యాధికి గురవుతాయి. తీవ్రంగా దెబ్బతింటాయి కూడా. ఈ వ్యాధికి సంబంధించి లోతైన పరిశోధనలు జరుగుతున్నాయి. ప్రస్తుతం అత్యాధునిక ఔషధాలు, సమర్థమైన చికిత్సా పద్ధతులు అందుబాటులో ఉన్నాయి.రక్తాన్ని వడపోయడంలో అత్యంత కీలకపాత్ర పోషిస్తాయి కిడ్నీలు. వాటిలోని సూక్ష్మమైన రక్తనాళికలు ఒక గుచ్ఛంలా ఏర్పడి ఉంటాయి. ఆ సముదాయాన్నే 'గ్లోమెరులార్స్' అంటారు. వాడుక భాషలో 'ఫిల్టర్స్' అనీ పిలుస్తారు. ఒక్కో కిడ్నీలో 10లక్షల నుంచి 12లక్షల వరకు గ్లోమెరులార్స్ ఉంటాయి. తక్కువ బరువుతో పుట్టే పిల్లల్లో జన్మతః ఫిల్టర్లు తక్కువ సంఖ్యలో ఉంటాయి. వయసు పెరుగుతున్నప్పుడు కూడా ఫిల్టర్ల సంఖ్య క్రమంగా తగ్గుతుంది.అయినా కిడ్నీల పనితనంలో ఎలాంటి మార్పు ఉండదు. ఏదైనా కారణం వల్ల ఈ ఫిల్టర్లు దెబ్బతిన్నప్పుడు, మూత్రం ద్వారా ఎక్కువ మోతాదులో ప్రొటీన్ బయటికి వెళ్లిపోతుంది. దీనివల్ల కిడ్నీలు దెబ్బ తింటాయి. సాధారణంగా, ఎవరికైనా 20-50 మిల్లీగ్రాముల ప్రొటీన్ మూత్రంలో పోవడం సహజమే. అంతకు మించి.. అంటే, ఒక గ్రాము లేదా అంతకంటే ఎక్కువ వెళ్లిపోతే మాత్రం సదరు రోగికి కిడ్నీ సమస్యలు ఉన్నాయనిచెప్పవచ్చు.మూడు గ్రాములకు మించి ప్రొటీన్ విడుదలైన ప్పుడు దాన్ని 'నెఫ్రోటిక్ సింద్రోమ్' అంటారు. ఈ రుగ్మత అప్పుడే పుట్టిన పిల్లల నుంచి వృద్ధుల వరకు ఏ వయసు వారికైనా రావచ్చు. రక్తంలో ప్రొటీన్ అనేది చాలా అవసరం. మోతాదుకు మించి బయటికి పోయినప్పుడు కిడ్నీలు విఫలం అవుతాయి. 'గ్లోమెరులార్' వ్యాధి తత్వమే ఇది. ఫలితంగా అనేకానేక రుగ్మతలు చుట్టుముడతాయి. గ్లోమెరులార్ వ్యాధులు ప్రధానంగా పది రకాలు. అందులో ఎక్కువ శాతం కనిపించేవి.ఇది నిపుణులు మొట్టమొదట గుర్తించిన గ్లోమెరులార్ వ్యాధి. దీనిపై ప్రపంచవ్యాప్తంగా అనేక పరిశోధనలు జరుగుతున్నాయి. కొంతమందిలో ఈ జబ్బు సోకిన వెంటనే, అతి వేగంగా ముదురుతుంది. వ్యాధిని గుర్తించేలోపే జరగరాని నష్టం జరిగిపోతుంది. కిడ్నీ వ్యాధిగ్రస్తుల్లో 70 శాతం మందికి ఐజీఏ నెఫ్రోపతి వల్లనే మూత్రపిండాలు దెబ్బతింటాయి. ఈ మధ్యకాలంలో యువత సైతం ఈ వ్యాధి బారిన పడుతున్నది. సాధారణంగా రుగ్మత లక్షణాలు పైకి పెద్దగా కనిపించవు. దీంతో వ్యాధి తీవ్రతను చాలామంది ఆలస్యంగా గుర్తిస్తారు.అప్పటికే కిడ్నీలు విఫలం అయిపోయి ఉంటాయి. ముఖ్యంగా ఈ వ్యాధి వల్ల రక్తపోటు పెరుగుతుంది. అందుకని, నలభై ఏండ్లలోపు వారిలో అధిక రక్తపోటు సమస్యలు కనిపిస్తే.. వెంటనే మూత్రపిండ పరీక్షలు చేయించుకోవాలి. ప్రొటీన్, ఎర్ర రక్తకణాలు మూత్రంలో ఎక్కువగా పోతున్నట్టు గుర్తిస్తే గ్లోమెరులార్ రుగ్మతతో బాధపడుతున్నట్టు అనుమానించాల్సి ఉంటుంది. సాధారణంగా రక్తంలో క్రియాటిన్.

1.2 ఎంజీ ఉండాలి. అలా కాకుండా

1.3 లేదా అంతకంటే ఎక్కువ ఉంటే కిడ్నీ సమస్య ఉన్నట్టు.

2. మెంరబ్రేనస్ నెఫ్రోపతి

ఐజీఏ నెఫ్రోపతి తరువాత ఎక్కువగా కనిపించే కిడ్నీ వ్యాధి. ఇది కూడా స్త్రీ, పురుషులు ఇద్దరిలో రావచ్చు. దీనివల్ల రక్తపోటు పెరుగుతుంది.

3. ల్యూపస్ నెఫ్రోపతి

మహిళల్లో ఎక్కువగా వచ్చే వ్యాధి. అందుకని వారిలో రక్తపోటు అకస్మాత్తుగా పెరిగిపోతే .. వెంటనే కిడ్నీ పరీక్షలు చేయించడం ఉత్తమం. మూత్రంలో ప్రొటీన్ ఎక్కువ మోతాదులో పోతున్నట్లు నిర్ధారణ జరిగినా కూడా.. కిడ్నీ సమస్యగా గుర్తించి

తదుపరి పరీక్షలు చేయించాలి. వ్యాధి దశను కచ్చితంగా గుర్తించి, చికిత్స అందించాలి.

4. ఎంసీడీ నెఫ్రోపతి

మినిమల్ చేంజ్ డిసీజ్.. ఎంసీడీ నెఫ్రోపతి అనేది చిన్నపిల్లల్లో వచ్చే కిడ్నీ వ్యాధి. తొలిదశలోనే కనిపెట్టి, కచ్చితమైన వైద్యం చేయించాలి.

5. అమైలైడోసెస్ నెఫ్రోపతి

ఈ వ్యాధి వృద్ధుల్లో ఎక్కువగా వస్తుంది. నలభై దాటిన తరువాత కనీసం సంవత్సరానికి ఒక సారైనా కిడ్నీ పనితీరు పరీక్షలు చేయించుకోవాలి.


6. ఎక్లాంప్సియా నెఫ్రోపతి

ఇది గర్భిణులలో వస్తుంది. వారిలో అకస్మాత్తుగా రక్తపోటు పెరిగిపోతుంది. అందుకే, అసాధారణంగా పెరిగే బీపీని నిర్లక్ష్యం చేయకూడదు.

### అందుబాటులోని చికిత్సలు..

వ్యాధి ప్రారంభ దశ అయితే.. మందులతో చికిత్స చేయవచ్చు. మొదటి దశలో ఉన్నప్పుడు మాత్రమే

## నాడులు చెదరకుండా మెదడుకు అండాదండా



మెదడులో గడ్డ అనగానే ఉలికిపడతాం. ప్రాణభయంతో వణికిపోతాం. కానీ గడ్డ ఎలాంటిదైనా, ఎంత పరిమాణంలో ఉన్నా, ఏ రకమైనా%ౌ% దాన్నుంచి విముక్తి కలిగించి ప్రాణాలను తిరిగి నిలబెట్టే సురక్షితమైన, అంతిమ చికిత్స 'ఇంట్రా ఆపరేటివ్ న్యూరో మానిటరింగ్' ఆపరేషన్. మెదడుకు సంబంధించిన గడ్డల విషయంలో ఈ సర్జరీ విధానాన్ని మించిన సమర్థమైన, ఫలవంతమైన, సురక్షితమైన చికిత్స ఇప్పటివరకు ఇంకొకటి లేదు.కిరణ్ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్.. 32 ఏండ్లు. ఆఫీసులో సహోద్యోగులతో మాట్లాడేటప్పుడు అతనికి ఉన్నట్టుండి నాలుక సహకరించడం మానేసింది. ఎందుకిలా జరుగుతుందని వైద్యులను కలిసి పరీక్షలు చేయిస్తే, మెదడులో క్యాన్సర్ గడ్డ మాటలకు సంబంధించిన నాడిని నొక్కేస్తున్నట్టు తేలింది. మెదడులో క్యాన్సర్ గడ్డ అనగానే కిరణ్ సర్జరీ గురించి ఎంతో భయపడిపోయాడు. మెదడుకు సర్జరీ అంటే ఏమైనా జరగవచ్చు. ఏమాత్రం పొరపాటు జరిగినా నాడులు దెబ్బతిని మాట పూర్తిగా పోవచ్చు. అంతకుమించిన నష్టం కూడా జరిగే ప్రమాదం ఉంది. అయితే తన భయాలన్నీ అర్థం లేనివని సర్జరీ తర్వాత కిరణ్‌కు అర్థమైంది. సర్జరీతో క్యాన్సర్ నుంచి శాశ్వత విముక్తి పొందడమే కాకుండా, మునుపటిలా ధారాళంగా మాట్లాడగలుగుతున్నాడు. మెదడులో గడ్డల చికిత్సలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న అత్యాధునిక ఇంట్రా ఆపరేటివ్ ఎంఆర్ఐ, న్యూరో నేవిగేషన్, న్యూరో మానిటరింగ్ పరికరాలు, సౌకర్యాలు, అనుభవజ్ఞులైన న్యూరో సర్జన్ డాక్టర్ల వల్లే ఇది సాధ్యపడింది. క్లిష్టమైన నాడీ విభాగానికి సంబంధించిన మెదడు సర్జరీలలో ఉపయోగించే ఇంట్రా ఆపరేటివ్ న్యూరో మానిటరింగ్ టెక్నిక్‌ల గురించి, ఈ చికిత్స ఉపయోగాల గురించి తెలుసుకోవాలి.

### మెదడులో గడ్డలు..

మెదడులో క్యాన్సర్ (మాలిగ్నెంట్) లేదా క్యాన్సర్ కాని (బినైన్) రెండు రకాల గడ్డలు తలెత్తుతూ ఉంటాయి. ఇవి ఏర్పడ్డ ప్రదేశాన్ని బట్టి అక్కడి నాడులతో సంబంధం ఉన్న అవయవాలు ప్రభావితమవుతూ ఉంటాయి. ఇలాంటప్పుడు సర్జరీతో ఆ ప్రదేశంలో గడ్డను తొలగించాలి. ఇంట్రా ఆపరేటివ్ న్యూరో మానిటరింగ్ విధానం అందుబాటులోకి రాకముందు మెదడులోని గడ్డలను తొలగించే సర్జరీ సమయంలో కేవలం కంటికి కనిపించినంత మేరకే గడ్డను తొలగించేవారు. ఆ సమయంలో అక్కడి నాడులు ఎంతమేరకు పనిచేస్తున్నాయి? వాటికి స్పందనలు ఉన్నాయా? అనే విషయాలను వైద్యులు తెలుసుకునే వీలు ఉండేది కాదు. దాంతో నాడికి నష్టం జరగకుండా గడ్డను తొలగించడం మీదే వైద్యులు దృష్టి పెట్టేవారు. ఆ జాగ్రత్తలో భాగంగా నాడికి నష్టం జరగకుండా ఉండటం కోసం తొలగించే వీలున్నా కొంత క్యాన్సర్ గడ్డను అలాగే వదిలేసి, కుట్లు వేసేవారు. అలా సర్జరీ ముగిసిన తర్వాత రేడియేషన్, కీమోథెరపీలతో క్యాన్సర్ నయం చేసేవారు. కానీ, పూర్తిగా తొలగించకుండా వదిలేసిన ఆ కొద్ది క్యాన్సర్ గడ్డ తర్వాతి కాలంలో పెరిగి సమస్యలు తెచ్చి పెడుతుంది. దీంతో రెండోసారి సర్జరీ అవసరం పడేది. అయినా కూడా పూర్తి ప్రయోజనం దక్కడం అనుమానమే.కాబట్టి, బ్రెయిన్ ట్యూమర్ సర్జరీ సమయంలో నాడులు దెబ్బతినకుండా ఉండాలంటే క్యాన్సర్ గడ్డ చుట్టూ ఉన్న నాడులకు ఏయే అవయవాలతో సంబంధం ఉందో, ఆ అవయవాలు స్పందిస్తున్నాయా లేదా అనేది గమనిస్తూ ఉండాలి. ఉదాహరణకు, కాలుకు సంబంధించిన నాడులకు స్పందనలు ప్రసారం చేసే మెదడులోని ఓ భాగంలో గడ్డ ఏర్పడింది అనుకుందాం. ఆ ప్రదేశంలో నాడి చుట్టూ పరుచుకుని ఉన్న ఆ గడ్డను తొలగిస్తున్నప్పుడు మెదడు నుంచి ఆ నాడికి సంకేతాలు అందుతున్నాయో, లేదో గమనిస్తూ సర్జరీ చేయవలసి ఉంటుంది. ఇలాంటి వీలు ఉంటేనే వైద్యులు గడ్డను నూటికి నూరు శాతం తొలగించగలుగుతారు. ఇందుకు ఇంట్రా ఆపరేటివ్ సర్జరీలోని 'న్యూరో మానిటరింగ్' అనే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం దోహదపడుతుంది. అయితే, ఈ చికిత్సలో నాడులకు మెదడు నుంచి అందే స్పందనలను తెలుసుకోవాలంటే రోగిని మెలకువతో ఉంచి సర్జరీ చేయాలి. అందువల్ల మిగతా సర్జరీల్లో లాగ రోగికి జనరల్ అనస్తీషియా ఇవ్వడం సాధ్యపడదు. కాబట్టి నొప్పి తెలియకుండా, రోగిని మెలకువగా ఉంచే ప్రత్యేకమైన మత్తు ఇంజెక్షన్లు ఇస్తారు. ఇలాచేసే సర్జరీని అవేక్ సర్జరీ అంటారు.న్యూరో మానిటరింగ్ సాయంతో ఆపరేషన్ థియేటర్‌లో ఉండే టెక్నీషియన్లు%ౌ% సర్జరీ చేస్తున్నప్పుడు నాడుల స్పందనను గమనిస్తూ, ఏ చిన్న తేడా వచ్చినా వైద్యులను అప్రమత్తం చేస్తారు. దాంతో వైద్యులు నాడి దెబ్బతినకుండా ఎంతో జాగ్రత్తగా గడ్డను తొలగిస్తారు. నాడి దెబ్బతింటున్నది అని హెచ్చరికలు వస్తే, మరింత లోతుకు వెళ్లకుండా ఆగిపోతారు. మరీ ముఖ్యంగా ఇలాంటి గడ్డల కారణంగా నాడులు దెబ్బతిని ముఖాన్ని అందవిహీనంగా మార్చేసే పాక్షిక పక్షవాతానికి గురికాకుండా ఉండాలంటే ఇంట్రా ఆపరేటివ్ న్యూరో మానిటరింగ్ చికిత్సనే ఆశ్రయించాలి. మిగిలిపోయిన గడ్డను కీమోథెరపీ, రేడియేషన్లతో కరిగించవచ్చు. ఇలా జాగ్రత్త పడటం వల్ల నాడి సురక్షితంగా ఉండి, ముఖం యథాతథంగా ఉంటుంది. దాంతో జీవన నాణ్యత పెరుగుతుంది. అదే సమయంలో క్యాన్సర్ నుంచి పూర్తి విముక్తి దక్కుతుంది.

### గడ్డకు త్రీడి రూపం..

న్యూరో నేవిగేషన్ నేవిగేషన్ అంటే 'దారి చూపించడం'. మెదడు, దానిలో గడ్డ, అది పెరిగిన తీరు, మెదడులో అది చొచ్చుకువెళ్లిన దూరం, గడ్డవల్ల నాడుల మీద పడే ఒత్తిడి.. ఇవన్నీ కంటితో చూసి కనిపెట్టలేం! కానీ ఇంట్రా ఆపరేటివ్ న్యూరో మానిటరింగ్ చికిత్సా విధానంలోని న్యూరో నేవిగేషన్ మెదడు, గడ్డ, నాడులు%ౌ% ఈ మూడిటిని మూడు కోణాల్లో స్పష్టంగా చూపిస్తుంది. ఈ సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి రాని రోజుల్లో వైద్యులు కేవలం తమ అనుభవాన్ని బట్టి గడ్డ పరిమాణాన్ని, ప్రదేశాన్ని అంచనా వేసి సర్జరీతో తొలగించేవారు. ఇలా చేయడం వల్ల నాడులు దెబ్బతినవచ్చు. గడ్డ ఎంతోకొంత మెదడులోనే మిగిలిపోవచ్చు. లేదంటే గడ్డను తొలగించే క్రమంలో నాడులకు నష్టం జరిగి పక్షవాతం కూడా రావచ్చు. కానీ, న్యూరో నేవిగేషన్‌తో నాడులకు ఏమాత్రం నష్టం జరగకుండా నేర్పుగా, సమూలంగా గడ్డను తొలగిస్తున్నారు.

### సత్వర స్కానింగ్..

మెదడులో అవసరమైనంత మేరకు గడ్డ తొలగించి కుట్లు వేసిన తర్వాత, ఎంఆర్ఐ పరీక్షలో మరికొంత క్యాన్సర్ గడ్డ మిగిలిపోయిందని తేలితే? ఆ గడ్డను తొలగించడం కోసం మరొక సర్జరీ చేయడం శ్రమ, ఖర్చుతో కూడుకున్న వ్యవహారం. అలాగని ఆ గడ్డను వదిలేస్తే అది తిరిగి పెరిగిపోయి ప్రాణాంతకం కావచ్చు. కాబట్టి ఇలాంటి పొరపాట్లకు వీలు లేకుండా సర్జరీ చేస్తున్నప్పుడే, గడ్డను తొలగించి, తెరిచిన పుర్రెను మూయక ముందే ఎంఆర్ఐ స్కానింగ్ చేసే వెసులుబాటు ఈ ఇంట్రా ఆపరేటివ్ న్యూరో మానిటరింగ్ సర్జరీలో ఉంది. దీంతో అక్కడికక్కడే, అప్పటికప్పుడే గడ్డను పూర్తిగా తొలగించిందీ లేనిదీ తెలుసుకోవచ్చు. ఎంఆర్ఐ ఫలితాన్నిబట్టి గడ్డ ఇంకా మిగిలి ఉంటే వైద్యులు దాన్నికూడా సమూలంగా తొలగించి సర్జరీ ముగిస్తారు. దీనివల్ల క్యాన్సర్ నుంచి శాశ్వత విముక్తి కలుగుతుంది.

### ముదరక ముందే చికిత్స

క్యాన్సర్ అయినా, కాకపోయినా మెదడులో తలెత్తిన గడ్డలను తొలగించక తప్పదు. అయితే గడ్డ పరిమాణం పెరిగేకొద్దీ సమస్యలూ, నష్టం ఎక్కువవుతూ ఉంటాయి. కాబట్టి గడ్డ చిన్నదిగా ఉన్నప్పుడే త్వరపడాలి. చిన్నగడ్డ అయితే నరాలు దెబ్బతినకుండా ఉంటాయి. సర్జరీ తర్వాత క్యాన్సర్ నుంచి పూర్తిగా కోలుకునే అవకాశాలూ పెరుగుతాయి. క్యాన్సర్ తిరగబెట్టే పరిస్థితులూ తగ్గిపోతాయి. అలా కాకుండా గడ్డ పెద్దగా మారిన తర్వాత సర్జరీకి వెళ్తే ఎక్కువ నాడులకు నష్టం జరుగుతుంది. పైగా సర్జరీ తర్వాత కిమోథెరపీ, రేడియేషన్ అవసరం పెరుగుతుంది కూడా! ఇంకా క్యాన్సర్ తిరగబెట్టే ప్రమాదమూ ఎక్కువే.

### సర్జరీతో ఉపయోగాలు

మెదడులో గడ్డలను సమూలంగా తొలగించడంతోపాటు, ఎలాంటి దుష్ప్రభావాలకూ తావులేకుండా రోగికి నాణ్యమైన, మెరుగైన జీవితాన్ని అందించే ఉన్నతమైన చికిత్స ఇంట్రా ఆపరేటివ్ న్యూరో మానిటరింగ్. ఈ సర్జరీతో మెదడులో గడ్డలను నూటికి నూరు శాతం తొలగించవచ్చు. అదే సమయంలో నాడులతోపాటు వాటినుంచి అవయవాలకు అందే స్పందనలను గమనిస్తూ, వాటిని కాపాడుకోవచ్చు. క్యాన్సర్ నుంచి శాశ్వత విముక్తి పొందవచ్చు. సర్జరీ నుంచి కోలుకునే సమయాన్నీ తగ్గించుకోవచ్చు. ఇన్ని ఉపయోగాలు మెదడులో గడ్డలను తొలగించే మరే ఇతర చికిత్సలోనూ ఉండవు.


### వెన్ను సమస్యలకు కూడా

పుట్టుకతో కొంతమంది పిల్లలకు వెన్ను తెరుచుకొని ఉంటుంది. మరికొందరికి వెన్నుపాము వంకరగా ఉంటుంది. తెరుచుకుని ఉన్న వెన్నును సర్జరీతో మూయడానికి కూడా ఇంట్రా ఆపరేటివ్ న్యూరో మానిటరింగ్ ఉత్తమ చికిత్సగా నిలుస్తుంది. ఇక వెన్నుపాము మధ్యలో ఉండే నాడుల సముదాయం దెబ్బతింటే అవయవాలు శాశ్వత పక్షవాతానికి గురయ్యే ప్రమాదం ఉంటుంది. కాబట్టి, ఈ నాడులకు మెదడు నుంచి స్పందనల ప్రసారాన్ని గమనిస్తూ సర్జరీ చేయవలసి ఉంటుంది. ఈ వెసులుబాటు ఇంట్రా ఆపరేటివ్ న్యూరో మానిటరింగ్ విధానంలోనే ఉంది. అలాగే వంకరగా ఉన్న వెన్నుపూసలను సరిచేసే (స్కోలియోసిస్), వెన్ను నిటారుగా మార్చడానికి కూడా ఈ విధానాన్ని ఆశ్రయించవచ్చు. వెన్నులోని నాడులు దెబ్బ తినకుండా సురక్షితంగా ఉండేలా జాగ్రత్తపడుతూ, వెన్నును సరిచేయడం ఈ విధానంతోనే సాధ్యం. అంతేకాకుండా, వెన్నుపాములో గడ్డలను తొలగించడానికి కూడా ఈ విధానమే శ్రేయస్కరం.

### యశోదా ఆస్పత్రిలోనే..


ఇంట్రా ఆపరేటివ్ ఎంఆర్ఐ సదుపాయం దక్షిణ భారతదేశం మొత్తంలో ఒక్క సికింద్రాబాద్ యశోదా ఆస్పత్రిలోనే అందు బాటులో ఉంది. ఈ పరికరాలను ఉపయోగించాలంటే శిక్షణ పొందిన మెరుగైన సాంకేతిక నిపుణులు అవసరం. ఇలాంటి ట్రెయిన్డ్ అనస్థీషియన్లు యశోదా ఆస్పత్రిలో పనిచేస్తున్నారు.

## అయోధ్యకు వెళ్తే వీటిని చూడడం అస్సలు మిస్సవ్వొద్దు











యావత్ భారతదేశం దృష్టంతా అయోధ్య వైపే ఉన్నది. రామ మందిరం ప్రారంభోత్సవంతో పాటు రామ్‌లల్లా విగ్రహానికి ప్రాణ ప్రతిష్ఠ కనుల పండువలా సాగింది. ఎన్నో శతాబ్దాల భారతీయుల కల సాకారమైంది. ఈ క్రమంలో భారతంలో పండుగ వాతావరణం నెలకొన్నది. దాదాపు 500 సంవత్సరాల సుదీర్ఘ నిరీక్షణ అనంతరం ఆలయం రూపుదిద్దుకొని బాల రాముడు భక్తులకు సాక్షాత్కరించాడు. ఈ నేపథ్యంలో చాలా మంది రాముడి జన్మస్థలమైన అయోధ్యకు వెళ్లాలని భావిస్తుంటారు. అయితే, కేవలం అయోధ్యలో రామ మందిరమే కాకుండా ఇంకా ఎన్నో ప్రసిద్ధి ఆలయాలు, ప్రదేశాలు సైతం ఉన్నాయి. ఎవరైనా అయోధ్యకు వెళ్లేందుకు ప్లాన్ చేసుకుంటే ఈ ప్రాంతాలను సైతం చూడడం అస్సలు మిస్సవ్వొద్దు. అక్కడ ఏయే చారిత్రక, పర్యాటక ప్రాంతాలున్నాయో ఓలుక్కేద్దాం..!

### హనుమాన్ గర్హి

అయోధ్యలో మరో చారిత్రాత్మక ఆలయం ఉన్నది. అదే హనుమాన్‌గర్హి, ఇక్కడ గుహ కూడా ఉంటుంది. ఇందులోనే హనుమంతుడు నివసిస్తున్నాడని ఇక్కడి ప్రజల విశ్వాసం. అందుకు అయోధ్యకు వెళ్లిన ప్రతి ఒక్కరూ హనుమాన్ గర్హిని సైతం తప్పక దర్శిస్తుంటారు. హనుమాన్ గర్హి ఆలయం నాలుగు వైపుల కోట ఆకారంలో ఉంటుంది. ప్రతి మూలలో వృత్తాకార ప్రాకారాలు కనిపిస్తాయి. ప్రధాన ఆలయానికి చేరుకోవడానికి 76 మెట్లు ఏర్పాటు చేశారు. ఇక్కడ హనుమంతుడు ఆరు అంగులాల ఎత్తులో బాలుడి రూపంలో కనిపిస్తాడు. తల్లి అంజనీదేవి ఒడిలో ఉన్నట్లుగా ఉంటుంది. హనుమంతుడిచే రామనామం రాయబడిన వెండి తులసీహారం అలంకరించి ఉంటుంది. ఆలయ గోడలపై హనుమాన్ చాలీసా శ్లోకాలు కనిపిస్తాయి. ఆలయంలో ఓ స్తంభం ఉంటుంది. దాన్ని విజయం స్తంభంగా పిలుస్తుంటారు. అయోధ్యలోని రామ మందిరాన్ని సందర్శించే భక్తులు ముందుగా హనుమాన్ గర్హిని దర్శించడం ఆనవాయితీ.

### కనక్ భవన్

అయోధ్యలో రామాయణ కాలానికి చెందిన కనక్ భవన్ సైతం ఉంది. శ్రీరాముడు సీతాదేవిని వివాహమాడిన తర్వాత కైకేయి సీతాదేవికి కానుకగా ఇచ్చినట్లు స్థల పురాణం చెబుతున్నది. ఈ భవనం సీతారాముల అంతరంగిక భవనంగా ఉండేదని ప్రతీతి. అయోధ్యలో ఉన్న ఈ భవన్ అద్భుతమైన శిల్పకళా వైభవానికి నిదర్శనంగా నిలుస్తుంది. ఈ భవనంలో సీతారాముల విగ్రహాలుంటాయి. త్రేతాయుగం నాటి ఈ భవనం శిథిలావస్థకు చేరితే ద్వాపరయుగంలో శ్రీకృష్ణుడు స్వయంగా నిర్మించాడని చరిత్ర చెబుతున్నది. మధ్యయుగ కాలంలో విక్రమాదిత్య చక్రవర్తి, ఆ తర్వాత ఓర్చా రాణి వృషభాను కున్వారి పునరుద్ధరించినట్లు స్థల పురాణం చెబుతున్నది. గర్భాలయంలో సీతాదేవితో కలిసి శ్రీరాముడు దర్శనమిస్తాడు.

### సరయూ ఘాట్

అయోధ్యకు వెళ్లే వారి తప్పనిసరిగా సరయూ ఘాట్‌ను తప్పకుండా సందర్శించాల్సిందే. ప్రతి సంవత్సరం రామనవమి, దీపావళి, విజయదశమి వంటి పర్వదినాలలో వేలాది మంది ప్రజలు సరయూ నది ఒడ్డుకు వస్తుంటారు. ఈ నది గురించి పురాతన హిందూ గ్రంథాల్లోనూ ప్రస్తావించారు. శతాబ్దాలుగా యాత్రికులు, పర్యాటకులను ఆకర్షిస్తోంది. అయోధ్య పట్టణాన్ని ఆనుకొని ప్రవహిస్తుంది. ఈ నదిలోనే రామలక్ష్మణులు అవతారాలు చాలించారని భక్తుల విశ్వాసం. ఈ నదిని గోగ్రానది అని సైతం పిలుస్తుంటారు.

### తులసీ భవన్..

రామచరితమానస్, హనుమాన్ చాలీసాను రచించిన గోస్వామి తులసీదాస్ జ్ఞాపకార్థం నిర్మించారు. తులసీ స్మారక్ భవన్‌లో అయోధ్య శోధ్ సంస్థాన్ (అయోధ్య పరిశోధన కేంద్రం)గా ఉంది. అయోధ్య నగరం సాంస్కృతిక, ఆధ్యాత్మిక, సాహిత్య సంప్రదాయాలను అధ్యయనం చేస్తుంది. అయోధ్యలో రామచరిత్ మానస్ రచయిత, సాధువు కవి గోస్వామి తులసీదాస్ జీకి అంకితం చేసిన స్మారక చిహ్నం కూడా కొలువై ఉంది. దీనినే తులసి స్మారక్ భవన్ అని పిలుస్తారు. ఇక్కడ ప్రార్థనలు, భక్తి సంగీతం, నాటకాలు, రాంలీలా, రామకాంత పారాయణ, తదితర కార్యక్రమాలు క్రమం తప్పకుండా నిర్వహిస్తారు. ఈ భవనంలో ఉన్న అయోధ్య రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో గోస్వామి తులసీదాస్ సాహిత్య రచనల పెద్ద భాండాగారం సైతం ఉన్నది.

### నాగేశ్వరనాథ్ ఆలయం

అయోధ్య రామాలయం సందర్శించిన అనంతరం ఇక్కడే కొలువైన నాగేశ్వర్ నాథ్ ఆలయాన్ని సైతం తప్పకుండా దర్శించుకోవాలి. శ్రీరాముడు స్వయంగా శివలింగాన్ని ప్రతిష్ఠించించిన ఆలయమే ఈ నాగేశ్వరనాథ్ ఆలయమని స్థలపురాణం చెబుతున్నది. ఆలయంలోని శివలింగానికి భక్తులు సరయూనది నుంచి నీటిని తీసుకువచ్చి అభిషేకం చేస్తుంటారు. ఈ ఆలయాన్ని రాముడి కుమారుడు కుశుడు నిర్మించాడని ప్రతీతి. 1750 లో నవాబ్ సఫ్దర్ జంగ్ మంత్రి నావల్ రాయ్ ఈ ఆలయాన్ని పునరుద్ధరించారు. ఈ ఆలయాన్ని సందర్శించడానికి సరైన సమయం శివరాత్రి. ఇక్కడ శివరాత్రి పర్వదినాన్ని ఘనంగా నిర్వహిస్తారు. ఆ రోజున శివుడి బరాత్ (ఊరేగింపు) సైతం జరుపుతారు.అయోధ్య ఆధ్యాత్మిక ప్రదేశాలతో పర్యాటక ప్రాంతాలు సైతం ఉన్నాయి. ఇందులో ఒకటి గులాబ్ బారీ. నగరంలోని అత్యంత అందమైన తోటల్లో ఒకటిగా ప్రసిద్ధి చెందింది. ఇక్కడి పచ్చదనం పర్యాటకుల్ని ఎంతగానో ఆకట్టుకుంటుంది. 8వ శతాబ్దంలో ఈ తోటలో అనేక రకాల రంగురంగుల గులాబీ మొక్కలను నాటారు. ఇక్కడ 1753-1775 మధ్య అయోధ్యను పాలించిన పాలించిన అవధ్ మూడో నవాబ్ అయిన షుజా-ఉద్-దౌలా సమాధి ఉంటుంది. దేశంలోని అన్ని ప్రాంతాలలకు చెందిన ప్రకృతి ప్రేమికులను, వృక్షశాస్త్రజ్ఞులను గులాబీలు ఆకర్షిస్తాయి. ఇస్లామిక్ నిర్మాణ శైలి సమాధి ఉంటుంది. గార్డెన్‌లోకి ప్రవేశించగానే భారతదేశ జాతీయ చిహ్నంతో కూడిన పెద్ద స్తంభం అందరికీ స్వాగతం పలుకుతుంది. గార్డెన్‌లో అందమైన మసీదు, దాని పక్కనే చిన్న వాచ్‌టవర్ ఉన్నది. సమాధి వంపు మార్గాల గుండా నడస్తూ వెళ్తుంటో ఆ అనుభూతే వేరు.అయోధ్యలో ప్రకృతి సౌందర్యంతో నిండిన చారిత్రక ప్రదేశాల్లో మోతీ మహల్ ఒకటి. చారిత్రక, సాంస్కృతిక ప్రాముఖ్యత కలిగిన ఫైజాబాద్‌లో ఉన్న ఒక స్మారక చిహ్నం. చాలా మంది మోతీ మహల్‌ను 'పెర్ల్ ప్యాలెస్' అని కూడా పిలుస్తుంటారు. మోతీ మహల్ అయోధ్య పట్టణానికి కొన్ని కిలోమీటర్ల దూరంలో ఉంది. 1743 ఏడీలో నిర్మించబడిన ఈ ప్యాలెస్ అప్పటి నవాబ్ షుజా-ఉద్-దౌలా భార్య రాణి బేగం ఉన్మతుజ్జోహ్రా బాను నివాసంగా ఉండేది. మొఘల్ వాస్తుశిల్పకళ భవనంలో అద్భుతంగా నిలుస్తుంది.

# స్పోర్ట్స్ న్యూస్

## భారత బాక్సింగ్‌ను ముందుకు తీసుకెళ్తా!



న్యూఢిల్లీ: దేశంలో బాక్సింగ్‌కు మరింత వన్నె తెచ్చేందుకు తన వంతు కృషి చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు భారత స్టార్ బాక్సర్ విజేందర్ సింగ్ పేర్కొన్నాడు. అందుకోసం అవసరమైతే భారత బాక్సింగ్ సమాఖ్య (బీఎఫ్ఐ) ఎన్నికల్లో పోటీ చేసేందుకు కూడా వెనకాడనని వెల్లడించాడు. భారత్ నుంచి ఒలింపిక్స్‌లో పతకం నెగ్గిన ఏకైక పురుష బాక్సర్ అయిన విజేందర్ సింగ్... బీఎఫ్ఐ ఎన్నికలను వీలైనంత త్వరగా నిర్వహించాలని ఆకాంక్షించాడు. 2008 బీజింగ్ ఒలింపిక్స్‌లో కాంస్యం నెగ్గిన విజేందర్ సింగ్... 2015లో ప్రొఫెషనల్ బాక్సర్‌గా అవతారమెత్తాడు.గత మూడేళ్లుగా ప్రొఫెషనల్ సర్క్యూట్‌లోనూ యాక్టివ్‌గా లేని 39 ఏళ్ల విజేందర్ తాజాగా బీ ఎ ఎ^ ఐ ఎన్నికలపై సామాజిక మాధ్యమాల వేదికగా స్పందించాడు. 'ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పోటీ చేయాలనుకుంటున్నా. నా జీవితం మొత్తం పోరాటాలే. ఇది కొత్త తరహాది అనుకుంటా. అయితే ఎన్నికల్లో మద్దతు లభిస్తుందా లేదా అనే అంశాలను పట్టించుకోవడం లేదు. ఆటకు నా వల్ల ప్రయోజనం చేకూరుతుందనుకుంటే తప్పకుండా పోటీలో ఉంటా. మార్పు తెచ్చే అవకాశం ఉంటే దాని కోసం నా వంతు కృషి చేస్తా. ఎన్నికల్లో పోటీ చేసినంత మాత్రాన బాక్సర్‌గా రిటైర్‌మెంట్ ప్రకటిస్తున్నట్లు కాదు. నేనెప్పటికీ అలా చేయను' అని అన్నాడు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి సౌత్ ఢిల్లీ నియోజకవర్గం నుంచి పోటీచేసి ఓడిపోయిన విజేందర్ 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు భారతీయ జనతా పార్టీలో చేరాడు.

విదేశీ శిక్షణ ముఖ్యం

భారత యువ బాక్సర్లు విదేశాల్లో శిక్షణ తీసుకుంటే మెరుగైన ఫలితాలు సాధించే అవకాశాలున్నాయని విజేందర్ ఆశాభావం వ్యక్తం చేశాడు. 'బాక్సింగ్ సమాఖ్యను మరింత బలోపేతం చేసేందుకు వీలైనంత త్వరగా ఎన్నికలు నిర్వహించాలి. ప్రభుత్వం ఏదైనా బాధ్యత అప్పగిస్తే దాన్ని నిర్వర్తించేందుకు సిద్ధంగా ఉన్నా. మన దేశం క్రీడల్లో వేగంగా వృద్ధి చెందుతోంది. మరో మూడేళ్లలో లాస్ ఏంజెలిస్ ఒలింపిక్స్ జరగనున్న నేపథ్యంలో విశ్వక్రీడల్లో మరిన్ని పతకాలు సాధించాలంటే భారత బాక్సర్లు విదేశీ బాక్సర్లతో తరచూ తలపడాలి' అని విజేందర్ 'ఎక్స్'లో పేర్కొన్నాడు. ప్రపంచ బాక్సంగ్ చాంపియన్‌షిప్ (2009)లో పతకం నెగ్గిన తొలి భారత పురుష బాక్సర్‌గా రికార్డుల్లోకి ఎక్కిన విజేందర్... గతంలో ప్రపంచ నంబర్‌వన్ ర్యాంకర్‌గానూ కొనసాగాడు. బాక్సింగ్ సమాఖ్య పరిపాలన సంబంధించిన విధులను ఇటీవల భారత ఒలింపిక్ సంఘం (ఐఓఏ) అడ్‌హాక్ కమిటీకి అప్పగించిన నేపథ్యంలో... విజేందర్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఫిబ్రవరి 3తోనే బీఎఫ్ఐ ఆఫీస్ బేరర్ల పదవీ కాలం ముగియగా... ఎన్నికల నిర్వహణలో సమాఖ్య జాప్యం చేస్తుండటంతోనే ఐఓఏ ఈ చర్యకు పూనుకుంది. దీనిపై బీఎఫ్ఐ అధ్యక్షుడు అజయ్ సింగ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐఓఏ ఆదేశాలు చట్టవిరుద్ధమని... దీనిపై ఢిల్లీ హైకోర్టులో సవాలు చేయనున్నట్లు వెల్లడించారు.కాగా... బీఎఫ్ఐ ఆఫీస్ బేరర్లు ఆర్థిక అవకతవకలకు పాల్పడిన నేపథ్యంలోనే ఐఓఏ అడ్‌హాక్ కమిటీని ఏర్పాటు చేయాల్సి వచ్చింది. భారత అథ్లెటిక్స్ సమాఖ్య (ఏఎఫ్ఐ) మాజీ కోశాధికారి మధుకాంత్ పాఠక్ ఈ కమిటీకి నేతృత్వం వహిస్తున్నారు. సమాఖ్యలో గందరగోళం కారణంగా బాక్సర్ల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. పారిస్ ఒలింపిక్స్‌లో రిక్తహస్తాలతో వెనుదిరిగిన మన బాక్సర్లు... ఆ తర్వాత అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనడమే గగనమైంది. ఇక మహిళల జాతీయ బాక్సింగ్ చాంపియన్‌షిప్ వాయిదాల పర్వం కొనసాగుతోంది. ఇటీవల బల్గేరియాలో జరిగిన ప్రతిష్టాత్మక స్ట్రాంజా మెమోరియల్ టోర్నీలోనూ మన బాక్సర్లు పాల్గొనలేదు.

## చెలరేగిన గార్డ్‌నెర్.. ఆర్సీబీ హ్యాట్రిక్ ఓటమి

ఉమెన్స్ ప్రీమియర లీగ్‌లో డిఫెండింగ్ చాంపియన్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరుకు మళ్లీ షాక్. వరుసగా మూడు పరాజయాన్ని చవిచూసింది. మరోవైపు, వరుసగా రెండు ఓటముల తర్వాత గుజరాత్ గాడినపడింది. బెంగళూరు వేదికగా గురువారం జరిగిన మ్యాచ్‌లో ఆర్సీబీపై 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్ చేసిన బెంగళూరు నిర్ణీత 20 ఓవర్లలో 125/7 స్కోరు చేసింది. కనిక ఆహుజ(33) టాప్ స్కోరర్. అనంతరం 126 పరుగుల లక్ష్యాన్ని గుజరాత్ 16.3 ఓవర్లలో 4 వికెట్లే కోల్పోయి ఛేదించింది. కెప్టెన్ గార్డ్‌నెర్(58) హాఫ్ సెంచరీ మెరిసి విజయాన్ని తేలికచేసింది. లిచ్‌ఫీల్డ్(30 నాటౌట్) కూడా రాణించింది.

ఆర్సీబీ కట్టడి

గుజరాత్ బౌలర్ల ధాటికి ఆర్సీబీ ఇన్నింగ్స్ చివరి వరకూ సప్పగానే సాగింది. ఆ జట్టులో ఒక్కరంటే ఒక్కరు కూడా ఇన్నింగ్స్‌లో జోష్ తీసుకరాలేకపోయారు. తనూజ, డెయాండ్రా డాటిన్ రెండేసి వికెట్లతో రాణించగా.. మిగతా బౌలర్లు కూడా తోడవడంతో ఆర్సీబీ బ్యాటర్లు తడబడ్డారు. తొలి ఓవర్‌లోనే వ్యాట్ హెడ్జ్(4) వికెట్ల ముందు దొరికిపోగా.. ఆ తర్వాతి ఓవర్‌లో పెర్రీ(0) డకౌటైంది. కాసేపటికే కెప్టెన్ స్మృతి మంధాన(10)ను తనూజ పెవిలియన్ పంపడంతో 25 పరుగులకే 3 వికెట్లు పడ్డాయి. అనంతరం కనిక(33),రఘ్వీ బెస్ట్(22) ఇన్నింగ్స్‌ను ఆదుకునే ప్రయత్నం చేశారు. కాసేపు గుజరాత్ బౌలర్లను నిలువరించారు. కానీ, స్వల్ప వ్యవధిలోనే వీరిద్దరూ అవుటవ్వగా.. రిచా ఘోష్(9) కూడా ఆకట్టుకోలేకపోయింది. జార్జియా వారేహ్(20 నాటౌట్), కిమ్ గార్త్(14) విలువైన స్కోరు జత చేయడంతో ఆర్సీబీ కష్టంగా 125 స్కోరు చేసింది.

చెలరేగిన గార్డ్‌నెర్

ఛేదనలో గుజరాత్‌కు ఆశించిన ఆరంభం దక్కలేదు. బెత్ మూనీ(17), హేమలత(11), హర్లీన్ డియోల్(5) నిరాశపరిచారు. అయితే, కెప్టెన్ గార్డ్‌నెర్ మాత్రం చెలరేగి ఆడింది. ఎడాపెడా ఫోర్లు, సిక్సలు దంచింది. ఈ క్రమంలో 28 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసింది. అయితే, కాసేపటికే ఆమె అవుటవ్వగా.. అప్పటికే గుజరాత్ విజయానికి చేరువైంది. మరో ఎండ్‌లో ధాటికి ఆడిన లిచ్‌ఫీల్డ్ మిగతాపని పూర్తి చేసింది.



## ఐపీఎల్‌తో పోటీకి దిగిన పాకిస్తాన్ సూపర్ లీగ్..



షెడ్యూల్ ప్రకటన

పాకిస్తాన్ సూపర్ లీగ్ ఇండియన్ ప్రీమియర్ లీగ్‌తో నేరుగా పోటీకి దిగింది. పాకిస్తాన్ క్రికెట్ బోర్డు పీఎస్ఎల్ 10వ ఎడిషన్ షెడ్యూల్‌ను ఇవాళ (ఫిబ్రవరి 28) ప్రకటించింది. ఈ షెడ్యూల్ ఐపీఎల్-2025 షెడ్యూల్‌తో క్లాష్ అవుతుంది. పీఎస్ఎల్ 10వ ఎడిషన్ ఏ?ప్రిల్ 11 నుంచి ప్రారంభమవుతుంది. మే 18న జరిగే ఫైనల్‌తో ముగుస్తుంది.

ఐపీఎల్ 17వ ఎడిషన్ మార్చి 22న ప్రారంభమై, మే 25న ముగుస్తుంది. ఐపీఎల్‌లో పాల్గొనే విదేశీ ప్లేయర్లను ఇరకాటంలో పెట్టేందుకే పీసీబీ పీఎస్ఎల్‌ను ఐపీఎల్ డేట్స్‌లో ఫిక్స్ చేసింది. పీఎస్ఎల్-2025 విషయానికొస్తే.. ఈ సీజన్‌లో మొత్తం 34 మ్యాచ్‌లు (6 జట్లు) జరుగనున్నాయి. లాహోర్‌లోని గడాఫీ స్టేడియంలో రెండు ఎలిమినేటర్ మ్యాచ్‌లు, ఫైనల్ సహా 13 మ్యాచ్‌లు జరుగనున్నాయి.

రావల్పిండి స్టేడియం క్వాలిఫయర్-1 సహా 11 మ్యాచ్‌లకు ఆతిథ్యం ఇవ్వనుంది. కరాచీ మరియు ముల్తాన్ స్టేడియాల్లో తలో ఐదు మ్యాచ్‌లు జరుగనున్నాయి. ఈ సీజన్‌లో మూడు డబుల్ హెడర్ మ్యాచ్‌లు జరుగనున్నాయి. ఇందులో రెండు వీకెండ్‌లో (శనివారం?) జరుగనుండగా.. ఓ డబుల్ హెడర్ పాక్ నేషనల్ హాలిడే లేబర్ డే రోజున జరుగనుంది. లీగ్ ఆరంభ మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్స్ ఇస్లామాబాద్ యునైటెడ్ టూ టైమ్ ఛాంపియన్స్ లాహోర్ ఖలందర్స్‌తో తలపడనుంది.

ఈ మ్యాచ్ రావల్పిండి క్రికెట్ స్టేడియంలో జరుగనుంది. ఈ సీజన్‌లో ఓ ఎగ్జిబిషన్ మ్యాచ్ కూడా జరుగనుంది. ఏప్రిల్ 8న పెషావర్‌లో ఈ మ్యాచ్ జరుగనుంది. ఈ మ్యాచ్‌లో పాల్గొనే జట్లపై త్వరలో ప్రకటన వెలువడనుంది.

### పీఎస్ఎల్-2025 పూర్తి షెడ్యూల్..

11 ఏప్రిల్ - ఇస్లామాబాద్ యునైటెడ్ %జ% లాహోర్ ఖలందర్స్, రావల్పిండి క్రికెట్ స్టేడియం

12 ఏప్రిల్ - పెషావర్ జల్మీ %జ% క్వెట్టా గ్లాడియేటర్స్, రావల్పిండి క్రికెట్ స్టేడియం

12 ఏప్రిల్ - కరాచీ కింగ్స్ %జ% ముల్తాన్ సుల్తాన్స్, నేషనల్ బ్యాంక్ స్టేడియం, కరాచీ

13 ఏప్రిల్ - క్వెట్టా గ్లాడియేటర్స్ %జ% లాహోర్ క్వాలండర్స్, రావల్పిండి క్రికెట్ స్టేడియం

14 ఏప్రిల్ - ఇస్లామాబాద్ యునైటెడ్ %జ% పెషావర్ జల్మీ, రావల్పిండి క్రికెట్ స్టేడియం

15 ఏప్రిల్ - కరాచీ కింగ్స్ %జ% లాహోర్ క్వాలండర్స్, నేషనల్ బ్యాంక్ స్టేడియం, కరాచీ

16 ఏప్రిల్ - ఇస్లామాబాద్ యునైటెడ్ %జ% ముల్తాన్ సుల్తాన్స్, రావల్పిండి క్రికెట్ స్టేడియం

18 ఏప్రిల్ - కరాచీ కింగ్స్ %జ% క్వెట్టా గ్లాడియేటర్స్, నేషనల్ బ్యాంక్ స్టేడియం, కరాచీ

19 ఏప్రిల్ - పెషావర్ జల్మీ %జ% ముల్తాన్ సుల్తాన్స్, రావల్పిండి క్రికెట్ స్టేడియం

20 ఏప్రిల్ - కరాచీ కింగ్స్ %జ% ఇస్లామాబాద్ యునైటెడ్, నేషనల్ బ్యాంక్ స్టేడియం, కరాచీ

21 ఏప్రిల్ - కరాచీ కింగ్స్ %జ% పెషావర్ జల్మీ, నేషనల్ బ్యాంక్ స్టేడియం, కరాచీ

22 ఏప్రిల్ - ముల్తాన్ సుల్తాన్స్ %జ% లాహోర్ క్వాలండర్స్, ముల్తాన్ క్రికెట్ స్టేడియం

23 ఏప్రిల్ - ముల్తాన్ సుల్తాన్స్ %జ% ఇస్లామాబాద్ యునైటెడ్, ముల్తాన్ క్రికెట్ స్టేడియం

24 ఏప్రిల్ - లాహోర్ ఖలందర్స్ %జ% పెషావర్ జల్మీ, గడ్డాఫీ స్టేడియం, లాహోర్

ఏప్రిల్ 25 - క్వెట్టా గ్లాడియేటర్స్ %జం% కరాచీ కింగ్స్, గడ్డాఫీ స్టేడియం, లాహోర్

ఏప్రిల్ 26 - లాహోర్ క్వలండర్స్ %జం% ముల్తాన్ సుల్తాన్స్, గడ్డాఫీ స్టేడియం, లాహోర్

ఏప్రిల్ 27 - క్వెట్టా గ్లాడియేటర్స్ %జం% పెషావర్ జల్మీ, గడ్డాఫీ స్టేడియం, లాహోర్

ఏప్రిల్ 29 - క్వెట్టా గ్లాడియేటర్స్ %జం% ముల్తాన్ సుల్తాన్స్, గడ్డాఫీ స్టేడియం, లాహోర్

ఏప్రిల్ 30 - లాహోర్ క్వలండర్స్ %జం% ఇస్లామాబాద్ యునైటెడ్, గడ్డాఫీ స్టేడియం, లాహోర్

మే 1 - ముల్తాన్ సుల్తాన్స్ %జం% కరాచీ కింగ్స్, ముల్తాన్ క్రికెట్ స్టేడియం

మే 1 - లాహోర్ క్వాలండర్స్ %జ% క్వెట్టా గ్లాడియేటర్స్, గడాఫీ స్టేడియం, లాహోర్

మే 2 - పెషావర్ జల్మీ %జ% ఇస్లామాబాద్ యునైటెడ్, గడ్డాఫీ స్టేడియం, లాహోర్

మే 3 - క్వెట్టా గ్లాడియేటర్స్ %జ% ఇస్లామాబాద్ యునైటెడ్, గడ్డాఫీ స్టేడియం, లాహోర్

మే 4 - లాహోర్ ఖలందర్స్ %జ% కరాచీ కింగ్స్, గడాఫీ స్టేడియం, లాహోర్

మే 5 - ముల్తాన్ సుల్తాన్స్ %జ% పెషావర్ జల్మీ, ముల్తాన్ క్రికెట్ స్టేడియం

మే 7 - ఇస్లామాబాద్ యునైటెడ్ %జ% క్వెట్టా గ్లాడియేటర్స్, రావల్పిండి క్రికెట్ స్టేడియం

మే 8 - పెషావర్ జల్మీ %జ% కరాచీ కింగ్స్, రావల్పిండి క్రికెట్ స్టేడియం

మే 9 - పెషావర్ జల్మీ %జ% లాహోర్ ఖలందర్స్, రావల్పిండి క్రికెట్ స్టేడియం

మే 10 - ముల్తాన్ సుల్తాన్స్ %జ% క్వెట్టా గ్లాడియేటర్స్, ముల్తాన్ క్రికెట్ స్టేడియం

మే 10 - ఇస్లామాబాద్ యునైటెడ్ %జం% కరాచీ కింగ్స్, రావల్పిండి క్రికెట్ స్టేడియం

13 మే %-% క్వాలిఫైయర్ 1, రావల్పిండి క్రికెట్ స్టేడియం

14 మే %-% ఎలిమినేటర్ 1, గడాఫీ స్టేడియం, లాహోర్

16 మే - ఎలిమినేటర్ 2, గడాఫీ స్టేడియం, లాహోర్

18 మే - %ఫైనల్, గడాఫీ స్టేడియం, లాహోర్

## 'ఏంటిది? నేను అవుటయ్యానా?'.. జాన్సన్ దెబ్బకు రహ్మానుల్లా బౌల్డ్

అఫ్గనిస్తాన్‌తో మ్యాచ్‌లో ఆస్ట్రేలియా బౌలర్ స్పెన్సర్ జాన్సన్ అద్భుతం చేశాడు. నమ్మశక్యం కాని రీతిలో రహ్మనుల్లా గుర్బాజ్ ను బౌల్డ్ చేశాడు. ఇందుకు సంబంధించిన వీడియో క్రికెట్ ప్రేమికులకు కనువిందు చేస్తోంది. ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ-2025లో భాగంగా అఫ్గన్- ఆసీస్ శుక్రవారం లాహోర్ వేదికగా అమీతుమీ తేల్చుకుంటున్నాయి.

నమ్మశక్యం కాని డెలివరీ

ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు ఎలాంటి సమీకరణలతో పనిలేకుండా నేరుగా గ్రూప్-'బి' నుంచి సెమీస్‌లో అడుగుపెడుతుంది. అందుకే ఇరుజట్లకు ఈ మ్యాచ్ అత్యంత కీలకంగా మారింది. ఇక గడాఫీ స్టేడియంలో టాస్ గెలిచిన అఫ్గనిస్తాన్ తొలుత బ్యాటింగ్ ఎంచుకోగా.. ఆసీస్ లెఫ్టార్మ్ పేసర్ స్పెన్సర్ జాన్సన్ బౌలింగ్ ఎటాక్ ఆరంభించాడు. ఈ క్రమంలో అఫ్గన్ ఇన్నింగ్స్ తొలి ఓవర్లో ఐదో బంతికే జాన్సన్ అద్భుత రీతిలో రహ్మనుల్లా గుర్బాజ్‌ను బౌల్డ్ చేశాడు. నమ్మశక్యం కాని డెలివరీతో అతడిని పెవిలియన్‌కు పంపాడు. గంటకు 140.7 కిలోమీటర్ల వేగంతో జాన్సన్ సంధించిన బంతిని గుర్బాజ్ తప్పుగా అంచనా వేశాడు. స్వింగ్ అవుతున్న బాల్‌ను ఆడేందుకు ప్రయత్నించి విఫలమయ్యాడు.

ఏంటిది? నేను అవుటయ్యానా?

ఈ క్రమంలో బ్యాట్ కిందుగా వెళ్లిన బంతి ఆఫ్ స్టంప్‌ను ఎగురగొట్టింది. దీంతో గుర్బాజ్.. "ఏంటిది? నేను అవుటయ్యానా?.. నమ్మలేకపోతున్నా" అన్నట్లుగా ఇచ్చిన షాకింగ్ రియాక్షన్ వైరల్ అయింది. మరోవైపు.. జాన్సన్ సహచర సభ్యులతో కలిసి తొలి వికెట్‌ను సెలబ్రేట్ చేసుకున్నాడు. కాగా చాంపియన్స్ ట్రోఫీ-2025లో అఫ్గనిస్తాన్ ఓపెనర్ రహ్మనుల్లా గుర్బాజ్ వరుస వైఫల్యాలు కొనసాగుతున్నాయి. సౌతాఫ్రికా, ఇంగ్లండ్‌లతో మ్యాచ్‌లలో అతడు వరుసగా 10, 6 పరుగులు చేశాడు. తాజాగా ఆస్ట్రేలియాతో మ్యాచ్‌లో ఐదు బంతులు ఎదుర్కొని డకౌట్‌గా వెనుదిరిగాడు.

సెమీస్‌లో టీమిండియా, న్యూజిలాండ్

ఇదిలా ఉంటే.. ఈ వన్డే టోర్నమెంట్లో ఇప్పటికే రెండు జట్లు సెమీ ఫైనల్‌కు చేరుకున్నాయి. గ్రూప్-'ఎ' నుంచి టీమిండియా, న్యూజిలాండ్ టాప్-4కు అర్హత సాధించాయి. ఈ రెండు జట్లు పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లను టోర్నీ నుంచి నాకౌట్ చేశాయి. ఇక గ్రూప్-'బి'లో సౌతాఫ్రికా సెమీస్ చేరడం ఖాయంగా కనిపిస్తోంది. తమ తొలి మ్యాచ్‌లో అఫ్గనిస్తాన్‌ను 107 పరుగుల తేడాతో చిత్తు చేసిన ప్రొటీస్ జట్టు రెండు పాయింట్లతో పాటు నెట్ రన్‌రేటు(ం2.140) పరంగా అదరగొట్టింది. అయితే, ఆసీస్‌తో జరగాల్సిన మ్యాచ్ వర్షం వల్ల రద్దు కావడంతో మరో పాయింట్ సౌతాఫ్రికా ఖాతాలో చేరింది.

చాంపియన్స్ ట్రోఫీ-2025: అఫ్గనిస్తాన్ వర్సెస్ ఆస్ట్రేలియా తుదిజట్లు

అఫ్గనిస్తాన్

రహ్మనుల్లా గుర్బాజ్(వికెట్ కీపర్), ఇబ్రహీం జద్రాన్, సెదిఖుల్లా అటల్, రహమత్ షా, హష్మతుల్లా షాహిది(కెప్టెన్), అజ్మతుల్లా ఒమర్జాయ్, మహ్మద్ నబీ, గుల్బదిన్ నాయిబ్, రషీద్ ఖాన్, నూర్ అహ్మద్, ఫజల్హాక్ ఫరూఖీ.

ఆస్ట్రేలియా


మాథ్యూ షార్ట్, ట్రావిస్ హెడ్, స్టీవెన్ స్మిత్(కెప్టెన్), మార్నస్ లబుషేన్, జోష్ ఇంగ్లిస్, అలెక్స్ క్యారీ(వికెట్ కీపర్), గ్లెన్ మాక్స్‌వెల్, బెన్ డ్వార్షుయిస్, నాథన్ ఎల్లిస్, ఆడమ్ జంపా, స్పెన్సర్ జాన్సన్.





# వైట్ సారీలో బుట్టబొమ్మ గుబులు పుట్టించేలా!

ఫ్యాషన్ వరల్డ్ లో ముంబై బ్యూటీ పూజాహెగ్డే ఓ స్పెషలిస్ట్ అనడంలో ఎలాంటి సందేహం లేదు. అమ్మడి ఎంపికలు అమెలో బ్యూటీని అంతకంతకు హైలైట్ చేస్తుంటాయి. కటౌట్ కి తగ్గట్టు కంటెంట్ ఉంటుంది. సొగసరి ఎంపిక చేసుకునే దుస్తులే అందాన్ని రెట్టింపు చేస్తుంటాయి. హైట్..వెయిట్ కి తగ్గట్టు అలంకరణ విషయంలో ఎంతో శ్రద్ధ తీసుకుంటుంది. డిజైనర్ దుస్తులైనా...సంప్రదాయ వస్త్రాలైనా బుట్ట బొమ్మ ధరించిందంటే ఆ దుస్తులకే వన్నె వచ్చేస్తుంది. తాజాగా సొగసరి చీరందంలో తళుకులీనింది. ఇదిగో ఇక్కడిలో తెలుపు చీర..రవికలో అగ్గిరాజేస్తుంది. పూజ స్కిన్ టోన్ ని తెలుపు అందం పర్ఫెక్ట్ గా మ్యాచ్ చేసింది. సాధారణ తెలుపు వర్ణం పలుచని చీరపై పొడి డిజైన్ తో కూడిన బ్లౌజు ఎంపిక చేసుకుంది. సారీ కంటే అమ్మడి స్కిన్ టోన్ సారీని డామినేట్ చేస్తుంది. ఇక అమ్మడు ఎంపిక చేసుకున్నయాక్సరసీస్ మరింత అందంగా తీర్చిదిద్దాయి. చెవులకు ఎంపిక చేసుకున్న దిద్దులు మరింత పెద్దవిగా పేస్ ని మ్యాచ్ చేస్తున్నాయి. నుదిటిన తెలుపు రంగు స్టికర్ పెట్టుకుంది. మ్యాకప్ సైతం లైట్ గా వేసుకుంది. పెదాలకు పూసిన లిప్ స్టిక్ ప్రతీది చీరని మ్యాచ్ చేస్తూ అలంకరించుకున్నవే. చీరందంలో అమ్మడు వివిధ భంగిమల్లో కెమెరాకి ఫోజులిచ్చింది. ఒక్కో పిక్ లో ఒక్కో ప్రత్యేకతను హైలైట్ చేసింది. ప్రస్తుతం ఈ ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఇక పూజా కెరీర సంగతి చూస్తే..టాలీవుడ్ నుంచి ఎంత సాలిడ్ గా వెళ్లిందో? అంతే సాలిడ్ గా అమ్మడు సౌత్ లో కంబ్యాక్ అవుతోన్న విషయం తెలిసిందే. యువ సామ్రాట్ నాగచైతన్య సరసన ఓ కొత్త సినిమాకి ఇటీవలే సంతకం చేసింది. అతి త్వరలోనే ఆ ప్రాజెక్ట్ పట్టాలెక్కనుంది. అలాగే కోలీవుడ్ లో సూర్య 44వ చిత్రంలోనూ పూజ అవకాశం అందుకుంది.




# ‘శ్వాగ్’ శ్వాగ్

‘శ్వాగ్’ మూవీ రివ్యూ

నటీనటులు: శ్రీ విష్ణు-రీతూ వర్మ-మీరా జాస్మిన్-దక్ష నగార్కర్-వడివుక్కరసి-గోపరాజు రమణ-సునీల్-రవిబాబు-గెటప్ శీను-పృథ్వీ-శరణ్య ప్రదీప్ తదితరులు

సంగీతం: వివేక్ సాగర్

ఛాయాగ్రహణం: వేదరామన్ శంకరన్ నిర్మాత: టి.జి.విశ్వప్రసాద్



రచన-దర్శకత్వం: హసిత్ గోలి వైవిధ్యమైన సినిమాలతో హీరోగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న నటుడు శ్రీ విష్ణు. అతడి నుంచి వచ్చిన కొత్త చిత్రం.. శ్వాగ్. ఇంతకుముందు శ్రీ విష్ణుతో ‘రాజ రాజ చోర’ లాంటి సక్సెస్ ఫుల్ మూవీని అందించిన హసిత్ గోలి ఈ చిత్రాన్ని రూపొందించడంతో దీనిపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి. క్రేజీ టీజర్.. ట్రైలర్లతో ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించిన ‘శ్వాగ్’ ఈ రోజే ప్రేక్షకుల ముందుకు వచ్చింది. దీని విశేషాలేంటో చూద్దాం పదండి. కథ: ఘన చరిత్ర ఉన్న శ్వాగణిక వంశానికి చెందిన భారీ నిధిని వారి వారసులకు అందించాలని మరో వంశానికి చెందిన ప్రతినిధులు ఎదురు చూస్తుంటారు. కానీ శ్వాగణిక వంశ వారసులెవరన్నదే అంతుబట్టకుండా ఉంటుంది. ఈ స్థితిలో ఎస్ఐగా పని చేసే భవబూతి (శ్రీ విష్ణు).. అనుభూతి (రీతూ వర్మ) వేర్వేరుగా తామే శ్వాగణిక వంశ వారసులమని వస్తారు. తర్వాత వీరికి సింగ (శ్రీ విష్ణు) కూడా తోడవుతాడు. వారిలో ఎవరు నిజమైన వారసులనే విషయం తేల్చడానికి కొన్ని పరీక్షలు చేస్తారు. ఈ క్రమంలో అనేక మలుపులు చోటు చేసుకుంటాయి. ఆ మలుపులేంటి.. ఇంతకీ శ్వాగణిక వంశ చరిత్ర ఏంటి.. ఇంతకీ ఈ వంశానికి నిజమైన వారసులెవరు.. ఈ నిధి ఎవరికి దక్కింది.. ఈ ప్రశ్నలన్నింటికీ తెర మీదే సమాధానం తెలుసుకోవాలి.

కథనం-విశ్లేషణ:

శ్వాగ్.. ఈ పేరుతో ఓ సినిమా తెరకెక్కడమే చిత్రం. దానికి ‘శ్వాగణిక వంశానికి స్వాగతం’ అంటూ పెట్టిన క్యాప్షన్ ఇంకా చిత్రంగా అనిపించింది. శ్వాగ్ అంటూ ట్రెండీగా అనిపించే టైటిల్ పెట్టి.. రాజులు రాజ్యాలు వంశాలు అంటూ పాత విషయాలతో కథ నడిపించడమేంటా అనే ఆశ్చర్యం ప్రేక్షకుల్లో కలిగింది. కథేంటో అర్థం కాకపోయినా క్రేజీగా అనిపించిన టీజర్.. ట్రైలర్ ‘శ్వాగ్’ వ్యవహారమేంటో చూడాలన్న కుతూహలం ఏర్పడింది. హసిత్ గోలి ప్రేక్షకులు ఊహించలేని మలుపులున్న ఒక క్రేజీ కథతో విన్యాసం చేయాలని ప్రయత్నించాడు. కానీ ఐడియా ఎంత క్రేజీగా ఉన్నా.. దాన్ని అర్థమయ్యేలా.. ఆసక్తి రేకెత్తించేలా నరేట్ చేయడంలోనే సినిమా సక్సెస్ ఆధారపడి ఉంది. ఐతే ప్రేక్షకులకు కొత్తగా ఏదో ఇవ్వాలనే హసిత్ ప్రయత్నం మెచ్చదగిందే అయినా.. ప్రేక్షకకుల ఆసక్తిని నిలిపి ఉంచలేని కథనం.. సన్నివేశాల్లో గందరగోళం వల్ల ‘శ్వాగ్’ అంచనాలను అందుకోలేకపోయింది. అలా అని ఇది తీసిపడేయద్ద సినిమా అయితే కాదు. రొటీన్ కు భిన్నమైన సినిమా చూడాలనుకునేవారిని ఇది ఎంగేజ్ చేస్తుంది. ‘శ్వాగ్’ ప్రోమోలు చూస్తే ఇది ఆడ-మగ తేడాల గురించి చర్చిస్తూ.. ఇద్దరి మధ్య ఆధిపత్య పోరు నేపథ్యంలో నడిచే కథలా అనిపిస్తుంది. దాని మీద కొంత కథ నడిచినా.. అంతకుమించిన విషయం ఇందులో ఒకటి ఉంది. ఆడ.. మగ కాని వ్యక్తులు కుటుంబం నుంచి సమాజం వరకు ఎదుర్కొనే ఇబ్బందులు.. వివక్ష గురించి ఇందులో చాలా హృద్యంగా చెప్పే ప్రయత్నం చేశాడు హసిత్ గోలి. సమాజంలో ఆడవాళ్ల కంటే వీళ్లు ఎదుర్కొనే వివక్ష పెద్దదని.. ఇది ఇంటి నుంచే మొదలవుతుందని.. ఏ రకమైన లింగ వివక్షా సమర్థనీయం కాదని చెప్పడం ఈ కథ ఉద్దేశం. ఐతే మన మెదళ్లలో ఏళ్ల నుంచి నాటుకుపోయిన అభిప్రాయాల కారణంగా ఇలాంటి విషయాలు తెర మీద చర్చిస్తే కొంత ఇబ్బందిగా అనిపించడం సహజం. ‘శ్వాగ్’ను ఒక క్రేజీ ఎంటర్టైనర్ గా భావించి థియేటర్లకు వెళ్లే ప్రేక్షకులకు ఈ అంశం షాక్ ఇస్తుంది. హసిత్ గోలి ఒక నిబద్ధతతో ఈ టాపిక్ ను డీల్ చేశాడని అర్థమవుతుంది. కానీ వినోదాన్ని ఆశించే ప్రేక్షకులకు మెలో డ్రమటిక్ మూవీని చూపించడం రుచించకపోవచ్చు. కానీ కాస్త మనసు పెట్టి చూస్తే ఆ అంశం హృద్యంగా అనిపిస్తుంది. ఈ అంశాన్ని ప్రేక్షకులందరూ ఒకేలా తీసుకోకపోవచ్చు. అదే సమస్య. 400 ఏళ్ల కిందటి నేపథ్యంతో మొదలుపెట్టి ఇప్పటి కాలం వరకు వివిధ దశల్లో ‘శ్వాగ్’ కథను నడిపించాడు దర్శకుడు. శ్వాగణిక అనే వంశానికి చెందిన భారీ నిధిని ఎవరు చేసుకుంటారనే నేపథ్యంలో ఈ కథను మొదలుపెట్టిన తీరు ఆసక్తి రేకెత్తిస్తుంది. భవభూతి.. అనుభూతి.. సింగ.. ఈ ముగ్గురి పాత్రలకు సంబంధించిన బ్యాక్ స్టోరీలతో ప్రథమార్ధం సాగుతుంది. ఇందులో భవభూతి కథ ఆసక్తి రేకెత్తిస్తుంది. తన భార్యగా చేసిన మీరా జాస్మిన్ నటన.. తన పాత్ర సినిమాకు పెద్ద బలం. ఆ ఎపిసోడ్ వరకు ఆసక్తికరంగా డీల్ చేసిన హసిత్.. అనుభూతి.. సింగ్ పాత్రల విషయంలో మాత్రం నిరాశపరిచాడు. నరేషన్లో కన్ఫ్యూజన్ ప్రేక్షకులకు కొంత చికాకు పెడుతుంది. ఐతే పడుతూ లేస్తూ సాగే ‘శ్వాగ్’ ప్రథమార్ధం విరామ సమయానికి మంచి మలుపు తీసుకుంటుంది. ఆడ వేషంలో శ్రీవిష్ణు పాత్ర ప్రవేశంతో సినిమా ఆసక్తికరంగా మారుతుంది. ఇంటర్వెల్ క్రేజీగా అనిపిస్తుంది. ఇక ద్వితీయార్ధంలో ఒకప్పుడున్న మాతృస్వామ్య వ్యవస్థ గిట్టని ఓ రాజు.. దాన్ని మార్చి పితృస్వామ్య వ్యవస్థను ఎలా నెలకొల్పాడు అన్నది కొంచెం క్రేజీగా చూపించాడు హసిత్ ఇందులో. ఐతే రాజుల కాలం నాటి ఆ ఎపిసోడ్ ఫన్నీగా అనిపిస్తుంది తప్ప కథకు అవసరమైన బలాన్ని తీసుకురాలేకపోయింది. ఇక శ్రీ విష్ణునే పోషించిన హిజ్రా పాత్ర మీదే ద్వితీయార్ధంలో చాలా వరకు కథ నడుస్తుంది. అది పూర్తిగా ఎమోషనల్ టచ్ తో సాగడం వల్ల ద్వితీయార్ధం ప్రేక్షకులకు భారంగా అనిపిస్తుంది. రాను రాను కథలో వేగం మరీ నెమ్మదించడంతో ప్రేక్షకులు బోర్ ఫీలవుతారు. కానీ తర్వాత ఏం జరుగుతుంది.. ఈ కథ ఎలా ముగుస్తుంది అనే ఆసక్తి ప్రేక్షకులను చివరి వరకు కూర్చునేలా చేస్తుంది. పతాక సన్నివేశాలు బాగున్నాయి. అక్కడ మంచి డైలాగులు పడ్డాయి. చివరగా ఇచ్చిన సందేశం గొప్పగా అనిపిస్తుంది. ఈ కథను ఇంకా వినోదాత్మకంగా.. గందరగోళం తగ్గించి చెప్పాల్సిందనిపిస్తుంది. భిన్న పాత్రల్లో శ్రీ విష్ణు పెర్ఫామెన్స్ అదిరిపోయినా.. కథ కొత్తగా అనిపించినా.. ఇచ్చిన సందేశం బాగున్నా.. ఏదో మిస్ అయిన ఫీలింగ్ కలుగుతుంది ‘శ్వాగ్’లో.



నటీనటులు: శ్రీ విష్ణుకు ఇది కెరీర్లో ఎప్పటికీ గుర్తుండిపోయే సినిమా. ఐదు భిన్నమైన పాత్రలు.. వాటిలో మరెన్నో వేషాలతో అతను ప్రేక్షకులను విస్మయానికి గురి చేస్తాడు. ఏ పాత్రకు ఆ పాత్ర వేరుగా అనిపించేలా అతను పెర్ఫామ్ చేసిన తీరు అసామాన్యం. ముఖ్యంగా హిజ్రా పాత్రలో విష్ణు అప్పీయరెన్స్.. తన నటన గురించి ఎంత చెప్పినా తక్కువే. ఇలాంటి పాత్రను ఇంత కన్విన్సింగ్ గా చేయడం చిన్న విషయం కాదు. మిగతా పాత్రల్లోనూ తను రాణించాడు. ఆయా పాత్రలకు తగ్గట్లుగా మేకప్.. హావభావాల విషయంలో అతనెంత కష్టపడి ఉంటాడో అర్థం చేసుకోవచ్చు. ఇలాంటి భిన్నమైన కథకు ఓకే చెప్పడం కూడా అభినందనీయం. మీరా జాస్మిన్ రెండో ఇన్నింగ్స్ లో బెస్ట్ రోల్ చేసింది. ఆమె చూడ్డానికి చక్కగా అనిపించడమే కాక.. చక్కగా నటించి మెప్పించింది. రీతూ వర్మ పాత్ర అనుకున్నంత స్థాయిలో లేదు. మహారాణిగా కాసేపు ఓకే అనిపించినా.. అక్కడ తన పరిధి తగ్గిపోయింది. మోడర్న్ అమ్మాయిగా తన పాత్ర.. నటనలో ఏమంత్ర ప్రత్యేకత కనిపించదు. దక్ష నగార్కర్ క్యారెక్టర్ నామమాత్రం. వడి వుక్కరసి.. గోపరాజు రమణ సహాయ పాత్రల్లో ఆకట్టుకున్నారు. సునీల్ జస్ట్ ఓకే అనిపించాడు. రవిబాబు.. గెటప్ శీను బాగానే చేశారు. మిగతా నటీనటులు మామూలే. సాంకేతిక వర్గం: నవతరం దర్శకులు రూపొందించే ఇలాంటి వైవిధ్యమైన చిత్రాలకు వివేక్ సాగర్ ఆస్థాన సంగీత దర్శకుడు అయిపోయాడు. అతను ఎప్పట్లాగే నేపథ్య సంగీతంతో ఆకట్టుకున్నాడు. ఆద్యంతం మంచి జోష్ తో నడుస్తుంది సంగీతం. ఐతే పాటలు ఇంకా మెరుగ్గా ఉండాల్సింది. శ్రీ విష్ణు-మీరా జాస్మిన్ మధ్య వచ్చే మెలోడీ కొంచెం ప్రత్యేకంగా అనిపిస్తుంది. మిగతా పాటలు సాధారణం. వేదరామన్ శంకరన్ ఛాయాగ్రహణం బాగుంది. నిర్మాణ విలువలు సినిమాకు పెద్ద ప్లస్. ఇలాంటి కథను నమ్మి రాజీ లేకుండా నిర్మించడం అభినందనీయం. హీరో-దర్శకుడు కాంబినేషన్ చూసి ఇది చిన్న సినిమా అనుకుంటాం కానీ.. ఆ ఫీలింగ్ రాకుండా రిచ్ గా తీశారు. ఇక రైటర్ కమ్ డైరెక్టర్ హసిత్ గోలి స్క్రిప్టు విషయంలో ఎంతో కసరత్తు చేసిన విషయం అర్థమవుతుంది. ప్రేక్షకుల అంచనాలకు అందని విధంగా కథను నడిపించాలనే అతడి తపన ప్రశంసనీయం. కానీ ఎంత కొత్తగా ప్రయత్నించినా.. అది కన్విన్సింగ్ గా ఉండడం కీలకం. ‘శ్వాగ్’ ఆ విషయంలోనే తడబడింది. విడివిడిగా కొన్ని ఎపిసోడ్ల వరకు ఓకే అనిపించినా.. ఓవరాల్ గా ‘శ్వాగ్’తో హసిత్ అంచనాలను అందుకోలేకపోయాడు. చివరగా: శ్వాగ్.. క్రేజీ కథలో సోసో కథనం రేటింగ్-2.5/5



# గాజులు కాదు గవ్వలు.. త్రిప్తీ స్టన్నింగ్ ఎలివేషన్

యానిమల్ చిత్రంలో అద్భుత నటనతో యువ హృదయాలను దోచుకుంది త్రిప్తి దిమ్రీ. సందీప్ వంగా ఈ అమ్మడిని తెరపై చూపించిన విధానం ఒక కిక్కు. ఒకే ఒక్క బ్లాక్ బస్టర్ తో త్రిప్తీ ఫేట్ అమాంతం మారిపోయింది. ఒక్కో ప్రాజెక్ట్ కోసం కోట్లాది రూపాయల పారితోషికాన్ని ఈ బ్యూటీ అందుకుంటోంది. ఇప్పటికిప్పుడు ఆషిఖి 3 , ధడక్ 2 సహా పలు సీక్వెల్ చిత్రాల్లో నటిస్తోంది. మరోవైపు స్టార్ హీరోల సినిమాల్లోను ఐటమ్ నంబర్లకు సంతకాలు చేస్తోంది. సామాజిక మాధ్యమాల్లో ప్రకటనల ద్వారాను త్రిప్తీ బాగానే ఆర్జిస్తోంది. ఎప్పటికప్పుడు లేటెస్ట్ ఫోటోషూట్లను షేర్ చేస్తూ యూత్ కి నిరంతర ట్రీట్ ని అందిస్తోంది. త్రిప్తీ తాజా ఫోటోషూట్ ఇప్పుడు ఇంటర్నెట్ లో గుబులు రేపుతోంది. అందమైన డిజైనర్ పరికిణీ.. దానికి కాంబినేషన్ గా క్రీమ్ కలర్ బ్లౌజ్ లో త్రిప్తీ రియల్ స్టన్నర్ గా కనిపిస్తోంది. ముఖ్యంగా త్రిప్తీ జడలు హెయిర్ కట్.. దానికి కాంబినేషన్గా చేతులకు బరువైన డిజైనర్ గాజులు, కంకణాలతో తన లుక్ ని మరింతగా ఎలివేట్ చేసాయి. ప్రస్తుతం ఈ స్పెషల్ ఫోటోగ్రాఫ్ అంతర్జాలంలో వైరల్ గా మారుతోంది. త్రిప్తీ స్టన్నింగ్ లుక్ కి యువతరం ఫిదా అయిపోతోంది. బ్యూటిఫుల్.. లవ్ లీ అంటూ హార్ట్ ఈమోజీలను అభిమానులు షేర్ చేస్తున్నారు. త్రిప్తీ నటించిన పలు చిత్రాలు విడుదల కావాల్సి ఉంది. తన సహనటుడు రాజ్‌కుమార్ రావుతో కలిసి విక్కీ ఔర్ విద్యా కా వో వాలా వీడియోను ప్రచారం చేయడంలో బిజీగా ఉన్నారు. ఈ చిత్రం 90ల నాటి కొత్తగా పెళ్లయిన జంట పోగొట్టుకున్న సెలి టేప్ గురించిన కామెడీ. టైటిల్ జంటగా రాజ్‌కుమార్ - త్రిప్తి లతో పాటు ఈ చిత్రంలో మల్లికా షెరావత్, విజయ్ రాజ్, రాకేష్ బేడి, అర్చన పురాణ్ సింగ్, టికు తల్సానియా, ముఖేష్ తివారీ కూడా నటించారు. విక్కీ ఔర్ విద్యా కా వో వాలా వీడియో అక్టోబర్ 11 న థియేటర్లలో విడుదల కానుంది. అలియా భట్ జిగ్రాతో ఈ మూవీ ఢీకొంటుంది.



# నిధి అగర్వాల్.. పట్టుచీరలో చందమామలా..

నిధి అగర్వాల్ ఎప్పటికప్పుడు తన గ్లామరస్ ఫోటోషూట్లతో అభిమానులను కట్టిపడేస్తోంది. ఇటీవల షేర్ చేసిన ఫొటోలలో ఆమె సంప్రదాయ చీరలో పట్టు చీర కట్టుకుని, అందమైన ఆభరణాలు ధరించి కనిపిస్తోంది. ఆమె పసుపు రంగు చీరలో, విభిన్నమైన ఆభరణాలతో తన అందాన్ని మరింత హైలైట్ చేయడం జరిగింది. నిధి సింపుల్ అండ్ ఎలిగెంట్ లుక్‌తో తన అభిమానులను మరోసారి అలరించింది. ఈ ఫోటోల్లో నిధి అగర్వాల్ సంప్రదాయ లుక్‌కి తోడు, ఆమె పెట్టుకున్న గజరాలు, అందమైన నగలు ఆమెను మరింత రాచరికమైన లుక్‌కి చేరువ చేశాయి. సోషల్ మీడియాలో ఆమె అభిమానులు ఈ లుక్‌కి ఫిదా అయ్యారు. ‘ 'Yes, I am their Bangaram” అనే క్యాప్షన్‌తో ఈ ఫోటోను షేర్ చేసిన నిధి తన గ్లామర్‌కి ఎలాంటి సరిహద్దు ఉండదని మరోసారి నిరూపించింది. ప్రస్తుతం ‘హరిహర వీరమల్లు’ సినిమాలో పవన్ కళ్యాణ్ సరసన నటిస్తూ ఉన్న నిధి అగర్వాల్, తన కెరీర్‌లో దూసుకుపోతుంది. ప్రస్తుత తెలుగు సినిమాల్లో మంచి స్థానం సంపాదించుకున్న నిధి, వరుస సినిమాలతో బిజీగా ఉంది. ఈ చీరలో కనిపించిన ఆమె లుక్‌కి సంబంధించిన ఫోటోలు అభిమానుల నుంచి విపరీతమైన రెస్పాన్స్ అందుకుంటున్నాయి. నిధి అగర్వాల్ నటనతో పాటు తన ఫ్యాషన్ ఎంపికలతో కూడా అందరి దృష్టిని ఆకర్షిస్తోందికర్షిస్తోం. టాలెంట్‌తో పాటు గ్లామర్‌కి కూడా తగిన ప్రాధాన్యం ఇవ్వడం వల్లే ఆమెకు ఇంతటి ఫాలోయింగ్ ఉందని చెప్పవచ్చు. ఇక అమ్మడికి %అమా%ంఅర్జెంటుగా ఒక మంచి సక్సెస్ రావాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతం చేస్తున్న సినిమాలలో బిగ్ మూవీగా హరహర వీరమల్లు తెరకెక్కుతోంది. మరి నిధికి ఆ సినిమా ఎలాంటి విజయాన్ని అందిస్తుందో చూడాలి.



%Editor, Printed, Published and Owned by RACHAKONDACHANDRASEKHAR RAO%, »»%HNO-14-15/3, INDIRA GANDHI NAGAR, VELDURTHI, VELDURTHI MANDAL, KURNOOL DIST, ANDHRAPRADESH..RNI APTEL/2023/88231 Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A. BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP . E-mail: yuvatharamtelugudaily@gmail.com, Cell: +9199899 24749.